

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

ఏపీలో దళితులపై దాడులు పెరిగిపోతున్నాయి. పరిస్థితి చూస్తుంటే ఆందోళన కలుగుతోంది. దళిత మహిళ హనుమాయమ్మ హత్య కేసులో డీజీపీ ప్రెస్‌నోట్ బాధ్యతారాహిత్యం. దళిత మహిళని ఘోరాతిఘోరంగా హత్య గావించబడితే డీజీపీ స్పందించిన తీరు చాలా బాధాకరం. ఆయన హెూదాకు, స్థాయికి ఇది తగని పని.

FIRST TELUGU MULTIMEDIA E-PAPER



### జగన్ ప్రభుత్వ విధానాలతో
## విద్యారంగం సర్వనాశనం

ఏపీలో యూనివర్శిటీల ర్యాంకింగ్ పడిపోవడంపై ఆందోళన వ్యక్తం చేసిన టీడీపీ అధినేత చంద్రబాబు. నేషనల్ ఇన్ స్టిట్యూట్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్ నివేదికను ప్రస్తావిస్తూ ట్వీట్. జగన్ ప్రభుత్వ విధానాల వల్ల యువత భవిష్యత్‌ను తీర్చిదిద్దడంలో కీలకమైన ఉన్నత విద్యా విద్యారంగం సర్వనాశనమైందని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఆందోళన వ్యక్తం చేశారు. నేషనల్ ఇన్ స్టిట్యూట్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్ నివేదికను ప్రస్తావిస్తూ బుధవారం ట్వీట్ చేస్తూ ప్రభుత్వ విధానాన్ని ఎండగట్టారు. నాలుగేళ్లుగా ఏపి వర్సిటీల ర్యాంకింగ్ పడిపోతున్న సంగతి NIRF నివేదికను పరిశీలిస్తే అర్థం అవుతుందని, 2019లో 29వ ర్యాంక్‌లో ఉన్న ఆంధ్ర యూనివర్సిటీ నేడు 76వ స్థానానికి పడి పోవడం దారుణమన్నారు. శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ కనీసం టాప్ 100లో స్థానం పొందలేక పోవడం విచారకరమన్నారు. యూనివర్శిటీల్లో అధ్యాపకుల పోస్టులు భర్తీ చేయకపోవడం, వర్సిటీలను వైఎస్సార్‌సీపీ రాజకీయ, సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు కేంద్రంగా మార్చడం వల్లనే ఈ దుస్థితి వచ్చిందని చంద్రబాబు ట్విటర్ వేదికగా ధ్వజమెత్తారు.

# మిషన్ రాయలసీమతో...
# సీమ కష్టాలకు శాశ్వత పరిష్కారం




3,4,5,6 లో

- అధికారంలోకి వచ్చిన 5ఏళ్లలో రూపురేఖలు మారుస్తాం!
- పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేసి ప్రతి ఎకరాకు సాగునీరు
- వాటర్ గ్రిడ్ ద్వారా 24/7 ఇంటింటికీ సురక్షితమైన తాగునీరు
- పరిశ్రమల ఏర్పాటు ద్వారా నిరుద్యోగ సమస్యకు ఫుల్ స్టాప్
- జోడెడ్ల బండిలా సంక్షేమం, అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తాం
- మిషన్ రాయలసీమ సదస్సులో యువనేత నారా లోకేష్

# పేదోడిపై జగన్‌రెడ్డి
# విద్యుత్ ఛార్జీల బాదుడు



- కమీషన్ల కక్కుర్తితో బహిరంగ మార్కెట్లో విద్యుత్ కొనుగోళ్లు
- నాలుగేళ్లలో ఏడు సార్లు విద్యుత్ ఛార్జీలు పెంపు... ఏడు గంటలు కరెంట్ కోతలు
- ఇంధన సర్దుబాటు పేరుతో నెలనెలా భారాలు
- షిర్డిసాయి, హిందుజా కంపెనీలకు దోచిపెడుతున్న ప్రజాధనం
- 18వేల స్మార్ట్ మీటర్ 30వేలకు

7

చైతన్యరథం

https://www.telugudesam.org/

# యువగళం-జనవాణి

# 119వ రోజు



## 07-06-2023

కడప, కడప అసెంబ్లీ నియోజకవర్గం (కడప జిల్లా).

**సీమ ప్రజల కష్టాలు చూశాను... మిషన్ రాయలసీమతో కన్నీళ్లు తుడుస్తా!**

ఈరోజు కడప రాజరాజేశ్వరి కళ్యాణ మండపం వద్ద రాయలసీమ ప్రముఖులు, ప్రజలతో సమావేశమై ఈ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నాను. ఈ సమావేశంలో వ్యక్తమైన సమస్యలతోపాటు రాయలసీమలో 119రోజులపాటు 42 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 1516 కి.మీ. మేర కొనసాగిన పాదయాత్రలో ప్రజల కష్టాలను చూశాక మిషన్ రాయలసీమను ప్రకటించాను. అధికారంలోకి వచ్చాక రాయలసీమలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేసి ప్రతిఎకరాకు సాగునీరు, వాటర్ గ్రిడ్ ఏర్పాటు ద్వారా 24/7 ఇంటింటికీ సురక్షితమైన తాగునీరు అందిస్తాం. హార్టికల్చర్, సీడ్ హబ్ గా రాయలసీమను తీర్చిదిద్దుతాం. 90శాతం సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్ ను పునరుద్ధరిస్తాం. టమోటా వాల్యూ చైన్ ను అభివృద్ధి చేసి గిట్టుబాటు ధర కల్పిస్తాం. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, పల్పింగ్ యూనిట్లు ఏర్పాటుచేస్తాం. పాడి రైతులకు పశువుల కొనుగోలు నుంచి మేత మందుల వరకు సబ్సిడీపై అందజేసి అండగా నిలుస్తాం. రాయలసీమలో నిరుద్యోగ సమస్య పరిష్కారానికి పెద్ద ఎత్తున ఆటో మొబైల్, ఎలక్ట్రానిక్స్ కంపెనీలు తీసుకొచ్చి స్థానికంగా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం. మైనింగ్ లో కేవలం రా మెటీరియల్ ఉత్పత్తి మాత్రమే కాకుండా ఫైనల్ ప్రొడక్ట్ తయారీ వరకూ పూర్తి వాల్యూ చైన్ మొత్తం రాష్ట్రంలోనే ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పిస్తాం. రాయలసీమలో స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసి, స్పోర్ట్స్ క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా తీర్చిదిద్దుతాం. టెంపుల్ టూరిజం, ఎకో టూరిజం, టైగర్ ఎకో టూరిజం ద్వారా రాయలసీమను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్ది, గిరిజనులు, చెంచుల తోపాటు స్థానికంగా ఉద్యోగావకాశాలు కల్పిస్తాం.టిడిపి అధికారంలోకి వచ్చిన 5ఏళ్లలో మిషన్ రాయలసీమను అమలుచేస్తామని నేను మాట ఇస్తున్నాను.

రాయలసీమ విద్యార్థి సంఘం అధ్యక్షుడు సీమ కృష్ణ గత నాలుగేళ్లుగా తమ ప్రాంతానికి జరిగిన అన్యాయాన్ని వివరిస్తూ... రాయలసీమలోని 52అసెంబ్లీ స్థానాల్లో 49స్థానాలిచ్చి జగన్ ను ముఖ్యమంత్రిని చేస్తే నీళ్లు, నిధులు, నియామకాల్లో మా ప్రాంతానికి పూర్తిగా అన్యాయంచేశారు. రాయలసీమకు గొడ్డలిపోటుగా పరిణమించేలా కర్నాటక ప్రభుత్వం అప్పర్ భద్ర నిర్మిస్తుంటే, జగన్ ప్రభుత్వం నోరు మెదపలేదు. గత ప్రభుత్వంలో గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణానికి జిఓ కూడా ఇచ్చారు, ఈ ప్రభుత్వం వచ్చాక పట్టించుకోలేదు. గాలేరు-నగరి, హంద్రీనీవా, ఆర్ డిఎస్, తుంగభద్ర ఎల్ఎల్ సీ ఆధునీకరణ వంటి పనులను పూర్తిచేసి రాయసీమలో సాగు, తాగునీటి కొరత తీర్చాలి. గత ప్రభుత్వంలో అనంతపురంలో సెంట్రల్ యూనివర్సిటీ, కర్నూలులో రాయలసీమ యూనివర్సిటీకి అనుబంధంగా ఇంజనీరింగ్ కళాశాల మంజూరుచేయగా, ఈ ప్రభుత్వం వచ్చాక పట్టించుకోలేదు. పరిశ్రమలు, ఉద్యోగాలు లేక మాప్రాంత ప్రజలు పొరుగు రాష్ట్రాలకు వలస పోతున్నారు. మీరు అధికారంలోకి వచ్చాక న్యాయం చేయాలని కోరాడు. టిడిపి అధికారంలోకి వచ్చాక పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తిచేసి రాయలసీమ ప్రజల రుణం తీర్చుకుంటాను.

కడప అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా అవినీతి లీలలను కొందరు స్థానికులు నాకు తెలియజేశారు. అయనతోపాటు మేయర్ సురేష్ బాబు, జగన్ మేనమామ, కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి అంజాద్ బాషా తమ్ముడు అహమ్మద్ బాషా షాడో మంత్రిగా వ్యవహరిస్తూ కడప నగరాన్ని అడ్డంగా దోచేస్తున్నారు. అక్రమ వెంచర్లతో రియల్ ఎస్టేట్ బిజినెస్ లోకి ఎంటరైన అంజాద్ బాషా రస్తా భూములు, ప్రభుత్వ పోరంబోకు భూముల్లో మినిస్టర్ కాలనీ పేరుతో ఒక వెంచర్‌వేశాడు. పచ్చగా ఉండే చలమారెడ్డి పల్లె కొండలను పిండి చేసి మట్టిని అమ్ముకున్నారు. మట్టి మాఫియా ద్వారా మంత్రికి రూ.100 కోట్ల వాటా అందిందంటే ఏస్థాయిలో అక్రమ తవ్వకాలు జరిగాయో అర్థం చేసుకోవచ్చు. జగనన్న కాలనీ పేరుతో ఎటువంటి సౌకర్యాలు లేని మామిళ్లపల్లి లేఅవుట్ లో పనికిరాని భూములను బినామీ పేర్లతో కొని ప్రభుత్వానికి రెట్టింపు రేట్లకు అమ్మి కోట్లు కొల్లగొట్టారు. ఇక్కడ పేదలు ఇళ్లు కట్టుకోవడానికి ఇప్పటికీ కనీసం నీటి సౌకర్యం లేదు. మోచంపేటలోని రూ.20కోట్ల విలువచేసే 2ఎకరాల హజరత్ రఖీబ్ షా వలి దర్గా భూమిని సజ్జల రామకృష్ణారెడ్డి బామ్మర్ది ఆక్రమించారు. అడ్డుకున్న ముస్లిం మతపెద్దలను అరెస్టు చేయించి జైల్లో పెట్టారు. పాము తన గుడ్లను తానే తిన్నట్లుగా అంజాద్ బాషా అడ్డగోలు సంపాదన కోసం అక్రమార్కులతో చేతులు కలిపి మైనారిటీలకు చెందాల్సిన కోట్లాదిరూపాయల వక్ఫ్ బోర్డు ఆస్తులను దగ్గరుండి అప్పగించేశారు. ఇటువంటి దోపిడీదారుల అరాచకాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టడానికే నేను యువగళం పాదయాత్ర ప్రారంభించాను... ప్రజలంతా నాతో గొంతు కలపండి.

Yours
Nara Lokesh

**యువగళం పాదయాత్ర షెడ్యూల్**

ఇప్పటి వరకు నడిచిన మొత్తం దూరం: 1516.8 కి.మీ.

120వ రోజు పాదయాత్ర వివరాలు (8-6-2023)

రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గం (అన్నమయ్య జిల్లా):

సాయంత్రం

4.00 - కడప రాజరాజేశ్వరి కళ్యాణమండపం క్యాంప్ సైట్ నుంచి పాదయాత్ర ప్రారంభం.

5.30 - టక్కోలి వద్ద రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశం.

5.50 - టక్కోలిలో రైతులతో సమావేశం.

6.20 - మాచుపల్లిలో స్థానికులతో మాటామంతీ.

6.50 - మాచుపల్లి పెన్నాక్రాస్ వద్ద స్థానికులతో సమావేశం.

8.05 - చంటిగారిపల్లి శివారు విడిది కేంద్రంలో బస.

## యూకే క్రికెట్ స్టేడియంలో తెలుగుయువత సందడి



ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ సందర్భంగా... ఇండియా, ఆస్ట్రేలియా క్రికెట్ జట్లు పోటీపడుతున్న ఓవల్ స్టేడియంలో... యూకే తెలుగు యువత ఇలా యువగళం జెండాలను చేతపట్టుకుని ఏపీలో పాదయాత్ర చేస్తున్న నారా లోకేష్‌కి తమ మద్దతు తెలియజేశారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

# మిషన్ రాయలసీమతో సీమ కష్టాలకు శాశ్వత పరిష్కారం

కడప: రాయలసీమలో 119రోజులుగా 42 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 1516 కి.మీ. పాదయాత్ర చేశా, సుదీర్ఘ పాదయాత్రలో సీమ ప్రజల పడుతున్న కష్టాలు చూశాను. అధికారంలోకి వచ్చాక మిషన్ రాయలసీమ ద్వారా ఈ ప్రాంతంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి అభివృద్ధి బాట పట్టిస్తామని టిడిపి యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. కడప రాజరాజేశ్వరి కళ్యాణ మండపం వద్ద మిషన్ రాయలసీమపై నిర్వహించిన సదస్సు రాయలసీమ నలుమూలల నుంచి పెద్దఎత్తున మేధావులు, రాజకీయ నాయకులు, ప్రజలు తరలివచ్చారు. ఈ సదస్సులో టిడిపి అధికారంలోకి వచ్చాక మిషన్ రాయలసీమ పేరుతో రాబోయే అయిదేళ్లలో ఏంచేస్తామనే విషయమై లోకేష్ విస్పష్టమైన విధానాన్ని ప్రకటించారు. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేయడం ద్వారా ప్రతి ఎకరానికి సాగునీరు, వాటర్ గ్రిడ్ ద్వారా 24/7 ఇంటింటికీ సురక్షితమైన మంచినీరు, ఆటోమోటివ్, ఎలక్ట్రానిక్ పరిశ్రమల ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన, రాయలసీమలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు, శ్రీశైలం కేంద్రంగా రాయలసీమను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడం... మిషన్ రాయలసీమలో అంతర్భాగాలుగా ఉన్నాయి. రాయలసీమకు అండగా నిలబడింది పసుపు జెండా. తెలుగుగంగ నుంచి హంద్రీనీవావరకు ప్రాజెక్టులను తెచ్చి సీమ ప్రజల తాగునీటి కష్టాలు తీర్చడానికి కృషిచేసింది టిడిపి. కియా, ఫ్యాక్స్ కాన్, టిసిఎల్ వంటి పరిశ్రమల ఏర్పాటుతో నిరుద్యోగ సమస్య పరిష్కారానికి చిత్తశుద్ధితో ప్రయత్నించాం, అధికారంలోకి వచ్చాక టిడిపి ప్రభుత్వంతో పోరాడైనా సరే మిషన్ రాయలసీమను అమలు చేసి తీరుతానని యువనేత లోకేష్ స్పష్టంచేశారు. గత ఎన్నికల్లో వైసిపి తరపున 49మందిని గెలిపించారు. ఇంత భారీ మ్యాండేట్ ఇచ్చినందుకు ఎన్ని పరిశ్రమలు తేవాలి, ఎంత అభివృద్ధి చేయాలి? ఒక్క పరిశ్రమ తెచ్చారా? ఒక్క సాగునీటి ప్రాజెక్టు వచ్చిందా? అదే మ్యాండేట్ రాబోయే ఎన్నికల్లో టిడిపికి ఇవ్వండి, అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో చేసి చూపిస్తామని చెప్పారు. మిషన్ రాయలసీమపై సుమారు గంటన్నరపాటు సాగిన సదస్సుకు ఐఐఎం అల్యూమినా ప్రొఫెసర్ రాజేష్ వ్యాఖ్యాతగా వ్యవహరించగా, సభికులు అడిగిన ప్రశ్నలన్నింటికీ యువనేత లోకేష్ నిర్మొహమాటంగా సమాధానాలిచ్చారు.



### సదస్సులో అడిగిన ప్రశ్నలు - యువనేత లోకేష్ సమాధానాలు:

ప్రశ్న : 119 రోజులగా ఎండా, వానతో పాటు అక్కడక్కడ వైసీపీ నేతలు దాడుల్ని లెక్కచేయకుండా పాదయాత్ర చేస్తున్న మిమ్మల్ని బీసీలు, ఎస్సీ, ఎస్టీలు తమ కష్టాలు తీర్చే నాయకునిగా చూస్తున్నారు. అతికొద్ది సమయంలో లక్షలాది ప్రజల మనసుల్లో ఎలా స్థానం సంపాదించగలిగారు?

లోకేష్ : పాదయాత్ర ప్రారంభించే ముందు అన్ని వర్గాల ప్రజలు తమను ప్రభుత్వం వేధిస్తోంది...మీరు రోడ్డు మీదకు రండని చెప్పిన తర్వాతే పాదయాత్రను ప్రారంభించా. కుటుంబాన్ని చూడకుండా పాదయాత్ర చేయకుండా ఉండటానికి ప్రజల బలం, ప్రోత్సాహం కారణం. టీడీపీ నేతలు కూడా ప్రోత్సహించారు. అందరి ప్రోత్సాహం ఉండబట్టే కుటుంబం గురించి ఆలోచించకుండా నిరాటంకంగా పాదయాత్ర చేస్తున్నా. ప్రజల మనసు గెలుచుకున్న తర్వాత లోకేష్ నిజమైన నాయకుడు అవుతాడు. ప్రజల భవిష్యత్ జాగ్రత్తగా చూసుకోవాల్సిన బాధ్యత నాపై ఉంది. అభివృద్ధి, సంక్షేమం జోడెద్దుల మాదిరి తీసుకెళ్లినప్పుడే నారా లోకేష్ పేరు నాయకుడు లోకేష్ అవుతారు.

ప్రశ్న : రాయలసీమ అంటే రౌడీ ఇజం..ఫ్యాక్షనిజం అనే ఆలోచన రావడం సహజం. 119 రోజుల్లో మీకు సీమ గురించి మీకు కలిగిన భావన ఏమిటి?

లోకేష్ : సీమ ప్రజలకు ఆత్మగౌరం ఎక్కువ. ఇంటికి ఎవరైనా వస్తే అప్పు తెచ్చైనా అతిథుల ఆకలి తీర్చుతారు. నడిచేటప్పుడు అప్పుడప్పుడు కొబ్బరిబోండా, బజ్జీలు, మజ్జిగ తాగి డబ్బులు ఇస్తే తీసుకోలేదు. చంద్రబాబు సీఎం అయ్యాక సీమలో ఫ్యాక్షన్ పోయింది. సీమ అంటే సెల్ ఫోన్ కంపెనీ, కియా కార్లు, మామిడి గుర్తు వస్తోంది. సీమకు మంచి అవకాశాలు ఉన్నాయి. రాష్ట్రంలోని మిగతా జిల్లాలకు దీటుగా సీమ జిల్లాలను తీర్చిదిద్దుతాం.

ప్రశ్న : ఇంత వరకు సీమ నుండి ఏడుగురు సీఎంలు వచ్చారు..కానీ ఇప్పటికీ అవే సమస్యలు ఉన్నాయి. బీడు భూములు, యువత ఉద్యోగాల కోసం పొరుగు రాష్ట్రాలకు వలసలు..సీమ ప్రజలకు ఎన్ని రోజులు ఈ ఇబ్బందులు?

లోకేష్ : 119 రోజుల్లో 1516 కి.మీ నడిచా. గతంలో హంద్రీనీవా ద్వారా ఈ ప్రాంత రైతులకు నీళ్లు ఇచ్చాం. సబ్సిడీపై డ్రిప్ ఇచ్చాం. ఫాక్స్ కాన్, కియా, సెల్ కాన్ లాంటి పరిశ్రమలను టీడీపీ తీసుకొచ్చింది. కానీ జగన్ వచ్చాక 4 ఏళ్లలో సీమ 30 ఏళ్లు వెనక్కి పోయింది. మహిళలు బిందెలు పట్టుకుని నీటికోసం కిలోమీటర్ల దూరం వెళ్తున్నారు. కల్తీ విత్తనాలతో రైతులు నష్టపోతున్నారు. పద్మావతి అనే చెల్లి పెనుగొండలో పాదయాత్రలో నన్ను కలిసి కియా అనుబంధ సంస్థల్లో పని చేస్తున్నానని చెప్పింది. దానికి కారణం చంద్రబాబు అని చెప్పింది. హౌస్ వైఫ్ కాస్త ఇంటిని నడిపించే స్థాయికి వెళ్లింది. గంగాధర్ నెల్లూరులో మోహన అనే అక్క చిన్న హోటల్ పెట్టుకుని ఇద్దరు బిడ్డలను చదవించింది. కానీ వారికి ఉద్యోగాలు లేవు. ప్రభుత్వం నుండి ఏమి ఆశిస్తున్నారని అడిగితే పిల్లలకు ఉద్యోగాలు కల్పించండని అడిగింది. టీడీపీ ఐదేళ్ల పాలనలో సీమలో చేసిన అభివృద్ధి కనబడింది. వైసీపీ నాలుగేళ్ల పాలనలో సీమ ఎంత నష్టపోయిందో అర్థమైంది. టీడీపీ నేతలు, నిపుణులతో చర్చించి..మిషన్ రాయలసీమను రూపొందించాం. ఎంతో మంది ప్రయత్నించారు, సక్సెస్ కాలేదని నాతో కొందరు చెప్పారు. చేయలేమనే భయంతో మనం బతకకూడదు. అందుకే నేడు మిషన్ రాయలసీమ ప్రకటించా. సీమబిడ్డ అని కొందరు బిల్డప్ లు ఇచ్చుకున్నారు. టీడీపీ వచ్చిన 5 ఏళ్లలో సీమను ఏ విధంగా తీర్చి దిద్దాలో మిషన్ రాయలసీమ ద్వారా చేసి చూపిస్తాం.



వీడియో విజువల్: బాలకృష్ణ, కలికిరిపల్లి, చిత్తూరు జిల్లా: మామిడితోటలపై ఆధారపడి జీవిస్తున్నాను. నకిలీ పురుగుమందులతో ఇబ్బంది పడుతున్నాం. ఫ్యాక్టరీలవారు సిండికేట్ కావడంతో గిట్టుబాటు ధర రావడం లేదు. గత టిడిపి ప్రభుత్వంలో ఎక్కువ నష్టాలు వచ్చినపుడు గవర్నమెంట్ తరపున కొంత, ఫ్యాక్టరీ తరపున కొంత ఇచ్చి ఆదుకున్నారు. ఇప్పుడు అవేమీ చేయడం లేదు. నిన్న కిలో రూ.16 అన్నారు, ఇప్పుడు 12 అంటున్నారు. దళారులు సిండికేట్లుగా ఏర్పడి అన్యాయం చేస్తున్నారు.

లోకేష్ : దేశంలోనే 23 శాతం మామిడి ఏపీ నుండి ఎగుమతి అవుతోంది. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు వచ్చినా రైతులు ఇబ్బంది పడుతున్నారు. కేవలం లోకల్ వెరైటీస్ కాకుండా దేశం, ప్రపంచానికి కావాల్సిన వెరైటీ మామిడి మనం ఎందుకు పండించకూడదు? పంట కోసం కావాల్సిన రీసెర్చ్ సెంటర్లు ఏర్పాటు ఎందుకు చేయకూడదు? హార్టీ కల్చర్ ను ఉపాధి హామీకి అనుసంధానం చేస్తాం. చెరకు, మిర్చి రైతులకు గతంలో ఇబ్బంది వస్తే ఆదుకున్నాం. టీడీపీ అధికారంలోకి రాగానే ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తాం. మందులు, విత్తనాల ధరలు పెరిగాయి.. వీటిని తగ్గించి వ్యవసాయాన్ని లాభసాటిగా చేస్తాం.

వీడియో విజువల్, సాయితేజ, వరగలి, తిరుపతిజిల్లా: బి.టెక్ చదివి కూడా చిరు ఉద్యోగాలు లేవు. గ్రామ వాలంటీర్ ఉద్యోగాలు తప్ప వేరేమి లేవు. 20లక్షల ఉద్యోగాలు ఏవిధంగా ఇస్తారో క్లారిటీ ఇవ్వండి.

లోకేష్ : టీడీపీ అధికారంలో ఉన్న 5 ఏళ్లలో పెట్టుబడులు తీసుకొచ్చి ఉద్యోగాలు కల్పించాము. 40 వేల పరిశ్రమల ద్వారా 6 లక్షల ఉద్యోగాలు తెచ్చామని ఈ ప్రభుత్వం అసెంబ్లీలో చెప్పింది. డీఎస్సీ ద్వారా 35 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశాం. ఎలక్ట్రానిక్ మ్యానిఫ్యాక్చరింగ్ హబ్ గా చిత్తూరును తీర్చి దిద్దాలని అనుకున్నాం. ఓల్టాస్ ఏసీ కంపెనీని తీసుకొచ్చాం. కియా వల్ల అక్కడి ప్రజల తలసరి ఆదాయం రూ.20 వేలు పెరిగింది. పెద్ద పరిశ్రమలు తెస్తే నిరుద్యోగిత పోతుంది. సీమకు వచ్చి స్పోర్ట్స్‌లో కోచింగ్ తీసుకుని వెళ్లాలా చేస్తాం. టూరిజంలో కూడా మెరుగైన అవకాశాలు ఉన్నాయి. శ్రీశైలం నియోజకవర్గంలోని అడవుల్లో 11 కి.మీ అడవుల్లో నడిచా. పెద్దఎత్తున టూరిజం ప్రోత్సహిస్తే ఉద్యోగాలు వస్తాయి. మైన్లు, సిమెంట్ ఫ్యాక్టరీలు ఉన్నాయి. మైనింగ్ ఇక్కడ జరిగితే..ఇక్కడే పరిశ్రమలు పెట్టేలా పాలసీని తీసుకొచ్చి ఉద్యోగాలు కల్పిస్తాం. మన యువత వద్ద స్కిల్స్ లేక పక్క రాష్ట్రాల వారు ఉద్యోగాలు పొందుతున్నారు. అందుకే స్కిల్ అప్ గ్రేడేషన్ చేసి ఉద్యోగాలు కల్పిస్తాం. హార్టికల్చర్ ప్రోత్సహించి, డ్రిప్, డ్రోన్స్ వంటి యాంత్రీకరణ తీసుకొచ్చి యువతను ప్రోత్సహిస్తాం. అన్ని చేస్తే చంద్రబాబు అనుకున్న లక్ష్యం నెరవేరుతుంది.

(మిగతా వివరాలు 4వ పేజీలో)

చైతన్యరథం
https://www.telugudesam.org/

# మిషన్ రాయలసీమతో సీమ కష్టాలకు శాశ్వత పరిష్కారం





హిందూపురం, లేపాక్షి నాలెడ్జి హబ్ రైతులు: ఖరీదైన సాగుభూమిని 2006లో ప్రభుత్వానికి అప్పగించారు, చిలమత్తూరు మండల పరిధిలో భూములను ఇందూ గ్రూప్ కు అప్పగించారు. జగన్ ఈ భూమిని కేవలం 500 కోట్లకు అప్పగించేందుకు చర్యలు తీసుకున్నారు.

వెంకటరామప్ప, చిన్నపురెడ్డిపల్లి: ఇంటికో ఉద్యోగం, ఉపాధి కల్పిస్తామని 1.75లక్షలకు తీసుకున్నారు. 15ఏళ్లుగా నష్టపోయాం. పనుల్లేక బెంగుళూరు వెళ్లి కూలీ పనులు చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరచి మా భూములు మాకు ఇవ్వండి. మా బిడ్డల భవిష్యత్తు ఏమిటి? భూములిచ్చి, మాకు ఈ ఖర్మ ఏమిటి?

హిందూపూర్ రైతులు: రాజశేఖర్ రెడ్డి సిఎంగా ఉన్నపుడు నాలెడ్జి హబ్ కోసం భూములు తక్కువధరకు తీసుకున్నారు. యువకులకు ఉద్యోగాలిస్తామని చెప్పి ఇవ్వలేదు. ఉద్యోగాలకోసం బెంగుళూరు, హైదరాబాద్ కు వలసవెళ్తున్నారు. టీడిపి ప్రభుత్వం మేలుకొని ఉద్యోగాలు కల్పించాలని కోరుతున్నాము.

లోకేష్ : లేపాక్షి నాలెడ్జ్ హబ్ కు భూములు కేటాయించి 16 ఏళ్లు అయింది. పెనుగొండలో రైతుల్ని ఒప్పించి కియాకు భూములు తీసుకున్నాం. కానీ నాడు జగన్ మా సొంత ప్రయోజనాలకు భూములు తీసుకున్నాం అని ప్రచారం చేశారు. కానీ ఆ పరిశ్రమలో ఇప్పుడు 25 వేల మంది ఉద్యోగం చేస్తున్నారు. నాలెడ్జ్ హబ్ భూములు వెనక్కి తీసుకుని పరిశ్రమలు తెచ్చి యువతకు ఉద్యోగాలు కల్పిస్తాం. ఆ భూమిపై అప్పు తీసుకుని బ్యాంక్ కు కట్టకుండా ఐపి పెట్టారు. నాలెడ్జ్ హబ్ భూముల్ని రూ.500 కోట్లకు సీఎం తన బంధువులకు కట్టబెట్టాలని చూశారు. మేము పోరాడిన తర్వాత వెనక్కి తగ్గారు. జగన్ కు తన తాత బుద్ధులు అంత తేలిగ్గా పోవు. మరో యేడాదిలో టీడీపీ వస్తుంది. ఆ భూముల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉద్యోగాలు ఇస్తాం.

ప్రసాద్, పాదుర్తి, కుందిర్పి మండలం, కళ్యాణ దుర్గం, అనంతపురం: 2018లో గత సిఎం చంద్రబాబునాయుడు జీడిపల్లి రిజర్వాయర్ నుంచి కృష్ణాజలాలను తరలించేందుకు కాల్వలు 30శాతం పూర్తయ్యాయి. ప్రభుత్వం మారాక కాలువ పనులు ఆగిపోయాయి, పనులు పూర్తయి ఉంటే బంగారు పంటలు పండించేవాళ్లం. 500 నుంచి 1200 వేసినా నీళ్లు పడటం కష్టం. కాల్వపనులు పూర్తిగా ఆగిపోయాయి. భార్య ఒకచోట, పిల్లలు ఒకచోట, భర్త ఒకచోట 20,30 ఎకరాలు ఉన్నవారు వాచ్ మెన్లుగా, గేట్ కీపర్లుగా పనిచేస్తున్నారు. కన్నీళ్లు వస్తున్నాయి. నిరుపేదలు కలిగిన ప్రాంతం మాది. ట్యాంకర్ల ద్వారా 3,4రోజులకు ఒకసారి నీళ్లు అరకొరగా ఇస్తున్నారు.

అనంతపురం రైతు: రాప్తాడు నియోజకవర్గం, జీడిపల్లి - పేరూరు ప్రాజెక్టు పనులు పూర్తికాలేదు, రైతులకు నష్టపరిహారం ఇవ్వలేదు. తాగునీరు, సాగునీరు లేక అవస్థలు పడుతున్నాం. పక్కరాష్ట్రాలకు వెళ్లి పనిచేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. 2024లో గెలిచిన వెంటనే భూనిర్వాసితులకు పరిహారం ఇప్పించండి.

లోకేష్ : 2014లో టీడీపీ అధికారంలో ఉన్నప్పుడ పెద్దఎత్తున సాగునీటి ప్రాజెక్టులు చేపట్టాం. కొన్ని 30 శాతం నుంచి 90శాతం వరకు పూర్తయ్యాయి. కానీ ఈ ప్రభుత్వం పనులు పక్కనబెట్టింది. పూర్తైన ప్రాజెక్టుల నిర్వహణ కూడా లేదు. పంప్ హౌస్ ల కరెంట్ బిల్లు కూడా కట్టడం లేదు. పట్టిసీమ ద్వారా కృష్ణా జలాలను రాయలసీమకు నీళ్లిచ్చాం..పులివెందులకు కూడా నీళ్లు ఇచ్చాం. రూ.22 వేల కోట్లతో వాటర్ గ్రిడ్ పనులు చేపట్టాం..కానీ ఈ ప్రభుత్వం నిలిపేసింది. టీడీపీ రాగానే ప్రాజెక్టులు పూర్తి చేయడంతో పాటు పిల్ల కాల్వలు కూడా పూర్తి చేస్తాం. భవిష్యత్ కు గ్యారంటీ ద్వారా ప్రతి ఇంటికీ నీటి కుళాయి ఏర్పాటును మూడేళ్లలోనే అందిస్తాం.

జెట్టి వీరేష్, లక్ష్మారి గ్రామం, కర్నూలు: చాలామంది వలస వెళ్తున్నారు. యువతకు ఉపాధి లేదు, బెంగుళూరు, మహారాష్ట్ర, ముంబాయి, పూనె వలస వెళ్తున్నారు. రైతులు ఇబ్బంది పడుతున్నారు. మంత్రాలయం నియోజకవర్గంలో తుంగభద్ర పారుతున్నా సాగు, తాగునీటి అవకాశం లేదు. ప్రభుత్వాలు ఇప్పుడైనా మంత్రాలయం నియోజకవర్గంలో యువతకు ఉపాధి కల్పిస్తూ రైతులు, నిరుద్యోగులు వలసవెళ్లకుండా ఆపాలి.

సీమ కృష్ణ, రాయలసీమ విద్యార్థి సంఘం అధ్యక్షుడు: ఇంతకుముందు కూడా ఇదే సమస్యపై లేవనెత్తాము. ఎక్కువ మిరప కోతకు వెళ్తారు. గుంటూరు, తెలంగాణాకు వెళ్తారు, తల్లి పిల్లలను వలసవెళ్లడం వల్ల పిల్లలు చనిపోయారు. 603 టిఎంసిలు సముద్రంలో కలిసి పోయాయి, సిఎం పులిబిడ్డ అయితే రాయలసీమకు నీళ్లు ఇవ్వాలి. గుండ్రేవుల ప్రాజెక్టు కడితే 30 టిఎంసిలతో సస్యశ్యామలమవుతుంది. సిద్దేశ్వరం వద్ద ఐకానిక్ బదులు రోడ్ కం బ్రిడ్జి నిర్మించాలి. సీమలో ఎర్రచందనం, బెరైటీస్, ఇతర వనరులున్నాయి. కియాను అడ్డుకున్నాం, కేసులు లేవు. ఇప్పుడు పోస్టులు పెడితే లోపలేస్తున్నారు, నీళ్లు, నిధులు, నియామకాలు కావాలి. మిషన్ రాయలసీమ ద్వారా కరువులు, వలసలు ఆపాలి.

లోకేష్: మంత్రాలయం పాదయాత్రలో గుంటూరు వలసవెళ్లి తిరిగి వస్తుండగా చూశాను, చాలా బాధకలిగింది. కుటుంబం ఇంటికి తాళం వేసి, వాహనంలో గుంటూరు వెళ్లి పనిచేసి తిరిగిరావడం చూశాను. ఇది బాబుగారు సిఎంగా ఉన్నపుడే గమనించి గుండ్రేవుల ప్రాజెక్టు శాంక్షన్ చేశాం, పనులు ప్రారంభించే సమయానికి ప్రభుత్వం మారింది. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే గుండ్రేవుల ప్రాజెక్టు పూర్తిచేస్తాం, ప్రతిఎకరాకు నీరిస్తాం, వలస కూలీలకు ఉపశమనం కలిగిస్తాం, టిడిపి అధికారంలోకి వచ్చాక సిద్దేశరంలో రోడ్ కం బ్రిడ్జి కడతాం.

నంద్యాల, ఇండస్ట్రియల్ పార్క్ వీడియో ప్రదర్శన : గత ప్రభుత్వంలో ఇండస్ట్రియల్ హబ్ వచ్చాయి. రైతులకు పరిహారం అంది పనులు 80 శాతం కూడా పూర్తయ్యాయి. పారిశ్రామిక వేత్తలకు ఈ ప్రభుత్వం భరోసా కల్పించడం లేదు. నిరుద్యోగులకు ఈ ప్రభుత్వం నిరాశే కల్పించింది.

కె.మధుసూధన్ : ఇండస్ట్రియల్ హబ్ ను గత ప్రభుత్వం ప్రారంభించింది. కానీ ఈ ప్రభుత్వం నిలిపేసింది. దీంతో యువత యువత ఆశలు ఆవిరయ్యాయి. యువత పొరుగు రాష్ట్రాలకు వెళ్తున్నారు. సీడ్ పార్క్ ను టీడీపీ హయాంలో ఏర్పాటు చేయాలని పెట్టారు..కానీ అది కూడా ఆగిపోయింది..మీరు వచ్చాక దీటిని పూర్తి చేస్తారా.?

లోకేష్ : నిరుద్యోగ యువత కూడా ఆలోచించాలి. ఒక్క ఛాన్స్ తో ముద్దులు పెట్టిన మోసగాడి మాటలు వింటే ఇలాంటి పరిస్థితే ఎదురవుతుంది. చంద్రబాబు అనేక పెట్టుబడులు, పరిశ్రమలు తీసుకొచ్చారు. కానీ ఈ ప్రభుత్వం సోలార్ ఎనర్జీ ప్లాంట్, అమర్ రాజా కంపెనీ వారిని బెదిరించింది. వందల కొద్దీ పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు వెళ్తున్నాయి. కర్నూలు ప్రజలు 3 సీట్లు గెలిపించినా జైన్ ఇరిగేషన్, సోలార్, టెక్స్ టైల్ పార్క్, సీడ్ పార్క్ ను తీసుకొచ్చాం.

(మిగతా వివరాలు 5వ పేజీలో)



చైతన్యరథం

https://www.telugudesam.org/

# మిషన్ రాయలసీమతో సీమ కష్టాలకు శాశ్వత పరిష్కారం





గతంలో శిలాఫలకం వేసిన 17 నెలల్లో విమానాశ్రయాన్ని నిర్మించాం. అది టిడిపి చిత్తశుద్ధి.

**ప్రశ్న, గౌరీ, ప్రొద్దుటూరు :** నా భర్త ప్రొద్దుటూరు మున్సిపల్ వాటర్ పంప్ హౌస్ వద్ద పని చేస్తాడు. కరోనా సమయంలో నా భర్త చనిపోయాడు..ఆ ఉద్యోగం మాకు రావాల్సి ఉండగా..ఎమ్మెల్యే రూ.5 లక్షలు డిమాండ్ చేశాడు. మున్సిపల్ ఆఫీస్ వద్ద ధర్నా కూడా చేశాను. అయినా స్పందించలేదు. దుర్మార్గుడు జగన్ నాడు అక్క చెల్లెమ్మలకు అండగా ఉంటానన్నాడు. పిల్లల్ని పోషించుకోవడానికి కూడా నేను ఇబ్బందిపడుతున్నా. నా భర్త దూరమయ్యారు..నరకం చూస్తున్నా

**లోకేష్ :** 10 నెలలు ఓపిక పట్టండి..మీకు ఉద్యోగం ఇచ్చే బాధ్యత నేను తీసుకుంటా. మీ ఎమ్మెల్యే ఎంత దుర్మార్గుడో ప్రొద్దుటూరులోనే చెప్పా. టీడీపీ హయాంలో రైతులకు ట్రాక్టర్లు, డ్రిప్ అందించాం. రైతులకు గిట్టుబాటు ధర లేకపోతే ధర ప్రకటించి రైతులను ఆదుకున్నాం. ఇన్ పుట్ సబ్సిడీ, ట్రాక్టర్లు కూడా ఈ ప్రభుత్వం రద్దు చేసింది. డ్రిప్ కు కూడా ఈ ప్రభుత్వం సబ్సిడీ ఎత్తేసింది. రూ.3500 కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తానని మోసం చేశాడు. రూ.12,500 ఇస్తానని చెప్పిన రైతు భరోసా.. రూ.7,500 మాత్రమే ఇస్తున్నాడు. మోటార్లకు మీటర్లు బిగిస్తామంటున్నారు..వాటిని పగలగొట్టండి మీకు అండగా మేము ఉంటా. రైతులకు టీడీపీ రాగానే యేటా రూ.20 వేలు ఇస్తాం. గిట్టుబాటు ధర కల్పించే బాధ్యత కూడా తీసుకొస్తాం. రైతు రాజ్యం తెస్తానని..రైతులు లేని రాజ్యం తెచ్చాడు. కౌలు రైతుల ఆత్మహత్యల్లో 2వస్థానం, రైతుల ఆత్మహత్యల్లో 3వస్థానంలో ఉన్నాం. బీమాలోనూ పాత విధానం తీసుకొస్తాం.

**నారాయణస్వామి :** పాదయాత్రలో మీకు బాధేసిన సంఘటన ఏమిటి..ఆ సమస్యకు పరిష్కారం ఏంటి?

**లోకేష్ :** నన్ను కదిలించిన సంఘటన గంగాధర నెల్లూరులో మోహన్ అనే అక్క ఘటన. చిన్నపాటి హోటల్ పెట్టుకుని తన ఇద్దరు బిడ్డల్ని చదివించుకుంది. కానీ పిల్లలకు ఉద్యోగాలు లేవు. ఆమె నన్ను డబ్బులు, ఇళ్లు అడగలేదు.. వారికి ఉద్యోగాలు కల్పించండని అడిగారు. ఎన్నో కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయి. అందుకే చంద్రబాబుతో చర్చించాక రాష్ట్రంలోని యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చాం.

**శైల :** మిస్బా లాంటి ఘటనలు జరగకుండా ఎలాంటి చర్యలు తీసుకుంటారు.?

**లోకేష్ :** నంద్యాల అబ్దుల్ సలాం ఘటన నుండి ముస్లింలపై వేధింపులు మొదలయ్యాయి. ఈ ప్రభుత్వం సరిగా లేకనే ఇలాంటి ఘటనలు. సలాం ఘటనలోని వారిని శిక్షించలేదు. హాజీరాబి అత్యాచారం కేసులో నేరస్తులను శిక్షించలేదు. ఎస్సీ, ఎస్టీలపైనా దాడులు జరుగుతున్నాయి. ప్రొద్దుటూరులో ఎమ్మెల్యేను ప్రశ్నించినందుకు నాపైన కోడిగుడ్లు వేశారు. ఏపీలో ప్రశ్నించే అవకాశం లేకుండా పోతోంది. ఎవరైనా తప్పు చేస్తే..చంద్రబాబు తప్పకుండా శిక్షిస్తారు. చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలో అబ్దుల్ సలాం, మిస్బా లాంటి ఘటనలు జరిగాయా.? ఎప్పుడూ లేని విధంగా బలహీన వర్గాలపై దాడులు జరుగుతున్నాయి. వైసీపీ నేతలకు శిక్షలు పడేలా చేస్తాం.

**కృష్ణకుమార్ :** చంద్రబాబు భవిష్యత్ కు గ్యారంటీ అని అన్నారు..మీరు ఏమైనా రాయలసీమకు గ్యారంటీ ఇస్తారా?

**లోకేష్ :** పెండింగులో ఉన్న ప్రాజెక్టులో పూర్తి చేసి..ప్రతి ఎకరాకు నీరు అందిస్తాం. 24 గంటల పాటు కుళాయి ద్వారా మంచినీటిని అందిస్తాం. పిల్ల కాల్వలు కూడా తవ్వించే బాధ్యత తీసుకుంటాం. ఆటోమోటివ్, ఎలక్ట్రానిక్ మ్యానిఫ్యాక్చరింగ్, డిఫెన్స్, టూరిజం, మైనింగ్.. ఈ ఐదింటిని ఫోకస్ గా అమలు చేస్తే సీమ అభివృద్ధిలో దూసుకుపోతుంది. తప్పకుండా సీమకు పరిశ్రమలు తెస్తాం. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించే బాధ్యత తీసుకుంటాం. 2014లో సగం మంది టీడీపీ అభ్యర్థులనే గెలిపించారు..కర్నూలో 3, కడపలో 1 సీటు మాత్రమే ఇచ్చారు. అయినా మేము చిన్నచూపు చూడలేదు. పులివెందులలోని చీనీ రైతులకు కూడా నీరందించాము. కర్నూలు, కడపకు పెద్దగా పరిశ్రమలు రాకపోవడానికి కారణం వైసీపీ ఎమ్మెల్యేలు సృష్టించిన అడ్డంకులే. గతంలో అవినాష్ రెడ్డి వేదిక ఎక్కి చంద్రబాబును ఇబ్బంది పెట్టారు. వైసీపీకి ఇచ్చిన సీట్లు మాకు ఇవ్వండి..మేము చెప్పినవి చేయకపోతే నన్ను నిలదీయండి..నేను మాయమాటలు చెప్పను.

**షేక్ ఖాశింపీరా, ముదిరెడ్డిపల్లె గ్రామం, మైదుకూరు :** సర్వే నంబర్ 46/2లో 2.12 సెంట్ల భూమి ఉంది. కానీ వైసీపీ నేతలు దౌర్జన్యంగా లాక్కున్నారు. ఎస్పీ దగ్గరకు కేసు పెట్టడానికి వెళ్తే నువ్వు నీ భూమిలో దిగు అన్నారు..కానీ ఇంటికి వెళ్లాక వైసీపీ నేతలు బెదిరించి.. మీవి ఉన్నది రెండు కొంపలు ఏం చేస్తారని బెదిరించారు.

**లోకేష్ :** వైసీపీ అంటేనే ఇసుక, భూ, మద్యం దోపిడీ గుర్తొస్తుంది. ఎమ్మెల్యేలు యథేచ్ఛగా భూదోపిడీకి పాల్పడ్డారు. అవి ఆధారాలతో సహా బయటపెట్టా. కానీ తెలియదన్నట్లు అయ్యో అంటున్నారు. సిట్ ఏర్పాటు చేశారు. అదే సిట్ ద్వారా విచారణ చేసి పేదల భూమి పేదలకు అందిస్తాం. పేదలకు ఇచ్చే సెంటు స్థలంలో రూ.7 వేల కోట్ల అవినీతి జరిగింది. పేదల దగ్గర తక్కువకు కొని.. ప్రభుత్వానికి ఎక్కువ ధరకు అమ్మారు. సెంటుపట్టాలో అవినీతిపై కూడా సమగ్ర విచారణ జరిపిస్తాం. ఖాసిం పీరా కుటుంబానికి న్యాయం చేస్తాం.





**సుబ్రహ్మణ్యం రాజు, పుంగనూరు :** మా గ్రామంలో వైసీపీ నేతలు అక్రమంగా కేసులు పెట్టారు..మమ్మల్ని ఆదుకోండి.

**లోకేష్ :** చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు ఏనాడైనా కేసులతో వేధించారా.? కానీ వైసీపీ వచ్చాక టీడీపీ నేతలపై పీడీయాక్ట్ కేసులు పెట్టి..జిల్లా బహిష్కరణ చేశారు. మొన్న మంగళగిరికి చెందిన మహిళలు బద్వేలులో ఆగితే వారిని ఓ కార్పొరేషన్ చైర్మన్ అసభ్యంగా మాట్లాడారు. నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉంటాం. మా నేతలపై పెట్టిన తప్పుడు కేసుల పట్ల న్యాయ విచారణ చేసి చర్యలు తీసుకుంటాం.

**శ్వేత :** పెట్రోల్ రూ.80 లకు వస్తేనే తాత టీవీఎస్ బయటకు తీస్తా అంటున్నారు..ఆ పరిస్థితి వస్తుందా.?

**లోకేష్ :** కర్నాటక - ఆంధ్రాకు పెట్రోల్ ధర వ్యత్యాసం రూ.13 ఉంది. పెట్రోల్, డీజిల్ పై ఈ ప్రభుత్వం దేశంలోనే అధికంగా రూ.30 సెస్ వేస్తోంది. పన్నుల ప్రక్షాళన చేసి తగ్గించే ధరలు తగ్గించే బాధ్యత టీడీపీ తీసుకుంటుంది. వీటి ధరలు తగ్గితేనే నిత్యవసర సరుకుల ధరలు కూడా తగ్గుతాయి. గ్యాస్ ధర రూ.1,350లకు పెరిగింది. విద్యుత్ ఛార్జీలు 8 సార్లు, బస్ ఛార్జీలు 3సార్లు పెరిగాయి. మీరు కాల్చే ప్రతి యూనిట్‌లో జగన్‌కు రూపాయి కప్పం వెళ్తుంది.

**వీడియో విజువల్, మన్నయ్య, పెద్దపూరు, రాజంపేట :** అరటి, బొప్పాయి, పరిహారం లేదు. వ్యాపారులు, దళారులు కుమ్మక్కు కావడంతో మాకు గిట్టుబాటు ధర రావడం లేదు.

**లోకేష్ :** నకిలీ విత్తనాల వల్ల రైతులు నష్టపోతున్నారు. జమ్మలమడుగులో మునిరెడ్డి అనే రైతును కలిశాను.. కర్నూలు ఎంపీ నకిలీ పత్తి విత్తనాలు పంపిణీ చేశారు. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు కల్తీ విత్తనాల సరఫరా లేదు. మంచి విత్తనాలు సరఫరా చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. హార్టికల్చర్‌ను ప్రోత్సహించడంతో పాటు..కంపెనీ వారితో ఒప్పందం కుదిర్చాము.

**రైల్వేకోడూరు యువకుడు :** రైల్వేకోడూరులో విద్యార్థులకు డిగ్రీ కాలేజ్ ఒక్కటే ఉంది. కాలేజీలో సరైన సౌకర్యాలు లేవు. ఆర్టీసీ బస్సు గతంలో నడిచేది ఇప్పుడు లేదు. కాలేజీకి వెళ్లాలంటే రైల్వే లైన్ దాటుకుని వెళ్లాలి. స్థానిక ఎమ్మెల్యే కోరుముట్ల శ్రీనివాస్ బ్రిడ్జి నిర్మిస్తామని చెప్పారు..కానీ పట్టించుకోలేదు. గ్రీన్ ఫీల్డ్ రహదారి మంజూరైంది. ఆ లైనులో వైసీపీ నేతలు 700 ఎకరాల దాకా అక్రమంగా దోచుకున్నారు. వైసీపీ అరాచకాలను సోషల్ మీడియాలో పెట్టినందుకు 27 ఏళ్ల వయసున్న నాపై రౌడీ షీటర్ తెరిచారు. మా ప్రాంతంలో ప్రతి సీజన్‌లో బొప్పాయి, అరటి రైతులు మోసపోతున్నారు.

(మిగతా వివరాలు 6వ పేజీలో)

చైతన్యరథం
https://www.telugudesam.org/

# మిషన్ రాయలసీమతో సీమ కష్టాలకు శాశ్వత పరిష్కారం





**లోకేష్ :** గ్రామీణ ప్రాంత ప్రజల అవస్థలను గమనించి పల్లె వెలుగు బస్సులు ప్రతి గ్రామానికి టీడీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కానీ ఈ ప్రభుత్వం బస్ ఛార్జీలు 3 సార్లు పెంచింది. మీ గ్రామంలో బస్ సౌకర్యం కల్పిస్తాం. ఆడపడుచులకు ఉచిత బస్ సౌకర్యం కల్పిస్తాం. యువతపై పెట్టిన అక్రమ కేసులు తొలగిస్తాం. నాపై అట్రాసిటీ కేసులు పెట్టారు. భూఅక్రమాలపై సిట్ వేస్తాం చర్యలు తీసుకుంటాం. ఈ ప్రభుత్వంలో రౌడీషీట్ ఉంటే రాజకీయంగా అర్హత సాధించినట్లే. ఎక్కువ కేసులు ఉన్నవారికే రాబోయే రోజుల్లో నామినేటెడ్ పోస్టులు ఇస్తాం. నాపై మర్డర్ కేసు, ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టారు. భయం మా బయోడేటాలో లేదు. టిడిపి అధికారంలోకి రాగానే తప్పుడు కేసులు ఎత్తేస్తాం.

**ప్రతాప్ రెడ్డి, ఆదోని :** టీడీపీ హయాంలో ఆదోనికి డిగ్రీ కాలేజీ మంజూరైంది. కానీ ఈ ప్రభుత్వం వచ్చాక దాని ఊసే లేదు. మాకు డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయాలి. టమోటా రైతులకు జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామన్నారు. కానీ చేయలేదు.

**లోకేష్ :** ఆదోనికి మేము డిగ్రీ కాలేజీ మంజూరు చేశాం..ఈ ప్రభుత్వం నిర్మించలేదు. మళ్లీ మేమొచ్చాక 3 ఏళ్లలో డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేస్తాం. మిషన్ రాయలసీమలో భాగంగా రూపురేఖలు ఎలా మార్చాలి..వలసల నివారణ, నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలన్నది లక్ష్యం. సాగునీటి ప్రాజెక్టుల పూర్తి, పిల్ల కాల్వల తవ్వకం, ఇంటింటికీ మంచి నీరు ఇవ్వాలన్నది లక్ష్యం. టీడీపీ వచ్చిన వెంటనే యుద్ధ ప్రాతిపదికన ఇచ్చిన హామీలను అమలు చేస్తాం. ఆటోమోటార్, ఎలక్ట్రానిక్ పరిశ్రమలు, డిఫెన్స్ సంస్థలు, స్పోర్ట్స్ యూనివర్సిటీ, మైనింగ్ కంపెనీలు తెచ్చే బాధ్యత తీసుకుంటాం. స్వయం ఉపాధి ద్వారా సబ్సిడీలు పెంచుతాం. పాడి రైతులకు ఫీడ్, బీమా, రుణాలు అందించే బాధ్యత టీడీపీ తీసుకుంటుంది. గొర్రెల పెంపకం దారులను ప్రోత్సహిస్తాం. టూరిజం కేంద్రంగా రాయలసీమను తీర్చిదిద్దుతాం. మెరుగైన సదుపాయాలు కల్పిస్తే టూరిజం హబ్ గా మార్చవచ్చు. టీడీపీ వచ్చాక టూరిజం అభివృద్ధి చేసి ఉద్యోగాలు కల్పిస్తాం. ఆసుపత్రులున్నా..ఇంకా రావాల్సి ఉంది. ఉమ్మడి జిల్లా కేంద్రంగా మెరుగైన వైద్య సేవలు అందిస్తాం. కేన్సర్ యూనిట్లు ఏర్పాటుకు అనుమతి ఇస్తే ఈ ప్రభుత్వం రద్దు చేసింది. ప్రభుత్వ ఆసుపత్రులను ఆధునీకరిస్తాం. సీమలో ముగ్గురినే టీడీపీ ఎమ్మెల్యేలను గెలిపించారు. నాలుగేళ్లలో సీమకు ఒక్క పరిశ్రమ వచ్చిందా...ఒక్క ప్రాజెక్టైనా పూర్తి చేశారా? వైసీపీకి ఇచ్చిన మెజారిటీ మాకు ఇవ్వండి..మిషన్ రాయలసీమను పూర్తిస్థాయిలో అమలు చేస్తాం. మీ సమస్యలు చూశా..మీ కన్నీరు తుడిచేందకు ఈ మిషన్ రాయలసీమ విధానం చేపట్టాం. నాడు - నేడు ఎప్పుడూ సీమకు అండగా ఉంది టీడీపీనే. తెలుగు గంగ నుండి హంద్రీనీవా వరకు సీమలో నీటి ప్రాజెక్టులు చేపట్టింది టీడీపీనే. సీమ ప్రజల్ని కోరుతున్నా..మీ కన్నీళ్లు తుడవాలంటే వైసీపీకి ఇచ్చిన ఎమ్మెల్యేల సంఖ్యా బలాన్ని మాకివ్వండి.











చైతన్యరథం
https://www.telugudesam.org/

# పేదోడిపై జగన్‌రెడ్డి విద్యుత్ ఛార్జీల బాదుడు

## విద్యుత్ ఛార్జీల బాదుడు - కరెంట్ కోతలు - జగన్‌రెడ్డి కమీషన్‌ల దోపిడీ

## జగన్‌రెడ్డి లూటీతో ప్రజలపై రూ.57,188 కోట్ల భారాలు

రాష్ట్రంలో విద్యుత్ వినియోగదారుల బాధలు వర్ణనాతీతంగా తయారయ్యాయి. ఓ వైపు విద్యుత్ కోతలు, మరో వైపు విద్యుత్ బిల్లుల బాదుడుతో ఉక్కిరిబిక్కిరౌతున్నారు. నాలుగేళ్లలో 7 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి, డిస్కంల పేరుతో అప్పులు తెచ్చి రూ.57 వేల కోట్లు భారాలు మోపిన జగన్ రెడ్డి ఇప్పుడు తాజాగా ఇంధన సర్దుబాటు ఛార్జీలను ఏనెలకానెల వేస్తూ మరింత భారం మోపుతున్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వం కమీషన్ల కోసం బహిరంగ మార్కెట్ లో అధిక ధరల పెట్టి రూ.12 వేల కోట్ల కొనుగోళ్లు చేసి ఆ భారాలను ప్రజలపై మోపారు. షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ నుండి రూ.60వేల ట్రాన్స్ ఫార్మర్ లక్షా 30 వేలకు కొనుగోలు చేసి ప్రజాధనాన్ని బినామీలకు దోచిపెట్టారు. నాసిరకం పరికరాల వల్లే ఇటీవల వీ.టీ.పీఎస్ థర్మల్ ప్లాంట్ లో బ్రేక్ డౌన్ సంభవించింది. బ్రేక్ డైన్ లను ప్రక్కదారి పట్టించేందుకు అసలు కారణాలను ప్రక్కన పెట్టి సాంకేతిక లోపంగా కలరింగ్ ఇస్తున్నారు. హిందుజా నుండి 11 ఎకరాలు కొట్టేసి క్విడ్ ప్రోకోగా వారికి రూ.2,800 కోట్ల ప్రజాధనాన్ని కట్టబెట్టి సొంతలాభం చూసుకున్నారు. రూ.12 వేల కోట్లు కమీషన్ కొట్టేసేందుకు రూ.18 వేల స్మార్ట్ మీటర్ ను రూ.30 వేలకు కొనుగోలు చేశారు.

### విద్యుత్ రంగంలో తెలుగుదేశం కృషి

2014 లో 22.5 మి.యూ లోటుతో నవ్యాంధ్రప్రదేశ్ ప్రస్తానం మొదలైంది. నాడు పట్టణాల్లో 8 గం., గ్రామాల్లో 12 గం. కరెంటు కోతలు వుండేవి. 2014 లో 9 వేల మె.వా ను 2018 నాటికి 19,080 మెగావాట్లకు పెంచి మిగులు విద్యుత్ రాష్ట్రంగా మార్చాం. ఇతర రాష్ట్రాలకు అమ్మే స్థాయికి ఎదిగాం. విద్యుత్ వినియోగదారులపై ఎటువంటి ఛార్జీలు పెంచలేదు. సౌర, పవన విద్యుత్ రంగంలో రూ.36 వేల కోట్ల పెట్టుబడులు పెట్టి, 4 అల్ట్రా మెగా సోలార్ పార్కులు(అనంతపురం-2, కడప, కర్నూలు) ఏర్పాటు చేశాం. రాయలసీమలో 13 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాం. నాడు దేశంలోనే మొట్ట మొదటిసారిగా, ఆసియాలోనే అతిపెద్ద అల్ట్రా మెగా సోలార్ పవర్ ప్లాంట్ ను(1000 %వీబౌ%) కర్నూలులో స్థాపించాం. నాలుగేళ్లలో జగన్ రెడ్డి 1 యూనిట్ అదనపు విద్యుత్ ఉత్పత్తి చేయలేదు. సౌర, పవన విద్యుత్ ఉత్పత్తిలో జగన్ చేసింది సున్నా. పీపీఏలు రద్దు చేశారు. సోలార్ పార్కులపై దాడులు చేయించారు. పరిశ్రమలకు పవర్ హాలిడేస్ ప్రకటించారు. కరెంట్ కోతలు పెంచారు. విద్యుత్ రంగం కుదేలు చేశారు. టిడిపి ఐదేళ్లలో 36 లక్షల గృహ విద్యుత్ కనెక్షన్లు ఇస్తే



జగన్ రెడ్డి నాలుగేళ్లలో కేవలం 8 లక్షలు మాత్రమే ఇచ్చారు. టిడిపి ఐదేళ్లలో 3.26 లక్షల మోటార్ కనెక్షన్లు ఇస్తే జగన్ రెడ్డి కేవలం లక్షా 17 వేలు ఇచ్చారు. జగన్ చేతిలో పెట్టిన విద్యుత్ ప్లాంట్లను సక్రమంగా నడుపుకుంటే ఈ సంక్షోభం ఉండేది కాదు.

తండ్రీ కొడుకుల చేతగానితనం:

యూనిట్ రూ.16 కు కొని డిస్కంలను రూ.6,600 కోట్లు నష్టాల్లోకి నెట్టిన ఘనుడు వై.ఎస్. ఆయన నిర్వాకం కారణంగా బ్యాంకుల్లో తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక డిస్కంలు దివాలా తీశాయి. నేడు జగన్‌రెడ్డి 7 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి, ఎడాపెడా అప్పులు తెచ్చి వినియోగదారులపై ఇప్పటికే రూ.57,188 కోట్లు భారాలు మోపారు. తాజాగా గృహ, వాణిజ్య, పారిశ్రామిక విద్యుత్ కనెక్షన్లకు స్మార్ట్ మీటర్ల పేరుతో మరో రూ.30 వేల కోట్లు భారాలు వేయడానికి రంగం సిద్ధం చేశారు. 2019-22 మధ్య బహిరంగ మార్కెట్ లో రూ. 12,200 కోట్లకు కొనుగోళ్లు చేశారు. థర్మల్ పవర్ స్టేషన్లలో సామర్థ్యానికి తగ్గట్టుగా విద్యుత్ ఉత్పత్తి చేయడం లేదు. సోలార్, విండ్ పవర్ లను పూర్తిగా పడకేశారు. ఇటీవల NTPS లో 6 యూనిట్లలో ప్రొడక్షన్ బ్రేక్ డౌన్ అయ్యింది. కేవలం ఒక్క యూనిట్ మాత్రమే పనిచేసింది. మొత్తం 1760 మెగవాట్లకు గాను ప్రస్తుతం కేవలం 500 యూనిట్లు మాత్రమే ఉత్పత్తి జరుగింది. ప్రతీ సమ్మర్ సీజన్ లో సాంకేతిక కారణాలు చెప్పడం జగన్ చేతగాని తనానికి నిదర్శనం. కమీషన్ల కోసం తన బినామీ కంపెనీలైన షిరిడీసాయి, హిందుజాలకు దోచిపెడుతూ విద్యుత్ రంగాన్ని సర్వనాశనం చేశాడు. జగన్ బినామీ కంపెనీల నుంచి నాశిరకం విద్యుత్ పరికరాలు కొనుగోలు చేయడమే బ్రేక్ డౌన్ కు ప్రధాన కారణం. రూ.61 వేలు విలువ చేసే ట్రాన్స్ ఫార్మర్‌ను రూ.1.30 లక్షలకు పెంచి కొన్నారు. నాసిరకం పరికరాల కొని సాంకేతిక లోపంగా కలరింగ్ ఇస్తున్నారు.

### షిర్డిసాయి ఎలక్ట్రికల్ లిమిటెడ్‌కు ప్రజాధనం దోపిడీ:

నాశిరకం పరికరాలు కొనుగోలు- షిరిడీసాయికి చెల్లింపుల వివరాలు

| | |
|---|---|
| 2019-20లో | రూ.469 కోట్లు |
| 2020-21 లో | రూ.612 కోట్లు |
| 2021-22 లో | రూ.945 కోట్లు |
| 2022-23లో డిసెంబర్ వరకు | రూ.598 కోట్లు |
| మొత్తం | రూ.2,624 కోట్లు చెల్లించారు. |

### హిందుజాకు దోచిపెడుతున్న ప్రజాధనం

హిందుజా నేషనల్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ (HNPCL) నుంచి విద్యుత్ కొనుగోలు చేయకుండానే స్థిర ఛార్జీల పేరుతో ఆ కంపెనీకి రూ.2,834 కోట్లు చెల్లించాలని జగన్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ అప్పు చెల్లించడానికి పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్, రూరల్ ఎలక్ట్రిఫికేషన్ లిమిటెడ్ (REL) నుంచి 9.5 శాతం వడ్డీతో అప్పు తీసుకోవాలని డిస్కంలను ఈ ప్రభుత్వం ఆదేశించింది. రూ. 2,834 కోట్లు చెల్లించాల్సిన అవసరం లేదని జుడీషియల్ ప్రివ్యూలో న్యాయనిపుణులు చెప్పినప్పటికీ ముఖ్యమంత్రి గారు చెల్లించడానికే నిర్ణయించాడు. దీనికి ప్రధానకారణం హిందుజాకు చెందిన హైదరాబాద్ లోని 11 ఎకరాల భూములను క్విడ్ ప్రోకో పద్ధతిలో కొట్టేయడానికి స్కెట్ వేశారు. జగన్ రెడ్డి సొంత లాభం కోసం అప్పులు చేస్తూ ఆ భారాలను విద్యుత్ వినియోగదారులపై మోపబోతున్నారు. కొనుగోళ్లలో కమీషన్లు కొట్టేసేందుకు చౌకగా వచ్చే సెంట్రల్ గవర్నమెంట్ స్టేషన్ల విద్యుత్ కొనుగోలు నిలిపివేసి బహిరంగ మార్కెట్ లో అధిక ధరలు పెట్టి కొనుగోలు చేస్తున్నారు.

### CG స్టేషన్లలో ఏపీ వాటా వివరాలు

| | |
|---|---|
| 1. NTPC కుడిగి | 244.56 MW |
| 2. NTECL వల్లూరు | 86.15 MW |
| 3. NTPL (TN) | 121.33 MW |
| 4. NNTS | 52.70 MW |
| మొత్తం | 504 MW |

డిస్కంల ప్రతిపాదనల ప్రకారం 2023-24లో CGS లలో 12,843 మి.యూ విద్యుత్ అందుబాటులో ఉంది. బహిరంగ మార్కెట్ విద్యుత్ సరాసరా ధర రూ.8.77 (2022). CGS విద్యుత్ యావరేజ్ ధర 5.77. వ్యత్యాసం యూనిట్‌కు రూ.2లు. తక్కువ రేటుకు వచ్చే CGS నుంచి ఎందుకు కొనుగోలు చేయడం లేదు? డిస్కంలు కోరినా ఎందుకు అనుమతించలేదు? అధిక రేట్లకు మార్కెట్ కొనుగోళ్లు పెరగడానికి ఇది కారణం కాదా? అలాగే RTPPని బ్యాక్ డౌన్ చేశారు. మైలవరం సోలార్ ప్లాంట్ పై దాడి చేశారు. గ్రీన్ ఎనర్జీ పిపిఏ లను రద్దు చేశారు. విద్యుత్ కొనలేదు. రివర్స్ టెండరింగ్ పేరుతో 9640 mw పోలవరం జల విద్యుత్ ప్రాజెక్టును పూర్తి చేయలేదు. కృష్ణపట్నం స్టేజ్ -2 లో 800 మె.వా, నార్ల తాతారావు థర్మల్ స్టేషన్ స్టేజ్ Vలో 800 మె.వా సకాలంలో పూర్తి చేయలేదు. తగు కోల్ స్టాక్ మెయింటెనెన్స్ లేదు. కేంద్రం నుండి గ్యాస్ రాబట్టలేదు. ఇవి సకాలంలో చేసి ఉంటే మార్కెట్ విద్యుత్ కొనుగోళ్లకు అదనంగా రూ.6 వేల కోట్లు అదనంగా ఖర్చు వేయాల్సిన దుస్థితి ఉండేది కాదు.

### 7 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంపుతో వినియోగదారులపై పడిన భారాలు

| | |
|---|---|
| 1. 2020 ఫిబ్రవరిలో 500 యూ. దాటిన వారిపై 90 పై. పెంపుతో | రూ.1,300 కోట్లు |
| 2. 2020 మే మాసంలో (కరోనా) స్లాబులు మార్పుతో | రూ.1,500 కోట్లు |
| 3. 2021 ఏప్రిల్ లో కి.వాట్ కి రూ.10 పెంచడంతో | రూ.3,542 కోట్లు |
| 4. 2014-19 ట్రూఅప్ ఛార్జుల పేరుతో | రూ.3,669 కోట్లు |
| 5. ఏప్రిల్, 2022 స్లాబులు కుదించి పేరుతో | రూ.4,300 కోట్లు |
| 6. ఫ్యూయల్ అండ్ పవర్ పర్చేజ్ కాస్ట్ పేరుతో | రూ.700 కోట్లు |
| 7. 2021-22 విద్యుత్ కొనుగోళ్ల సర్దుబాటు పేరుతో | రూ.3082 కోట్లు |
| మొత్తం | రూ.18093 కోట్లు |
| పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా తెచ్చిన అప్పులు | రూ.36261కోట్లు |
| హిందుజాకు చెల్లించేందుకు తెచ్చిన అప్పు | రూ.2,834 కోట్లు |
| మొత్తం | రూ.57188కోట్లు |

చైతన్యరథం

https://www.telugudesam.org/

# దళిత మహిళ హత్య కేసులో డీజీపీ ప్రెస్ నోట్ బాధాకరం, బాధ్యతారాహిత్యం

## టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య మండిపాటు

ప్రకాశం జిల్లా, టంగుటూరు మండలం, రావివారి పాలెంలో హనుమాయమ్మ అనే దళిత మహిళ వైకాపా నాయకుల మద్దతుతో ట్రాక్టర్‌తో తొక్కించబడి అతి దారుణంగా హత్యకు గురైతే, ఆ హత్య గురించి రాష్ట్ర డీజీపీ శ్రీ రాజేంద్రనాథ్‌రెడ్డి ఈ రోజు విడుదల చేసిన ప్రెస్ నోట్ చాలా హాస్యాస్పదంగా,బాధ్యతారాహిత్యంగా ఉంది. ఒక దళిత మహిళ అధికారపార్టీ అహంకారానికి బలై ట్రాక్టర్‌తో చెరుకు మిషన్‌లో చెరుకు గెడ నలగగొట్ట బడినట్లు తొక్కించి, తొక్కించి చంపబడితే.. ఆ కేసు దర్యాప్తు ఏం జరిగింది?, అందులో ముద్దాయిలెవరు?, వారిని ప్రోత్సహించిందెవరు?, అధికారపార్టీ నాయకుల హస్తం ఎంతవరకు ఉంది?, ఎందుకు అంత కక్షపూరి తంగా చంపబడింది?, ముద్దాయిలను ఎప్పుడు అరెస్టు చేస్తారు?, పోలీసుల ప్రణాళిక ఏమిటి అన్న ప్రశ్నలకు సమాధానాలు రాష్ట ప్రజలకు తెలియజేయకుండా, బాధ్యతారాహిత్యంగా, ఇది హత్య కేసు, పోలీసులు అరెస్టు చేస్తారు, అరెస్టు చేసినప్పుడు వారిని రిమాండ్‌కు పంపు తారు అని పాత్రికేయులకు నోటు పంపడం



డీజీపీ గారి ఫ్యూడల్ మనస్తత్వానికి నిదర్శనం. దళిత మహిళ ఘోరా తిఘోరంగా హత్య గావించబడితే డీజీపీ స్పందించిన తీరు చాలా బాధాకరం. ఆయన హెూదాకు, స్థాయికి తగని పని. ఈ ప్రభుత్వంలో దళితుల స్థానం ఏమిటీ, ప్రభుత్వపరంగా వారికున్న ప్రాధాన్యత ఏమిటీ అనేది డీజీపీ ప్రెస్ నోటు ద్వారా దళితులందరికీ సుస్పష్టంగా అర్థమైంది. దళిత మహిళ దారుణ హత్య కేసులో దర్యాప్తు సరిగా చేయని అధికారులు కూడా ఎస్సీ, ఎస్టీ చట్టం ప్రకారం నేరస్తులని డీజీపీ గ్రహించాలి. ఒక దళిత వర్గానికి చెందిన నాయకుడిగా డీజీపీ బాధ్యతారహిత ప్రెస్ నోటును ఖండిస్తున్నాను. ఇప్పటికైనా డీజీపీ ఈ దళిత మహిళ హత్య కేసును క్షుణ్ణంగా దర్యాప్తు చేయాలని, ఆమె హత్యకు కారకులైన ముద్దాయిలను వెంటనే అరెస్టు చేయాలని, హత్యకు ప్రోత్సహించిన వారిని, హంతకులకు దౌర్యమిచ్చిన అధికారపార్టీ పెద్దలను కూడా అరెస్టు చేయాలని, ఈ కేసు దర్యాప్తులో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసు అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం కూడా ఘోరాతిఘోరంగా హత్యగావించబడిన దళిత మహిళ హనుమాయమ్మ కుటుంబానికి రూ.కోటి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాను.

# వైసీపీ పాలనలో దళితులు రెండవ తరగతి పౌరుల్లా బ్రతుకుతున్నారు



- మనుషుల ప్రాణాలు తీసే రాక్షసులంతా వైసీపీలోనే ఉన్నారు
- ముందస్తు ఎన్నికలకు వెళ్తే వైసీపీ మాడు పగులకొడారన్న భయంతోనే జగన్ ఎన్నికలకు వెనకడుగు వేస్తున్నారు
- ఎన్నికలు ఎప్పుడు జరిగినా వైసీపీపై ప్రతీకారం తీర్చుకునేందుకు దళితులు సిద్ధంగా ఉన్నారు
- మాజీ మంత్రి కె.ఎస్ జవహర్

వైసీపీ పాలనలో రాష్ట్రంలో దళితులు రెండవ తరగతి పౌరుల్లా బ్రతుకుతున్నారు. జగన్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచి రాష్ట్రంలో ఏదో మూలన దళితులపై దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, అఘాయిత్యాలు నిత్యకృతమయ్యాయి. ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం రావివారిపాలెంలో అంగన్వాడీ టీచర్ హనుమాయమ్మను వైసీపీ నేత పట్టపగలే ట్రాక్టర్ తొక్కి చంపటం రాష్ట్రంలోని దళితుల పరిస్థితికి అద్దం పడుతోంది. మనుషుల ప్రాణాలు తీసే రాక్షసులంతా వైసీపీలోనే ఉన్నారు. రాక్షస జాతికి తండ్రిలా జగన్ వ్యవహరిస్తూ.. నిందితుల్ని కాపాడుతున్నారు. జగన్ రెడ్డి అండ చూసుకునే వైసీపీ నేతలు, కార్యకర్తలు ప్రజల ప్రాణాలు తీస్తున్నారు. ఘటన జరిగి ఇన్ని రోజులైనా నిందితుడిని ఎందుకు అరెస్ట్ చేయలేదు? నిరసనల పేరుతో ప్రతిపక్ష నేతల్ని హౌస్ అరెస్టు చేసే పోలీసులు మనుషుల ప్రాణాలు తీస్తున్న మృగాల్ని అరెస్ట్ చేయకుండా ఎందుకు వదిలేస్తున్నారు? హనుమాయమ్మను చంపిన నిందితుడ్ని వెంటనే అరెస్ట్ చేయాలి. బాధిత కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలి.

దళిత ఓట్లతో గద్దెనెక్కిన సీఎం జగన్మోహన్‌రెడ్డి దళితులకు అన్ని రంగాల్లోనూ అన్యాయం చేశారు. వైసీపీ నాలుగేళ్ల జగన్ పాలనలో ఎస్సీలను ఆర్థికంగా, సామాజికంగా 40 ఏళ్లు వెనక్కి నెట్టారు. ఎస్సీల కోసం ప్రత్యేకంగా జగన్ ఒక్క బటన్ అయినా నొక్కారా..?. నాలుగు ఎస్సీ నియోజకవర్గాల మధ్య ఉన్న అమరావతిలో రాజధానిని నీరుగార్చిన దళిత ద్రోహి జగన్‌రెడ్డి. దళితులపై దాడులు, అత్యాచారాలు పెరిగిపోయాయి ప్రశ్నించే వారిపై అక్రమ కేసులను పెట్టి బెదిరింపులకు పాల్పడుతున్నారు. టీడీపీ ప్రవేశపెట్టిన 27 దళిత పథకాలను రద్దు చేశారు. రూ.33 వేల కోట్ల ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్లించారు, 12 వేల ఎకరాల దళితులకు ఇచ్చిన అసైన్డ్‌భూములను బలవంతంగా స్వాధీనం చేసుకున్నారు. ముందస్తు ఎన్నికలకు వెళ్తే వైసీపీ మాడు పగులకొడారన్న భయంతోనే జగన్ ముందస్తు ఎన్నికలకు వెనకడుగు వేస్తున్నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా వైసీపీపై ప్రతీకారం తీర్చుకునేందుకు దళితులు సిద్ధంగా ఉన్నారు.

# రిజిస్ట్రేషన్ ఛార్జీల పెంపుతో మధ్యతరగతిపై పెనుభారం

- రిజిస్ట్రేషన్ ఛార్జీల పెంపుతో ప్రభుత్వం సామాన్య, మధ్యతరగతి వర్గాలపై పెనుభారం మోపింది.
- రిజిస్ట్రార్ కార్యాలయాలకు నెలవారీ లక్ష్యాలు విధిస్తూ ప్రభుత్వం ప్రజల్ని దారుణంగా దోచుకుంటోంది.
- ప్రభుత్వనిర్ణయంతో అసలే అంతంతమాత్రంగా ఉన్న క్రయవిక్రయాలు మరింత మందగించాయి.



- జిల్లాకేంద్రాలు, చుట్టుపక్కలప్రాంతాల్లో కనీసమౌలికవసతులు కల్పించకుండా రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంచడం ప్రజల్ని దోచుకోవడం కాదా?
- గ్రామీణ, సబర్బన్ ప్రాంతాల్లోని రిజిస్ట్రేషన్ ఛార్జీలపై ప్రభుత్వం పునరాలోచనచేయాలి.
- టీడీపీ జాతీయ అధికారప్రతినిధి మొహమ్మద్ నసీర్ అహ్మద్

జగన్ అధికారంలోకి వచ్చినప్పటినుంచీ 6సార్లు రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంచారని, పల్లెల్లోని భూములవిలువ 30శాతం పెంచుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పేద, మధ్యతరగతి వర్గాల నడ్డివిరిచేలా ఉందని టీడీపీ జాతీయఅధికార ప్రతినిధి మొహమ్మద్ నసీర్ అహ్మద్ తెలిపారు. మంగళగిరిలోని పార్టీ జాతీయకార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆ వివరాలు క్లుప్తంగా ఆయనమాటల్లోనే మీకోసం...!

"రాష్ట్రంలోని రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు టార్గెట్లు విధిస్తూ, భూములు, ఆస్తుల క్రయవిక్రయ దారుల్ని ప్రభుత్వం దారుణంగా దోచుకుంటోంది. రిజిస్ట్రేషన్ ఛార్జీల ముసుగులో రకరకాల ఫీజుల్ని ప్రజలనుంచి వసూలుచేస్తున్నారు. ప్రైమ్ లోకేషన్ లోని ఆస్తులపై 45 నుంచి 50శాతం వరకు ప్రభుత్వం రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంచింది. గ్రామీణప్రాంతాలతో పాటు పట్టణవాసులుకూడా ప్రభుత్వ రిజిస్ట్రేషన్ ఛార్జీలభారం మోయాల్సిన దుస్థితి వచ్చింది. ఏప్రాంతంలో అయినా ప్రభుత్వం తగిన మౌలికవ సతులు కల్పిస్తే, అక్కడ భూములు, ఆస్తులధరలు పెరుగుతాయి. కానీ ఈ ప్రభు త్వం ఆదాయంపై చూపుతున్నశ్రద్ధలోసగంకూడా మౌలికవసతుల కల్పనలో చూ పడంలేదు. కొత్తజిల్లాలు ఏర్పాటుచేసిన ప్రభుత్వం ఆయాప్రాంతాలతోపాటు, చుట్టుపక్కల ఉండే సబర్బన్ ప్రాంతాల్లో 25 నుంచి 70 శాతంవరకు రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంచింది. ఇప్పటికే జగన్ పాలనలో రియల్ ఎస్టేట్ నిర్మాణ రంగాలు పూర్తిగా కుదేలయ్యాయి. దీనికితోడు రాష్ట్రానికి రాజధాని ఏదో తెలియని సందిగ్ధా వస్థలో ప్రజలుకొట్టుమిట్టాడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం రిజిస్ట్రేష న్ ఛార్జీలుపెంచడం అరకొరగాసాగే ఆస్తులు, భూముల క్రయవిక్రయాలకు పెనుభారమే అవు తుంది. ప్రతిసారి ప్రభుత్వం రిజిస్ట్రేషన్ ఛార్జీ లు పెంచుతూ ఉంటే, ప్రజలు వారసత్వంగా తమకు సంక్రమించిన ఆస్తులు, భూముల్ని కూడా రిజిస్ట్రేషన్ చేయించుకోలేక పోతున్నారు. ఈ ప్రభుత్వం ఆఖరికి పూరిగుడిసెలపై కూడా భారీగా ఆస్తిపన్ను, రిజిస్ట్రేషన్ ఛార్జీలభారం మోపుతోంది.

ఏపీఐఐసీ ఆస్తులకు ఛార్జీలు నిర్దేశించి డబ్బులువసూలుచేస్తున్న ఈప్రభుత్వం, సినిమాహాళ్లు, కోళ్లఫారాలు, ఇతరవాణిజ్యభవనాలపై కూడా భారీగా బాదుడుకు తెరలేపింది. గ్రామీణప్రాంతా ల్లో గతంలో రూ.3వేలు ఉన్న విలువఆధారిత పన్నుని జగన్ ప్రభుత్వం ఏకంగా రూ.9 వేలకు పెంచింది. రిజిస్ట్రేషన్ ఛార్జీలపెంపు సామాన్య, మధ్య తరగతివర్గాల ప్రజలపై పెనుభారమనే చెప్పాలి. అభివృద్ధిపథంలో నడవాల్సిన రాష్ట్రాన్ని అధోగతిపాలుచేసేలా ప్రభుత్వ నిర్ణయాలు ఉండ టం బాధాకరం. ప్రభుత్వంతక్షణమే గ్రామీణప్రాంతాలతోపాటు, సబర్బన్ ప్రాంతాల్లోని ప్రజలపై రిజిస్ట్రేషన్ ఛార్జీలభారం పడకుండా చర్యలు తీసుకోవాలి." అని నసీర్ అహ్మద్ డిమాండ్ చేశారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

## స్మార్ట్ మీటర్ల ముసుగులో

# రూ.17 వేల కోట్ల భారీ కుంభకోణం

- రాష్ట్రంలో జరుగుతున్న స్మార్ట్ కుంభకోణంపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించి సీబీఐ విచారణ చేపట్టాలి
- ప్రజలపై భారంపడుతున్న స్మార్ట్ మీటర్ల టెండర్లను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలి
- రైతులు వినియోగించే విద్యుత్ మోటార్ల ధరలకంటే స్మార్ట్ మీటర్ల ధరలే ఎక్కువ
- అవినాశ్‌రెడ్డికి చెందిన షిరిడీసాయి ఎలక్ట్రికల్స్‌కు దోచిపెట్టేందుకు ప్రజలపై నేరుగా భారం
- నిన్నటి వరకు ప్రకృతి సంపదను దోచుకున్న పాలకులు, నేడు ఏకంగా ప్రజల జేబులకు చిల్లుపెట్టడానికి సిద్ధమయ్యారు
- యూపీ ప్రభుత్వం వద్దన్న సంస్థ ఏపీకి ఎందుకు ముద్దు అయ్యిందో ముఖ్యమంత్రి చెప్పాలి?
- స్మార్ట్ మీటర్ల నిర్వహణ, ధరల టెండర్లను గంపగుత్తగా షిరిడీసాయి ఎలక్ట్రికల్స్, అదానీ సంస్థలకు దోచిపెట్టడంలోని ఆంతర్యంపమిటి?
- ప్రభుత్వంపై ధ్వజమెత్తిన టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



రాష్ట్రంలో స్మార్ట్ మీటర్ల పేరుతో స్మార్ట్ దోపిడీకి ప్రభుత్వం తెర తీసిందని, సుమారు 17 వేల కోట్ల రూపాయాల ఈ కుంభకోణంలో డిస్కమ్‌ల సీఎండీలు కూడా భాగస్వాములు కావడం బాధాకరమని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. బుధవారం మీడియాతో మాట్లాడిన ఆయన.... సమాచార హక్కుచట్టం కింద స్మార్ట్ మీటర్ల కాంట్రాక్ట్ తదితర వివరాలను ఈపీడీసీఎల్, ఎస్పీడీసీఎల్, సీపీడీసీఎల్ సీఎండీలను అడగటం జరిగింది. ఆయన తాతసొమ్ము ఏదో అడిగినట్లు తిరుపతి సీఎండీ అసలు స్పందించలేదు. అగ్రికల్చర్, డొమెస్టిక్ మీటర్లకు సంబంధించి మొత్తంగా రూ.17వేలకోట్ల కుంభకోణానికి తెరలేపారు. వ్యవసాయమీటర్లలో రూ.7వేలకోట్ల కుంభకోణం, గృహాలమీటర్లలో రూ.10వేలకోట్ల కుంభకోణం. మొత్తంగా రూ.17వేలకోట్లు. ఈ సొమ్మంతా ప్రజల జేబులనుంచే కొట్టేస్తున్నారు. ఇంతపెద్ద కుంభకోణంపై ఫిర్యాదే అందలేదని చెబుతున్నారు. రాష్ట్రంలో జరిగే కుంభకోణాలు ఏవీ కేంద్రప్రభుత్వానికి కనిపించడంలేదా? ఈ కుంభకోణంపై సీబీఐ విచారణ జరపాల్సిందే. ఇసుక, మట్టి, కొండలు, గుట్టలు, మైనింగ్, ఎర్రచందనం అన్నీ దోచేశారు. నిన్నటివరకు ప్రకృతిసంపద దోచుకున్నవారు అదిచాదన్నట్లు ఇప్పుడు స్మార్ట్ మీటర్లపేరుతో ఏకంగా ప్రజలజేబులు కొట్టేయడానికి సిద్ధమయ్యారు. జగన్మో హన్ రెడ్డి తమ్ముడు అవినాశ్ రెడ్డికి చెందిన షిర్డిసాయి ఎలక్ట్రికల్స్ సంస్థకు స్మార్ట్ మీటర్ల కాంట్రాక్ట్ అప్పగించేందుకు ఏకంగా ఆ సంస్థ కార్యాలయంలోనే తిరుపతి సీఎండీ మంతనాలు జరిపారు. ఈ వ్యవహారంమొత్తం గమనిస్తే మధ్యయుగంనాటి పిండారీలనే బందిపోటుదొంగలు గుర్తుకు వస్తున్నారు. ఒక్కో స్మార్ట్ మీటర్ నిర్వహణ, వ్యయం కలిపి రూ.36,975లకు షిర్డిసాయిసంస్థకు కాంట్రాక్ట్ కట్టబెట్టారు. దీనిలో ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే రైతులువినియోగించే వ్యవసాయ మోటార్లకంటే, స్మార్ట్ మీటర్లధరే ఎక్కువగా ఉంది. టెక్స్ మో కంపెనీకి చెందిన మోనోబ్లాక్ 3హెచ్.పీ మోటార్ ధర (రిటైల్ ప్రైస్) నెల్లూరులో రూ.22,500లు. అదే కంపెనీ (కోయంబత్తూరు) నుంచి నేరుగా కొనుగోలు చేస్తే రూ.12వేలకే ఆ మోటార్ లభిస్తుంది. 5 హెచ్.పీ మోటార్ రిటైల్ ధర నెల్లూరులో రూ.30వేలుంటే, కంపెనీనుంచి నేరుగాకొంటే రూ.17వేలకే లభిస్తుంది. 7.5 హెచ్.పీ మోటార్ ధర రూ.32వేలుంటే, కంపెనీ ధర రూ.19వేలు. ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల నిర్వహణ, వ్యయానికి నిర్ణయించినధరకంటే రైతులువినియోగించే మోటార్ల ధరలే తక్కువగా ఉన్నాయి. స్మార్ట్ మీటర్ల నిర్వహణ వ్యయం ధర ఏపీలోనే ఎక్కువ. ఉత్తరప్రదేశ్ లో అదానీసంస్థ స్మార్ట్ మీటర్ల నిర్వహణ, వ్యయానికి రూ.10వేలు కోట్ చేస్తే, ఆరాష్ట్ర ముఖ్యమంత్రి యోగిఆదిత్యనాథ్ దాస్ క్యాన్సిల్ చేశారు.

### రూ.12 వేల రూపాయాల స్మార్ట్ మీటర్ ధర రూ.37 వేలా?

వ్యవసాయమోటార్లు హెూల్‌సేల్‌గా రూ.12వేలు, రూ.17వేలకు వస్తుంటే, మీటర్ ధర రూ.37వేలా? ఏం సమాధానం చెబుతారు? ఈ కుంభకోణానికి సంబంధించి షిర్డీసాయి ఎలక్ట్రికల్స్ సంస్థ కార్యాలయం లోనే అంచనాలు తయారుచేశారు. సీఎండీ అయన బృందం కడపలోని షిరిడీసాయి ఎలక్ట్రికల్స్ కార్యాల యంలో కూర్చొని ఈవిధంగా దోపిడీకి ప్రణాళికలు రచించారు. షిరిడీసాయి ఎలక్ట్రికల్స్ సంస్థ కార్యాలయంలో తిరుపతి సీఎండీకి ఏంపని? ఏంఒరగబెట్టడానికి ఆయన అక్కడ అధికారులతో పలుమార్లు సమావేశమయ్యాడు. సమాచారహక్కు చట్టం కింద అడిగితే వివరాలు ఎందుకివ్వరు? ఎనర్జీ సెక్రటరీ విజయానంద్‌తో మాట్లాడినా కూడా ఎస్పీడీసీఎల్ సీఎండీ నేటికీ సమాచారం ఎందుకివ్వలేదు? మిగిలిన ఇద్దరు సీఎండీలుకూడా అరకొర సమాచారమిచ్చారు. దీనిపై తాము సమాచారహక్కు చట్టంకింద వివరాలు అడిగితే తిరుపతిసీఎండీ సమాచారంఇవ్వలేదు. విశాఖపట్నం ఈపీడీసీఎల్ సీఎండీ సమాచారం ఇచ్చారు. ఆయనిచ్చిన సమాచారంలో ఈపీడీసీఎల్ పరిధిలో 2,58,587 మీటర్లుఉంటే, అదానీ కన్సార్టియం జీ.ఎస్.ఆర్ కన్ స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ (ఓ అండ్ ఎమ్ కాకుండా) వ్యవసాయ స్మార్ట్ మీటర్ ధరను రూ.24,334లుగా కోట్ చేసిందని చెప్పారు. షిర్డీసాయి ఎలక్ట్రికల్స్ సంస్థ రూ.23,647లు కోట్ చేసిందని చెప్పారు. రెండు సంస్థలుకోట్ చేసినదాని మధ్య వ్యత్యాసం కేవలం రూ.600లు. ఇదంతా గమనిస్తే అదానీ, షిరిడీసాయి ఎలక్ట్రికల్స్ సంస్థల మధ్యజరిగింది క్విడ్ ప్రోకో కాదా? వ్యవసాయమీటర్లను షిరిడీసాయి, గృహాల మీటర్లను అదానీసంస్థ కొట్టేయడానికి ముందే కూడబలుక్కున్నట్లుగా అనిపించడంలేదు.

### షిరిడీసాయి ఎలక్ట్రికల్స్ సంస్థ ఎంపీ అవినాశ్‌రెడ్డిదే

ఇప్పుడున్న పరిస్థితుల్లో 10లక్షలకోట్ల అప్పుల్లో రాష్ట్రముంటే, అసలే అప్పులపాలైన డిస్కమ్ లను మరింత ముంచేలా ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటారా? రూ.78వేలకోట్ల బకాయిలు పెట్టుకొని, సిగ్గులేకుండా మరో రూ.17 వేలకోట్లకుంభకోణానికి తెరలేపారు. షిరిడీసాయిసంస్థ దోపిడీ బహిరంగమైపోయింది. అందుకే దీనిపై సీబీఐ విచారణ జరిపించాలంటున్నాం. వైసీపీప్రభుత్వం రాగానే మూడువిడతల్లో రూ.500కోట్లు మాఫీచేశారు. పనులు ప్రారంభించకుండానే షిరిడీసాయి సంస్థకు అడ్వాన్స్ గా రూ.600కోట్లు కట్టబెట్టారు. తెలుగుదేశంప్రభుత్వంలో ట్రాన్స్ ఫార్మర్లధరలు ఎలాఉన్నాయో, ఇప్పుడు షిరిడీసాయిసంస్థకోసం ఎలా పెంచారో చూస్తే నోళ్లు వెళ్లబెట్టాల్సిందే. 25కేవీ ట్రాన్స్ ఫార్మర్ ధర టీడీపీ ప్రభుత్వహయాంలో రూ.58,500లు ఉంటే, వైసీపీప్రభుత్వంలో రూ.1,78,000లు. 63కేవీ ట్రాన్స్ ఫార్మర్ ధర అప్పుడు రూ.89వేలుంటే, ఇప్పుడు రూ.2,54,000లు. 100కేవీ ధర అప్పుడు రూ.1,20,000లుంటే, ఇప్పుడు జగనన్న రాజ్యంలో రూ.1,81,000లు. 160కేవీ ధర టీడీపీప్రభుత్వంలో రూ.2లక్షలు ఉంటే, ఇప్పుడు రూ.5,69,000లు. 315 కేవీ ధర అప్పుడు రూ.5,71,000లు, ఇప్పుడు రూ.16,75,000లు. మా హయాంలో ట్రాన్స్ ఫార్మర్లకు సంబంధించిన టెండర్లలో

(మిగతా వివరాలు 11వ పేజీలో)

### యూపీకి అదానీవద్దు : ఏపీకి మాత్రం అదానీనే ముద్దు...

అదానీసంస్థ గుజరాత్ కంపెనీ అయినా, ఉత్తరభారతదేశ కంపెనీ అయినా యోగి ఆదిత్యనాథ్ దాస్ నిర్ద్వందంగా తిరస్కరించారు. కానీ జగన్మోహన్ రెడ్డి మాత్రం అదానీసంస్థను అక్కునచేర్చుకొని రైతుల్ని లూటీచేయడానికి సిద్ధమయ్యారు. రాజస్థాన్ లో ఒక్కో స్మార్ట్ మీటర్ ధర, మరియు నిర్వహణకు రూ.7,943లు కోట్ చేస్తే, చండీఘర్ లో ఎన్.ఎస్.జీ.ఎమ్ కంపెనీ రూ.9,710లు, అదే చండీఘర్ లో ప్రభుత్వకంపెనీ రూ.7,127లు కోట్ చేసింది. ఈ కంపెనీలన్నీ ఐదేళ్లకాలపరిమితికి స్మార్ట్ మీటర్ల నిర్వహణకు సంబంధించి కోట్ చేశాయి. కానీ మనరాష్ట్రంలో మాత్రం ఒక్కో స్మార్ట్ మీటర్ ధర, నిర్వహణకు కోట్ చేసిన మొత్తం రూ.36,975లు. ఇదంతా గమనించాక రాష్ట్రం ఏమైపోతోంది అనిపిస్తోంది. 5 స్టార్ రేటింగ్ లేని, నాన్ ఐ.ఎస్.ఐ మోటార్ల వల్ల విద్యుత్ వాడకం ఎక్కువవుతోందని గమనించి, 2018లో టీడీపీప్రభుత్వం పాతమోటార్ల స్థానంలో ఐ.ఎస్.ఐ గుర్తింపుఉన్న 5స్టార్ రేటింగ్ మోటార్లను ఉచితంగా రైతులకు అందించింది. దానివల్ల విద్యుత్ ఆదా అయ్యింది. మోటార్లు ఏవి పెట్టినా పర్వాలేదు.. ఈమీటర్లు పెడితే చాలంటే విద్యుత్ ఆదా అవుతుందా? అంతిమంగా స్మార్ట్ మీటర్ల పేరుతో దోచుకుంటున్న రూ.17వేలకోట్ల భారం ప్రజలపైనే వేస్తున్నారు. ఈ ప్రభుత్వం రూ.78వేలకోట్లు డిస్కమ్‌లకు చెల్లించాల్సి ఉంది. ఇప్పటికే నష్టాలదెబ్బకు డిస్కమ్‌లు కుప్పకూలిపోయే పరిస్థితి. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం రూ.10వేలు కోట్ చేసిందని అదానీ సంస్థను తిరస్కరిస్తే, ఏపీప్రభుత్వం మాత్రం తమ అనుమాయుల కంపెనీ అని షిరిడీసాయి ఎలక్ట్రికల్స్ సంస్థకు రూ.36,975లకు అప్పగించింది.

చైతన్యరథం
https://www.telugudesam.org/

## ప్రభుత్వ అస్తవ్యస్త విధానాలు, అసంబద్ధ నిర్ణయాలతో

# ఉద్యోగుల నోట్లో మట్టి



- కేబినెట్ నిర్ణయాలతో 71డిమాండ్లు పరిష్కారమయ్యాయంటున్న బండిశ్రీనివాసరావు, ఆ డిమాండ్లు ఏమిటో చెబితే బాగుంటుంది.
- వైసీపీప్రభుత్వం ఉద్యోగులకు చెల్లించాల్సిన రూ.7 వేలకోట్లను సంవత్సరానికి నాలుగువిడతల చొప్పున 2027 వరకు చెల్లిస్తామంటున్నారు. ఇలా చెప్పడానికి ప్రభుత్వానికి సిగ్గుందా?
- ఉద్యోగుల బకాయిల్ని వచ్చే ప్రభుత్వం చెల్లిస్తుందని చెప్పి తప్పించుకోవడం ఎంతవరకు సరైంది?
- కొత్త ప్రభుత్వం ఉద్యోగులబకాయిలు చెల్లించకపోతే వారి పరిస్థితి ఏమిటి?
- సీ.పీ.ఎస్ రద్దుచేస్తానన్నహామీని నిలబెట్టుకోలేని తన అసమర్థతను అంగీకరిస్తూ జగన్ ముఖ్యమంత్రిపదవికి రాజీనామాచేస్తాడా?
- ఉద్యోగుల జీతాలు, పెన్షన్లకు రూ.70వేలకోట్లు ఖర్చుపెడుతున్నట్టు సాక్షి మీడియా నెగిటివ్‌గా ఎందుకు ప్రచారంచేస్తోంది? రివర్స్ పీఆర్సీపై సాక్షిమీడియా ఎందుకు స్పందించదు?
- ఈ ప్రభుత్వం ఉద్యోగుల్ని ఓటుబ్యాంక్‌గా చూసినంతకాలం వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించదు.
- టీడీపీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రెగ్యులర్, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు సంబంధించి కేబినెట్ కొన్ని నిర్ణయాలు తీసుకున్ననేపథ్యంలో, ఏపీ ఎన్జీవో అధ్యక్షులు బండి శ్రీనివాసరావు 71 డిమాండ్లకు పరిష్కారం లభించిందని చెప్పడం విచిత్రంగా ఉం దని, ముందు ఆ 71 డిమాండ్లుఏమిటో చెప్పాలని టీడీపీ ఎమ్మెల్సీ అశోక్ బాబు కోరారు. మంగళగిరిలోని పార్టీ జాతీయకార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆ వివరాలు క్లుప్తంగా ఆయనమాటల్లోనే మీకోసం...!

"ఉద్యోగులకు సంబంధించి అత్యంతకీలకమైన అంశం సీపీఎస్ రద్దు. దానిపై ఇప్పటికే ఉద్యోగులంతా మూకుమ్మడిగా తాము సీపీఎస్ కు బదులుగా ప్రభుత్వమిచ్చే జీ.పీ.ఎస్ వద్దని, పాత విధానమైన ఓ.పీ.ఎస్సే కావాలన్నారు. ఎన్నికల కు ముందు ఈ ముఖ్యమంత్రి రాష్ట్రంలోని కాంట్రాక్ట్ ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేస్తానన్నారు. కానీ ఇప్పుడు కేబినెట్ సమావేశంలో మాత్రం 2014 జూన్ నాటికి 5 ఏళ్లకాలపరిమితి చేసుకున్నవారిని మాత్రమే రెగ్యులరైజ్ చేస్తున్నట్టు నిర్ణయం తీసుకున్నారు. డీఏ, పీఆర్సీ బకాయిలు పెద్దసమస్యగా మారాయి. ఈ ప్రభుత్వం గతంలో ఉద్యోగులకు రివర్స్ పీ.ఆర్సీ రావడమే పెద్ద మైనస్. ఆరివర్స్ పీ.ఆర్సీలో కూడా 2020 నుంచిమాత్రమే పీ.ఆర్సీ బెనిఫిట్ వచ్చింది. రెసంవత్సరాల పీ.ఆర్సీని రెండున్నర సంవత్సరాలు కుదించారు. దాదాపు 100నెలల డీఏలు రావాల్సి ఉంది. ప్రభుత్వం నుంచిఉద్యోగులకు రావాల్సిన డీఏలు, పీఆర్సీ బకా యిలు దాదాపు రూ.7వేలకోట్లు. ఆ 7వేలకోట్లను సంవత్సరానికి నాలుగువిడత ల్లో 2027వరకు చెల్లిస్తామంటున్నారు. ఇలా చెప్పడానికి ఈప్రభుత్వానికి సిగ్గుం దా? ఈప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిల్ని వచ్చేప్రభుత్వం చెల్లించాలా?

జగన్ ప్రభుత్వం ఉద్యోగులకు పెండింగ్ పెట్టిన డీఏ, పీఆర్సీ బకాయిల్ని రాబోయే ప్రభుత్వం ఎందుకు చెల్లిస్తుంది? కొత్తప్రభుత్వం చెల్లించకపోతే ఉద్యోగులపరిస్థితి ఏమిటి?

ఇదేప్రభుత్వం గతంలో టీడీపీప్రభుత్వం చెల్లించాల్సిన రైతురుణమాఫీ సొమ్ముని కట్టకుండా ఎగ్గొట్టింది. గతప్రభుత్వ బకాయిల్ని తాముఎందుకు చెల్లిస్తామని, అది రాజకీయనిర్ణయమని అడ్డదిడ్డంగా మాట్లాడింది. అదేవిధంగా 2024లో రాబోయే కొత్తప్రభుత్వం ఈ ప్రభుత్వ బకాయిల్ని ఎందుకు చెల్లిస్తుందని ప్రశ్నిస్తున్నాం. ఈ ముఖ్యమంత్రికి ఉద్యోగుల డీఏలు, పీఆర్సీ బకాయిలు చెల్లించకపోతే, వచ్చే ప్రభుత్వం ఎందుకు చెల్లిస్తుందని ప్రశ్నిస్తున్నాం. ఈ ప్రభుత్వ బకాయిల్ని రాబోయే ప్రభుత్వం చెల్లించకపోతే ఉద్యోగులపరిస్థితి ఏమిటి? దీనిపై ఉద్యోగసంఘాలనేత లు ఎందుకు మాట్లాడరు? 2014లో అధికారంలోకి వచ్చిన టీడీపీప్రభుత్వం. అంతకుముందున్న ప్రభుత్వాలు ఉద్యోగులకు బకాయిపెట్టిన రూ.4వేలకోట్లను 2016లో చెల్లించింది. గతంలో టీడీపీప్రభుత్వం ఉద్యోగులకు ఇవ్వాల్సిన దాన్ని పెండింగ్ పెట్టకుండా క్లియర్ చేసింది. వైసీపీప్రభుత్వంలాగా వచ్చేప్రభుత్వాలు చెల్లి స్తాయని చెప్పి తప్పించుకోలేదు.

### సీపీఎస్ రద్దుచేస్తానన్న హామీని నిలబెట్టుకోలేనందుకు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిపదవికి రాజీనామాచేస్తాడా?

సీపీఎస్ రద్దుచేస్తాననిహామీ ఇచ్చిన జగన్మోహన్ రెడ్డి చేతగానితనాన్ని సమర్థి స్తూ సలహాదారుసజ్జల దాని గురించి తెలియక హామీ ఇచ్చారని మాట్లాడాడు. అప్పుడు ప్రభుత్వం ఇస్తామంటున్న జీ.పీ.ఎస్ వల్ల ఉద్యోగులకు ఒరిగేదేం లేదు. ఉద్యోగులు అంగీకరించకుండా ఏక పక్షంగా జీ.పీ.ఎస్ విధానం అమలుచేస్తామని నిర్ణయం ఎలా తీసుకుంటారు? ఇచ్చినహామీలు అమలు చేయక పోతే వెంటనే రాజీనామాచేయాలని గతంలో జగన్ ప్రగల్భాలు పలికాడు. మరిప్పుడు సీపీఎస్ రద్దు చేయలేని తనఅసమర్థతకు బాధ్యతవహిస్తూ ఆయన రాజీనామా చేస్తాడా? కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్ విషయంలో కూడా ప్రభుత్వంఇలానే మాట తప్పింది. 1/3 వంతు కాంట్రాక్ట్ ఉద్యోగులకుమాత్రమే లబ్ధికలిగేలా నిర్ణయం ఎం దుకు తీసుకున్నారో ప్రభుత్వం సమాధానం చెప్పాలి.

ఉద్యోగుల జీతాలు, పెన్షన్లకు రూ.70వేలకోట్లు ఖర్చుపెడుతున్నట్టు చెబుతున్న సాక్షి మీడియా, ఆ అంశాన్ని నెగిటివ్ గా ఎందుకు ప్రచారంచేస్తోంది?

ఏపీలోజీతాలు, పెన్షన్ బిల్లులు ఎక్కువని వైసీపీ కరపత్రిక సాక్షిలో దుష్ప్రచారం చేస్తున్నారు. జీతాలు, పెన్షన్లకు రూ.70వేలకోట్లు ఖర్చుపెడుతున్నట్టు సాక్షి మీడియా చెబుతోంది. డీ.జీ.టీ అమల్లో ఏపీ నెంబర్-1స్థానంలో ఉందని పత్రికల్లో ప్రచారంచేసుకుంటున్నారు కదా! అలానేఉద్యోగుల జీతాలు పెన్షన్లు ఏపీలోనే ఎక్కువని, మాప్రభుత్వం మంచిజీతాలు ఇస్తోందని ఎందుకు ప్రచారంచేయడం లే దు? నెగిటివ్ గా ఎందుకు ప్రచారంచేస్తున్నారు? ఉద్యోగులకుఇచ్చిన రివర్స్ పీ. ఆర్సీ సంగతేమిటి? న్యాయమైన డిమాండ్లకోసం ఉద్యోగులు ఉద్యమంచేస్తే, ఉద్యోగ సం ఘనేతలు వారిపోరాటాన్ని సద్వినియోగంచేసుకోలేకపోయారు.

ఈ ప్రభుత్వం ఉద్యోగుల్ని ఓటుబ్యాంక్‌గా చూసినంత కాలం వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించదు. ఉద్యోగుల్ని దోషులుగా చిత్రీకరించడానికి ప్రయత్ని స్తున్న ప్రభుత్వానికి సాక్షిసహా కొన్నిమీడియాసంస్థలు ఒత్తాసుపలుకుతున్నాయి.

ఉద్యోగుల్ని ఓటుబ్యాంకుగా చూసినంతకాలం ఈప్రభుత్వం వారిన్యాయమైన డిమాండ్లను పరిష్కరించ లేదు. గ్రామసచివాలయాలు, వాలంటీర్ వ్యవస్థను ఎవరు అడిగితే ప్రభుత్వం ఏర్పాటుచేసింది. వారికిచ్చే జీతభత్యాలతో ప్రభుత్వ చెల్లింపులు ఎక్కువైతే, దానిలో ఉద్యోగులకు ఇచ్చే జీతాలు, పెన్షన్లను ఎలా లెక్కి స్తారు? ఉద్యోగుల్ని దోషులగా చూపడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే, కొన్ని మీడియాసంస్థలు ప్రభుత్వానికి ఒత్తాసుపలుకుతున్నాయి. ఇవన్నీ ప్రశ్నిస్తున్న కొందరు ఉద్యోగసంఘం నేతల్ని ప్రభుత్వం కేసులతో వేధిస్తోంది. దానికి ఉదాహరణ ఏపీ గవర్నమెంట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షుడు కే.ఆర్.సూర్యనారా యణ. గతంలో ఇదేసూర్యనారాయణ తెలుగుదేశంప్రభుత్వంపై పోరాడాడని, వైసీ పీ అధికారంలోకి రాగానే ఆయన్ని అక్కునచేర్చుకుంది. ఇప్పుడు ఇదే ప్రభుత్వం ఆయనపాలిట భస్మాసురహస్తంగా మారింది. కమర్షియల్ ట్యాక్సెస్ చెల్లింపుల్లో భారీగా అవకతవకలు జరుగుతున్నాయి. విజయవాడకేంద్రంగా పెద్దమాఫియా నడుస్తోంది. ఆ వ్యవహారాన్ని కట్టడిచేయలేని ప్రభుత్వం సూర్యనారాయణను అడ్డంపెట్టుకొని నాటకాలు ఆడుతోంది. సూర్యనారాయణ నిజంగా ఎక్కడున్నాడో ప్రభుత్వానికి తెలియదా? సూర్యనారాయణ విషయంలోప్రభుత్వం నాటకాలు ఆ డుతోంది. మెహర్ అనే వ్యక్తిని గతంలో గుంటూరుకు బదిలీచేస్తే, ఈప్రభుత్వం మరలా అతన్నివిజయవాడకు ఎందుకు తీసుకొచ్చింది? ఉద్యోగుల్ని వంచించ డానికి ప్రభుత్వం కావాలనే, కొందరు భజనపరుల సాయంతో డ్రామాలు ఆడుతోం ది. రూ.7వేలకోట్ల డీఏ, పీఆర్సీ బకాయిల్లో ఈ ప్రభుత్వం చెల్లించేది ఒక్క వాయిదా సొమ్ముమాత్రమే. తరువాత వచ్చేప్రభుత్వం గతప్రభుత్వం పెట్టిన బకాయిల్ని తాము చెల్లించలేమంటే ఉద్యోగుల పరిస్థితి ఏమిటి? అంతిమంగా ఉద్యోగుల నోట్లో మట్టికొట్టడానికే ఈప్రభుత్వం సిద్ధమైంది.

కేబినెట్లో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను ఏఉద్యోగి హర్షించడంలేదు. ఉద్యోగ సంఘంనేతలే పాలకులకు బాకా ఊదుతున్నారు. ఉద్యోగసంఘం నేతలు తమ బానిససంకెళ్లు తెంచుకొని ఉద్యోగులపక్షాన పోరాడాలి.

ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను ఏఉద్యోగి హర్షించడంలేదు. కేవలం ఉద్యోగసం ఘాలనేతలే పాలకులకు బాకా ఊదుతున్నారు. 12వ పీఆర్సీ కమిషన్ వేస్తే ఉద్యోగులకు ఒరిగేదేమిటి? గతంలో టీడీపీప్రభుత్వం వేసిన11వ పీఆర్సీ కమిషన్ నివేదికను ఇంతవరకు ఈప్రభుత్వం ఎందుకుబయటపెట్టలేదు? తమ భవిష్యత్ అగమ్యగోచరంగా మారిందన్న ఆందోళన ఉద్యోగులందరిలో ఉంది. కానీవారికి సరైన నాయకత్వం లేకపోవడంతో ఏంచేయాలో తెలియనిపరిస్థితిలో ఉన్నారు. ఉద్యోగసంఘాలనేతల్నిభయపెట్టి, ప్రలోభపెట్టి, తాయిలాలతో ఆకర్షించి ప్రభుత్వం నెట్టుకొస్తుందని ఉద్యోగులు ఇప్పటికే గ్రహించారు. సూర్యనారాయణ సంఘం బాగోతాలపై ప్రభుత్వం ఎప్పుడో చర్యలుతీసుకొని ఉండాల్సింది. సంవత్సరం క్రిత మే ప్రభుత్వంస్పందించి ఉంటే వందలకోట్లు దారిమళ్లేవికావు. ఉపాధ్యాయుల బదిలీల్లో కూడా ఈప్రభుత్వం న్యాయంచేయలేకపోతోంది. ఇన్ని అస్తవ్యస్త విధానా లు అనుసరిస్తున్న ప్రభుత్వాన్నిఇప్పుడే చూస్తున్నాం. ఉద్యోగుల్ని నెగటివ్ గా చూపే ప్రయత్నంచేస్తున్న సాక్షిమీడియా ప్రచారంపై ఉద్యోగసంఘంనేతలు నోరు విప్పాలి. ఈ రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయఅవినీతి ఎక్కడాలేదు. తెలుగుదేశం ప్రభుత్వంలో ఉద్యోగులకు వ్యక్తిగతనష్టం ఎప్పుడూ జరగలేదు. 4వేలకోట్ల పీ ఆర్సీ బకాయిలు టీడీపీప్రభుత్వం ఇస్తే, జగన్మోహన్ రెడ్డి రివర్స్ పీఆర్సీ ఇచ్చాడు . ఈ ప్రభుత్వాన్ని ఉద్యోగులు వ్యతిరేకిస్తున్నారు అనడానికి ఇటీవలి ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలే నిదర్శనం. అలానే ప్రభుత్వానికి ఆదాయంవచ్చే శాఖల్లో మాఫియాలు తిష్టవేసి, ఖజానాకు రావాల్సిన ఆదాయాన్ని కాజేస్తున్నాయి. దీని పై కూడా ప్రభుత్వం ఎలాంటిచర్యలు తీసుకోవడంలేదు. ఉద్యోగసంఘం నేతలు ఇప్పటికైనా తమబానిసత్వసంకెళ్లను తెంచుకొని ఉద్యోగులతరుఫున పోరాడాలి." అని అశోక్ బాబు తేల్చిచెప్పారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



## మైనింగ్ అధికారుల రాకతో పారిపోయిన వైసీపీ మట్టి దొంగలు

**ఎమ్మెల్యే కనుసన్నల్లోనే పామర్రులో అక్రమ మైనింగ్**
**వర్ల కుమార్‌రాజా మండిపాటు**

కృష్ణా జిల్లా పమిడిముక్కల మండలం మేడూరు, అగినపర్రు గ్రామాలలో జరుగుతున్న అక్రమ మట్టి తవ్వకాలపై వైసీపీ నాయకులు చెప్పేవన్నీ అబద్ధాలేనని, పామర్రు నియోజక వర్గ వైసీపీ ఎమ్మెల్యే కనుసన్నల్లోనే అక్రమ మైనింగ్ జరుగుతుందనే విషయం మరోసారి బహిర్గతమైందని నియోజకవర్గ టీడీపీనేత వర్ల కుమార్ రాజా ఆగ్రహం వ్యక్తం చేశారు. చెరువు మట్టి తవ్వకాలపై ఇటీవల తాము కలెక్టర్‌కి ఫిర్యాదు చేయడం జరి గిందని అయినా యథేచ్ఛగా తవ్వకాలు జరుగుతున్నాయన్నారు.వైసీపీ ఎమ్మెల్యే కైలా అనిల్ కుమార్ తనకు తాను శద్పీలుడిగా చెప్పుకుంటూ మీడియా ముందు డాంబికాలు పలకడం విడ్డూరంగా ఉందన్నారు. చెరువు తవ్వకాలు సక్రమమేనంటూ మీడియా ముందు బిందులేసిన ఎమ్మెల్యే.. ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్ చదువుతూ అవాకులు, చవాకులు పేలుతున్నారని అన్నారు. మీడియా సమావేశం ముగిసిన గంటల్లోనే తిరిగి తవ్వకాలు చేపట్టిన వైసీపీ నేతలు మైనింగ్ అధికారుల రాకతో పారిపోయా రని అన్నారు. మీడియా ముందు చిత్తు కాగితాలు చూపించి ప్రజలను నమ్మబలికిన మీరు.. ప్రభుత్వానికి చెల్లించాల్సిన రాయల్టీ, GST, NAC, QC, తదితర పన్నులను ఎగ్గొట్టే కార్య క్రమానికి పూనుకోవడం నిజం కాదా? అని ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఒక ట్రాక్టర్ మట్టి రూ.200లకు అమ్మాల్సింది పోయి... రూ.1000 వసూల్ చేస్తూ ప్రజల్ని దోచు కుంటున్నారని అన్నారు. అధికారం చేతిలో ఉందని మీ ఇష్టం వచ్చినట్లు తవ్వకాలు జరిపితే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

## టీడీపీ మినీ మేనిఫేస్టోపై విస్తృత ప్రచారం చేపట్టాలి



**శ్రేణులకు అయితాబత్తుల ఆనందరావు పిలుపు**

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశానుసారం అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం టిడిపి కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు, అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ అయితాబత్తుల ఆనందరావు అధ్యక్షతన నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశానికి పార్లమెంట్ ఇన్‌చార్జ్ గంటి హరీష్ మధుర్, అసెంబ్లీ నియోజకవర్గం పరిశీలకులు పెచ్చెట్టి బాబు, రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, రాష్ట్ర టిడిపి కార్యదర్శి పెచ్చెట్టి చంద్రమౌళి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ ఇటీవల మహానాడు వేదికగా టీడీపీ విడుదల చేసిన మినీ మేనిఫెస్టోను చూసి వైసీపీ నాయకులు భయం పట్టుకుందన్నారు. కాబట్టే మీడియా ముందు అవాకులు చవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వం నాలుగేళ్ల పరిపాలనను ఎండగడుతూ పార్టీ ఆధ్వర్యంలో రూపొందించిన బాదుడే బాదుడు, ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్యమైన స్పందన లభించిందన్నారు. మహానాడులో భవిష్యత్ గ్యారెంటీ అని మహిళలకు పెద్దపీట వేస్తూ ఐదు పథకాలతో మొదటి విడత మేనిఫెస్టో విడుదల చేయడం జరిగిందని ఈ కార్యక్రమాన్ని సైతం ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆనందరావు కోరారు.

రమణబాబు మాట్లాడుతూదజగన్ ప్రభుత్వం ప్రతి సంవత్సరం జాబ్ క్యాలండర్ విడుదల చేస్తానని చెప్పి ఇప్పటివరకు ఒక్క ఉద్యోగం నోటిఫికేషన్ ఇవ్వకుండా నిరుద్యోగుల్ని మోసం చేశారని అన్నారు. యువతకు మద్దతుగా నారా లోకేష్ యువగళం పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన పాదయాత్రకు అపూర్వ స్పందన లభిస్తోందన్నారు.

పెచ్చెట్టిబాబు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు మొదట విడతలో అద్భుతమైన హామీలు ఇచ్చారని, భవిష్యత్తు గ్యారంటీ ఈ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కోరారు. మేనిఫెస్టోలో జీసీలకు రక్షణ చట్టం తీసుకురావడం హర్షించదగ్గ విషయమని, తెలుగుదేశం పార్టీకి ఎల్లప్పుడు జీసీలు తోడుగా ఉంటారని పెచ్చెట్టి చంద్రమౌళి వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ సుభాష్ చంద్రబోస్, మల్లుల పోలయ్యమాజీ ఎమ్మెల్యే చల్లా జగదీశ్వరి, అల్లాడ సోంబాబు, కర్రీ రామస్వామి, దెందులూరి వాసరాజు, మాకిరెడ్డి పూర్ణిమ, బడుగు సత్యనారాయణ, పెచ్చేటి విజయలక్ష్మి, మట్టా మహాలక్ష్మి ప్రభాకర్ రావు, నల్ల స్వామి, కుసుమ సూర్య మోహన్‌రావు, అధికారి జయ వెంకటలక్ష్మి, వేగిరాజు వెంకటరాజు, వలవల శివరావు, గొల్లకోటి చిన్న, బొర్రా ఈశ్వరరావు,ఊతకోట నాగేశ్వరరావు,గుత్తుల నాగేశ్వరరావు, లంకె భీమరాజు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ పాలనలో దళితులపై కొనసాగుతున్న దమనకాండ

**ప్రభుత్వంపై విరుచుకుపడ్డ టీడీపీ అధికార ప్రతినిధి పాతర్ల రమేష్**

జగన్ ఇచ్చిన హామీలు నెరవేర్చటంలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, సిపిఎస్ రద్దు హామీ నీటిమీద రాతగా మిగిలిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ విమర్శించారు. విజయవాడలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికలకు ముందు జగన్ సిపిఎస్ ఉద్యోగులకు ఇచ్చిన హామీని నెరవేర్చటంలో పూర్తిగా వైఫల్యం చెందారని. సిపిఎస్ రద్దు అంటూ మరో నాటకా నికి జగన్ ప్రభుత్వం తెర తీసిందని ఆరోపించారు. వైసిపి పాలనలో దళితులపై దాడులు విపరీతంగా పెరిగాయని ఇటీవల ప్రకాశం జిల్లాలో హనుమాయమ్మను వైసీపీ నేత పట్టపగలే ట్రాక్టర్లతో తొక్కించి చంపటం దుర్మార్గమన్నారు. విశాఖలో డాక్టర్ సుధాకర్ మాస్క్ అడిగితే వేధించి వేధించి పోలీసు లు, ప్రభుత్వం పొట్టనబెట్టుకు న్నారని



అన్నారు. అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని ప్రశ్నించిన వరప్రసాద్ అనే దళిత యువకుడ్ని రాజమహేంద్రవరంలో శిరోమండలం చేశారని, కాకినాడలో దళిత యువకుడు డ్రైవర్ సుబ్రహ్మణ్యంను వైసీపీ ఎమ్మెల్సీ అనంత బాబు చంపి డోర్ డెలివరీ చేసినా కనీసం ప్రభుత్వం స్పందించలేదన్నారు. మాస్క్ పెట్టుకోలే దనే కారణంతో చీరాలకు చెందిన కిరణ్ అనే యువకుడ్ని పోలీసులు కొట్టి చంపినా ప్రభుత్వం కనీసం స్పందించక పోవడం బాధాకరమన్నారు. రాష్ట్రంలో దళితులకు రక్షణ లేదని, దళితుల పరిస్థితి అర్థం వడు తుందని ఆయన తెలిపారు. మనుషుల ప్రాణాలు తీసే రాక్షస జాతికి తండ్రి లా జగన్ వ్యవహరిస్తున్నారని దుయ్య బట్టారు. మనుషుల ప్రాణాలు తీసే రాక్షసులంతా వైసీపీ లోనే ఉన్నారని అన్నారు. హనుమయ్మ హత్య కేసులో నిందితుడైన కొండల రావును తక్షణమే అరెస్ట్ చేయాలని రమేష్ డిమాండ్ చేశారు.

## స్మార్ట్ మీటర్ల ముసుగులో రూ.17 వేల కోట్ల భారీ కుంభకోణం

9 వ పేజీ తరువాయి

ఒక టెండర్ షిరిడీసాయి ఎలక్ట్రికల్స్, మరోటెండర్ ఎస్.టీ.ఆర్ ఎలక్ట్రికల్స్, మరోటెండర్ ట్రినిటీ క్లీన్ టెక్, 4 వ టెండర్ తోషిబా వేశాయి. మొత్తంగా దాదాపు 6కంపెనీలు టెండర్లువేశాయి. ఇప్పుడుమాత్రం అదానీసంస్థ, షిరిడీసాయి ఎలక్ట్రికల్స్ సంస్థలే గుత్తాధిపత్యం చేస్తున్నాయి. స్మార్ట్ మీటర్ల కాంట్రాక్ట్‌తోపాటు, ట్రాన్స్ ఫార్మర్ల కాంట్రాక్ట్ కూడా దక్కించుకున్న షిరిడీసాయి ఎలక్ట్రికల్స్ సంస్థ ఎంపీ అవినాశ్‌రెడ్డిదే. ఈ కుంభకోణంద్వారా కొట్టేసినసొమ్మును బాబాయ్ హత్యకేసునుంచి బయటపడటానికి ధారాళంగా ఖర్చుపెడుతున్నారని చెప్పుకుంటున్నారు.

### ప్రజలు ఇప్పటికైనా మేల్కోకపోతే ఇంకా నష్టపోతారు

షిరిడీసాయిసంస్థకు దోచిపెట్టే సొమ్మంతా ప్రజలదే. ఉదాహరణకు ఒక వినియోగదారుడుకి వచ్చిన బిల్లుచూస్తే, ఆయన వినియోగించిన విద్యుత్ 63యూనిట్లు అయితే, దానికి వచ్చిన బిల్లు రూ.807లు. బిల్లు వివరాల్లోకి వెళితే ఎనర్జీ ఛార్జీలు రూ.369లు, ఫిక్స్‌డ్ ఛార్జీ రూ.150లు, కస్టమర్ ఛార్జీ రూ.40లు, ఎలక్ట్రికల్ డ్యూటీ రూ.63లు, ఎఫ్.పీ.పీ.సీ.ఏ ఛార్జ్ రూ.27లు, సర్ ఛార్జ్ రూ. 150లు, ట్రూఅప్ ఛార్జీ రూ.7లు. మొత్తం రూ.807లు. 63 యూనిట్ల విద్యుత్ వాడితే 807 రూపాయలా? ఒక్కో యూనిట్ ధర రూ.13లు. ఇప్పటికే ఈప్రభుత్వం 8సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచింది. ఇప్పుడు ఈ 17వేలకోట్ల భారం కూడా అంతిమంగా ప్రజలపైనే పడనుంది. ప్రజలు ఇప్పటికైనా మేల్కోకపోతే ఇంకాఇంకా నష్టపోతారు.

### స్మార్ట్ మీటర్ల టెండర్లను ఏపీప్రభుత్వం వెంటనే రద్దుచేయాలి

వ్యవసాయ మీటర్లపై కేంద్రప్రభుత్వం ఒక్కో మీటర్‌కు రూ.900లు, గృహాల్లోని మీటర్‌పై రూ.600ల సబ్సిడీ ఇస్తోంది. ఒక మీటర్‌కు కేంద్రప్రభుత్వం రూ.900లు సబ్సిడీ ఇస్తుంటే ఏపీప్రభుత్వం రూ. 36,975లుగా ధర నిర్ణయిస్తే ప్రజలకు ఎంతనష్టమో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇంతభారీగా ధరలు నిర్ణయించి, షిరిడీసాయిసంస్థకు వేలకోట్లు కట్టబెట్టాల్సిన అవసరం ఈ ప్రభుత్వానికి ఏమొచ్చిందని ప్రశ్నిస్తున్నాం. దేశంలోనే పెద్దరాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం రూ.10వేలు కోట్ చేసిందని ఆదానీ సంస్థను తిరస్కరిస్తే, ఏపీ ప్రభుత్వం రూ.36,975లకు కట్టబెట్టడమేంటి? ఇంతభారీ ధర దేశంలో ఎక్కడైనా ఉందా అని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాం. తిరుపతి సీఎండీ తన సిబ్బందితో షిరిడీసాయి ఎలక్ట్రికల్స్ సంస్థకార్యాలయంలో ఏంచేశారు. ఎందుకు సమావేశమయ్యారు? ట్రాన్స్ ఫార్మర్స్ సప్లై చేయకపోయినా, షిరిడీసాయిసంస్థకు వేసిన పెనాల్టీ రూ.500కోట్లను ఎందుకు మాఫీచేశారు? మిగతా కంపెనీల పెనాల్టీలు ఎందుకు రద్దుచేయలేదు? ట్రాన్స్ ఫార్మర్ల నిర్వహణ టీడీపీప్రభుత్వం 6 కంపెనీలకుఇస్తే, ఈ ప్రభుత్వం ఒక్క షిరిడీసాయిసంస్థకే ఎందుకు ఇచ్చింది? ట్రాన్స్ ఫార్మర్ల ధరలు భారీగాపెంచి మరీ షిరిడీసాయిసంస్థకు టెండర్లు ఎందుకు కట్టబెట్టారు? ఏపీలో ఒక్కో మీటర్ నిర్వహణ, ధరను రూ.37వేలుగా ఎందుకు నిర్ణయించారు? ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానం చెప్పమనండి. అప్పుడు ఎవరిది తప్పో తేలుతుంది. వ్యవసాయ, గృహావసరాలకు సంబంధించిన స్మార్ట్ మీటర్ల టెండర్లను ఏపీప్రభుత్వం వెంటనే రద్దుచేయాలని డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్రంలో ఇంతజరుగుతుంటే కేంద్రప్రభుత్వం ఏంచేస్తోంది? తక్షణమే కేంద్రం ఈ కుంభకోణంపై సీబీఐ విచారణ జరిపించాలి. పీ.ఎఫ్.సీ (పవర్ ఫైనాన్స్ కార్పోరేషన్) కూడా జోక్యంచేసుకోవాలి. కేంద్రం స్పందించకుంటే దీనిపై న్యాయస్థానాల్ని ఆశ్రయించి సీబీఐ విచారణ జరిగేలా చూస్తాం.

చైతన్యరథం

https://www.telugudesam.org/



> అకాల వర్షాల కారణంగా అన్నదాత పూర్తిగా నష్టపోయి విలవిలాడుతుంటే ప్రభుత్వం కనీసం పట్టించుకోకపోవడం దారుణం, ప్రశ్నించిన వాలపై దాడులు చేయడంలో చూపించే శ్రద్ధ రైతన్నలను ఆదుకోవడంలో చూపిస్తే బాగుంటుంది.
>
> - కిమిడి కళా వెంకటరావు, మాజీ మంత్రి

# బీసీలకు రక్షణ చట్టం : నేట్లపల్లి శివరామ్

- చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన జిల్లా బీసీ నేతలు
- నాడు నేడు ఎప్పుడు తెదేపాతోనే బీసీలు
- తెలుగు యువత జిల్లా అధికార ప్రతినిధి, యాదవ సంఘం రాష్ట్ర కార్యదర్శి నేట్లపల్లి శివరామ్




నాడు అన్న ఎన్టీఆర్ బడుగుబాలహీన వర్గాలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించి దేశ చరిత్రలోనే నిలిచిపోయారని. నేడు చంద్రన్న బడుగుబాలహీన వర్గాలకు రక్షణచట్టం ప్రకటించి కలియుగంలో నిలిచిపోయారని యాదవ సంఘం రాష్ట్ర కార్యదర్శి నేట్లపల్లి శివరామ్ కొనియాడారు. ఎరముక్కపల్లి టీడిపి జిల్లా కార్యాలయంలో టీడిపి బీసీ నేతలతో కలిసి ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీల దన మాన ప్రాణాలకు రక్షణగా చట్టం తెస్తామని మహానాడు వేదికగా తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మ్యానిపేస్టులో ప్రకటించడం స్వాగతిస్తున్నామని అలాగే జిల్లాలోని బీసీల పక్షాన ఆయనకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. తెదేపా పుట్టుక బడుగు బలహీన వర్గాల ప్రయోజన కోసమేనని అందుకే నాడు నేడు ఎప్పుడు బీసీలు తెదేపా జండా మోస్తారని పేర్కొన్నారు. అలాగే మన యువ నాయకుడు నారా లోకేష్ గారు చేపట్టిన యువగళం పాదయాత్రకు జిల్లాలో పెద్దఎత్తున బడుగుబలహీన వర్గాలవారు మద్దతుగా వచ్చి స్వాగతం పలుకుతున్నారని తెదేపా ప్రభుత్వం అధికారం లోకి రాగానే జిల్లాలోని బీసీలకు ఆర్థి కంగా, రాజకీయంగా, సామాజి కంగా బలోపేతం చేస్తామని యువనాయ కుడు లోకేష్ చెప్పడం పట్ల జిల్లాలోని బీసీలు హర్షం వ్యక్తం చేస్తున్నారని కొనియాడారు. ఈ పత్రిక సమావేశంలో తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి వికాస్ హరికృష్ణ, మైనారిటీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ జిలాని భాష, పద్మ శాలి సాధికారిక సమితి రాష్ట్ర సభ్యులు మాసాపేట కోదండ రామ్, తెదేపా జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి బుర్రి రెడ్డెయ్య యాదవ్,బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి నబికోట్ శ్రీనివాసులు,దాసరి సాధికారిక సమితి జిల్లా అధ్యక్షులు గోవింద్ సుబ్బయ్య, రామకృష్ణ నాయుడు, చీమకుర్తి రమేష్ బాబు,22 డివిజన్ ఇంచార్జి భరత్,46 డివిజన్ ఇంచార్జి పి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆగని అధికార పార్టీ హింసాత్మక దాడులు



కొండేపి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ దళిత నాయకుడు సుధాకర్ భార్యను హత మార్చిన వైసీపి పార్టీ నాయకుల యొక్క రాక్షస తీరు పట్ల విజయవాడ పార్లమెంటు సభ్యులు శ్రీ కేశినేని శ్రీనివాస్ (నాని)గారి ఆదేశాల మేరకూ అలాగే రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీ ఎంఎస్ రాజు పిలుపు మేరకూ నిరసన తెలియజేస్తూ,. తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రం వద్ద ఉన్న డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి వినతిపత్రం సమర్పించి నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు విశ్రందానియేలు మాట్లాడుతూ రాష్ట్రం లో దళితుల ఓట్లతో గద్దెనెక్కిన జగన్మోహన్ రెడ్డి నేడు ఆ దళతులనే మట్టిలో కలిపేస్తున్నాడు, అంబేద్కర్ గారి పేరు వినపడకుండా.అంబేద్కర్ బిడ్డలు ఆంధ్రప్రదేశ్ లో బ్రతికే దారి లేకుండా చేయడమే లక్ష్యంగా జగన్మోహన్ రెడ్డి పాలన సాగుతోందని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎర్రా రామారావు మాట్లాడుతూ దళితులు కుటుంబాలను అడ్డుపెట్టుకుని రాజశేఖరరెడ్డి కుటుంబం రాజకీయం గా అంచనాలకు అందనంత ఎత్తుకు ఎదిగి నేడు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఆ దళిత కుటుంబాలనే ఊచకోత కోస్తున్నారని అన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు మాధవ మాట్లాడుతూ నేడు రాష్ట్రం లో దళిత కుటుంబాలలో ఆడవారిలో చిన్నా,పెద్ద,తేడా లేకుండా హత్యచారాలకు,గురౌతున్నారని,ప్రభుత్వం లో లోటుపాట్లని ఎత్తి చూపేవారిని రోడ్లు పైనే హింసించి చంపుతున్నారని,రాష్ట్రం లో అంబేద్కర్ రాజ్యాంగానికి తూట్లు పొడిచి రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు పరస్తూ దళిత వర్గాల వారి కుటుంబాలను దమనకాండకు గురి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో పశ్చిమ నియోజకవర్గం ఎస్సీ సెల్ కార్యదర్శి బడుగు వెంకన్న,కోధి.రామ్మూర్తి,పుట్లగోపాలం,వినుకొండ యేసోబు,చింతల వెంకటయ్య అరవపెరుమాళ్, మహిళానాయకురాలు, లంకాబుజ్జి. ఈ కార్యక్రమం లో పాల్గొన్న తెలుగు యువత నాయకులు షేక్ ఫయాజ్,అధికార ప్రతినిధి, తమ్మినశేఖర్, సందక వెంకట్రావు, రాంపిళ్ళ సూరిబాబు,చిట్టూరి పవన్ కుమార్,కొండబోతు శ్రీనివాసరావు,తమ్మిన జగదీష్,తమ్మిన నరేష్,సాల్మన్ రాజ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి : గంటా శ్రీనివాసరావు





తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేసి వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేయాలని మాజీ మంత్రి విశాఖ ఉత్తర నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు శ్రీ గంటా శ్రీనివాసరావు కోరారు. విశాఖ ఉత్తర నియోజకవర్గ నాయకులు మరియు కార్యకర్తలు తో భవిష్యత్తుకు గ్యారంటీ నియోజకవర్గ చర్చా వేదిక కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా గౌరవ శాసనసభ్యులు మాట్లాడుతూ ఇటీవల జాతీయ పార్టీ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబునాయుడు రిలీజ్ చేసిన మేనిఫెస్టో గూర్చి చర్చించుకోవడానికి ఈ సమావేశం ఏర్పాటు చేయడమైనదని అన్నారు. ఈ మేనిఫెస్టో కేవలం ట్రైలర్ మేనిఫెస్టో అని మెయిన్ మేనిఫెస్టో త్వరలో రాబోతున్నదని అన్నారు. ఈ ట్రైలర్ మేనిఫెస్టోకే జగన్‌కి చెమటలు పడుతున్నాయని మెయిన్ మేనిఫెస్టో కి మరేం అవుతుందో చూస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శ్రీ దువ్వారపు రామారావు, నియోజకవర్గ ఇన్చార్జి శ్రీ విజయ బాబు , నియోజకవర్గ పరిశీలకులు రాజాన రమేష్, రాష్ట్ర తెలుగు మహిళ అధికార ప్రతినిధి ఈతలపాకు సుజాత, రాష్ట్ర పార్టీ తెలుగు యువత కార్యదర్శి కుట్టా కార్తీక్, పార్లమెంటరీ పార్టీ అధికార ప్రతినిధి సనపల వరప్రసాద్, సెక్రటరీ వై వి వి ఆదినారాయణ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ లు జగదీష్, కోయిలాడ వెంకటేష్, బర్ల బాలకృష్ణ వాసుపల్లి రాజు, పార్లమెంటరీ తెలుగు యువత కార్యదర్శి ధనాజీ గౌడ్, పార్లమెంటరీ తెలుగు మహిళా అధికార ప్రతినిధి ప్రమీలరావు, కార్యదర్శి లు లక్ష్మీ లావణ్య సౌజన్య నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు తోట శ్రీదేవి, నియోజవర్గ బీసీ సెల్ ప్రెసిడెంట్ కోలా రామారావు, ఎస్సీ సెల్ గంట్యాడ ఆదినారాయణ, 14వ వార్డు ప్రెసిడెంట్ గొప్ప ధర్మారావు 24వ వార్డు సెక్రటరీ రమణ 25వ వార్డు ప్రెసిడెంట్ నమ్మి రవికుమార్, 26 వ వార్డు ప్రెసిడెంట్ ముక్కా కిషోర్, 42వ వార్డు ప్రెసిడెంట్ రమణారావు, సెక్రటరీ ముక్కి రామకృష్ణ 43 వ వార్డు ప్రెసిడెంట్ మోహన్ 44వ వార్డు ప్రెసిడెంట్ కాళ్ళ గౌరీ శంకర్ నాయుడు, 45 వార్డ్ ప్రెసిడెంట్ భరణికాన రాజు సెక్రటరీ నరేంద్ర, 46 వార్డు ప్రెసిడెంట్ పుక్కళ్ళ పైడికొండ, ఐ టీ డి పి జోష్, 47 వార్డ్ ప్రెసిడెంట్ చెంగల్ శ్రీను ఏడుకొండలు మూకరాజు, 48 వ వార్డు ప్రెసిడెంట్ గొర్లె అప్పారావు, ఐ టి డి పి సాయి దినేష్, 50వ వార్డు సెక్రెటరీ మన్యపురి శ్రీనివాసరావు, 51వ వార్డు సెక్రటరీ మధు, 54వ వార్డు సెక్రటరీ శేఖర్, 55వ వార్డు ప్రెసిడెంట్ వీరబాబు, దేవి, నియోజకవర్గ క్లస్టర్ ఇన్చార్జి లు, యూనిట్ ఇన్చార్జిలు బూత్ ఇన్చార్జి లు, నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# కరెంటు ఛార్జీలపై వైసీపీ నాయకులు సమాధానం చెప్పాలి

## శాసనసభ్యులు గద్దె రామ్మోహన్

జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత ఆంధ్రరాష్ట్రంలో ఎన్నడూలేని విధంగా కరెంటు ఛార్జీలను 7 సార్లు పెంచారని, ప్రస్తుతం మరోసారి కరెంట్ బిల్లులను విపరీతంగా పెంచడం జరిగిందని, ఈ కరెంట్ ఛార్జీల పెంపుపై వైసీపీ నాయకులు ప్రజలకు సమాధానం చెప్పాలని టీడీపీ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ డిమాండ్ చేశారు. బుధవారం ఉదయం 12వ డివిజన్ అయ్యప్పనగర్ లాల్ బహదూర్ శాస్త్రి రోడ్లో ఆయన పర్యటించి స్థానికుల నుంచి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం రజక కుటుంబానికి చెందిన ఐ. వెంకట రమణకు స్వయం ఉపాధి నిమిత్తం రూ.25 వేలు విలువ చేసే ఇస్త్రీ బండిని తన సొంత నిధులతో కొనుగోలు చేసి ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ... భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత అనేక మంది ముఖ్యమంత్రులుగా వ్యవహరించారని, ఆయా ముఖ్యమంత్రుల 5 సంవత్సరాల పాలనలో ఒక్కసారి కరెంట్ ఛార్జీలు పెంచితేనే... ప్రజలకు సమాధనం చెప్పుకోలేని స్థితిలో సిగ్గుపడేవారని అన్నారు. కాని ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వంలో నాలుగేళ్లలో 7 సార్లు అనేక రకాల పేర్లు చెప్పి కరెంట్ చార్జీలను పెంచారని, ప్రజలు, ప్రతిపక్షాలు ఈ అంశంపై ప్రశ్నించినా దున్నపోతుపై వానపడిన చందంగా వైసీపీ ప్రభుత్వ తీరుందని మండిపడ్డారు. 2014కు ముందు కరెంట్ కొరతతో ఉన్న రాష్ట్రాన్ని చంద్రబాబు అధికారంలోకి వచ్చాక ఆయన ముందుచూపు, ఆలోచన విధానాలతో కరెంట్ కొరతను తగ్గించడమే కాకుండా 5 సంవత్సరాల పాలనలో ఒక్కసారి కూడా విద్యుత్ ఛార్జీలు పెంచకుండా 24 గంటలు విద్యుత్ అందించారన్నారు. కరెంట్ ప్రొడెక్షన్ చార్జీలు రూ.18 రూపాయల నుంచి రూ. 3కు పడిపోయిందని. సోలార్ విద్యుత్ మ్యానిపెక్సింగ్ చార్జీలు రూ.27లు ఉండేవి, అటువంటిది టెక్నాలజీ పెరగడం, రాష్ట్రంలో మిగులు విద్యుత్ ఉండటంతో రూ.7లకు పడిపోవడాన్ని దృష్టిలో ఉంచుకునే చంద్రబాబు విద్యుత్ చార్జీలు తగ్గుతాయే గాని పెరగవని చెప్పారన్నారు. రాష్ట్రంలో విద్యుత్ కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని, ఆ వంకతో ప్రవేటు సంస్థలను నుంచి విద్యుత్ కొనుగోలు చేస్తున్నారని, ఆ సంస్థలు కూడా జగన్, ఆయన బంధువుల కంపెనీలేనని అందువల్లే రూ.10కి కొనాల్సిన విద్యుత్ రూ.20కు కొని ఆభారాన్ని రాష్ట్ర ప్రజలపై మోపుతున్నారన్నారు. తద్వారా ప్రజల సొమ్మును జగన్ కుటుంబ సభ్యులు వందలాది కోట్లు దోచుకుంటున్నారన్నారు.



ప్రభుత్వం పెంచుతున్న కరెంట్ చార్జీలపై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు కరెంట్ బిల్లులు కట్టకుండా ఉద్యమం చేద్దామంటే ఒక్క నెల కట్టకపోతే ఫీజులు పీకేస్తున్నారన్నారు. కరెంట్ నిత్యావసర వస్తువుల్లో ప్రథమ స్థానంలో ఉందని. అందువల్లే ప్రజలు కూడా ఆభారాన్ని దిగమింగుకుని, ఎప్పుడు ఎన్నికలు వస్తాయా ఈ ధృతరాష్ట్ర పాలనను తరిమికొడదామా అని ఎదురుచూస్తున్నారన్నారు. జగన్ సొంత పత్రికను వాలెంటీర్లకు పంపుతున్నారని, దానికి ప్రజలు పన్నుల రూపంలో కట్టే డబ్బులను సాక్షి పత్రిక ద్వారా దోచుకుంటున్నారని, ప్రజల సొమ్ము దోచుకునేందుకు జగన్మోహన్ రెడ్డి ఏమాత్రం సిగ్గుపడటం లేదన్నారు. పెంచిన కరెంట్ చార్జీలే రానున్న రోజుల్లో జగన్ ప్రభుత్వానికి పెద్ద షాక్ ఇవ్వబోతున్నాయని, కరెంట్ చార్జీలు పెంచడం వైసీపీ వారికి సహేతుకమేనా? అని గద్దె ప్రశ్నించారు. ప్రతి చిన్నదానిపైన జగన్ బొమ్మను వేసుకుంటున్నట్లుగానే కరెంట్ చార్జీలపై కూడా జగన్ బొమ్మవేసుకోవాలని సూచించారు. కార్పొరేటర్ పొట్లూరి సాయిబాబు మాట్లాడుతూ... 12వ డివిజన్లో అనేక మంది రజక సోదరులు ఉన్నారని, వారందరికీ జగన్ ప్రభుత్వంలో ఉపాధి మార్గాలు కరువైందన్నారు. గత ప్రభుత్వంలో బి.సి కులాలకు ఆదరణ పథకం ద్వారా ఆదుకుంటే జగన్ ఆ పథకాలను నిర్వీర్యం చేశారని, కార్పొరేషన్ లోన్లు రద్దు చేశారన్నారు. రానున్న రోజుల్లో స్మార్ట్ మీటర్లు పెట్టి మరోసారి ప్రజలను దోచుకునేందుకు జగన్ ప్రభుత్వం చూస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ అధ్యక్షులు శాయన సత్యనారాయణ, కామినేని రవి, మాదాల చిన్నతల్లి, నడకుదిటి సూర్యనారాయణ, కొండవీటి లక్ష్మీ ప్రసాద్, కోడే సాంబశివరావు, కోగంటి రాంబాబు, మండవ రాంబాబు, వి.వి.రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి - ఇదేం ఖర్మ మన గురజాలకి

## దాచేపల్లి టౌన్, 13వ వార్డులో పర్యటించిన యరపతినేని శ్రీనివాసరావు

నాలుగేళ్ల వైసీపీ ప్రభుత్వ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, నిత్యం అరాచకంతో ప్రజా వ్యతిరేక పరిపాలన సాగిస్తున్న పాలనను అంతమొందించేందుకు, బాధితులకు భరోసా కల్పిస్తూ రూపొందించిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని గురజాల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే యరపతనేని శ్రీనివాసరావు అన్నారు. "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమంలో భాగంగా దాచేపల్లి టౌన్, 13వ వార్డులో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పర్యటించారు. ఇంటింటికి వెళ్లి వారి సమస్యలను, అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత వైసీపీ ప్రభుత్వ పనితీరును, వారి వైఫల్యాలను ప్రజలకు వివరించి, వారి వద్ద నుండి అభిప్రాయ సేకరణ చేపట్టారు. వైసీపీ నాయకుల ఆగడాలకు గురజాల నియోజకవర్గంలో 9 మంది తెలుగుదేశం పార్టీ నాయకులను బలైయ్యారని, అన్నెం పుణ్యం ఎరుగని ఎనిమిది మంది చిన్నారులు వైసీపీ నాయకుల అక్రమ క్వారీ గుంతలో పడి చనిపోవడం బాధాకరమన్నారు. బీసీ,ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలపై రోజు రోజుకు దాడులు పెరిగిపోతున్నాయని, మహిళలపై అత్యాచారం చెయ్యడం, 80 సంవత్సరాల వృద్ధ దంపతులపై "అటెంప్ట్ టు మర్డర్" కేసులు పెట్టడం, 9వ తరగతి విద్యార్థిపై అక్రమ కేసులు పెట్టడం, టీడీపి సానుభూతిపరుల ఆస్తులను ధ్వంసం చెయ్యడం, టీడిపి కార్యకర్త ఇంటికి నిప్పంటించి వారి కుటుంబాన్ని సజీవ దహనం చెయ్యాలని చూడటం, "అల్లాహ్ అల్లాహ్" అంటున్నా ముస్లిం సోదరుడ్ని నేషనల్ హైవేపై



కొట్టడం, బ్యానర్లు చింపారనే నెపంతో ముక్కు పచ్చలారని చిన్నారులను రోజంతా పోలీస్ స్టేషన్లో కూర్చోబెట్టడం, వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత వడ్డెర కార్మికులను యజమానులు చేస్తామని నమ్మబలికి పొట్టకూటి కోసం కూలి పనులు చేసుకుంటున్న వడ్డెర కార్మికులు కూలి డబ్బులు అడిగారని కత్తులతో విచక్షణారహితంగా పొడిచి కడుపులోని ప్రేగులను బయటకు లాగి పైశాచికంగా ప్రవర్తించడం, 40 మంది కాళ్ళు, చేతులు విరగొట్టి వారిని గ్రామంలో ఉండకుండా బయట గ్రామాల్లో ఉండేట్లు చేసి వారి పంట పొలాలను బీడులుగా ఉంచడం, గురజాల నియోజకవర్గంలో ఇలాంటి అనేక సమస్యలపై ఇదేం ఖర్మ మన గురజాలకు కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో దాచేపల్లి టౌన్, 13వ వార్డులోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ, మండల, గ్రామ, టౌన్ స్థాయిల్లో వివిధ హెూదాల్లోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# నారా లోకేష్ సహకారంతో బసవ నరసింహారావుకు ఐస్ క్రీమ్ బండి అందజేత

మంగళగిరి పట్టణం 31వ వార్డుకు చెందిన బసవ నరసింహారావు పట్టణంలో గత 35 సంవత్సరాల నుండి ఐస్ క్రీమ్ బండిపై చిరువ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. తన బండి పూర్తిగా పాడైపోవడంతో తనకు ఐస్ క్రీమ్ బండిని అందజేయాలని నారా లోకేష్‌కి ఇటీవల అర్జీ రూపంలో విన్నవించుకున్నారు. బసవ నరసింహారావుకు ప్రత్యేకంగా తయారుచేయించిన ఐస్ క్రీమ్ బండిని లోకేష్ టీడీపీ నేతల ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, వార్డు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షేక్ కరీముల్లా, బొలమాల శ్రీనివాసరావు, గుంటూరు పార్లమెంట్ మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ ఖాదర్ వలీ,నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ ఇబ్రహీం, పట్టణ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మల్లెల నాగయ్య, షేక్ ఇంతియాజ్, ఎండీ ఆరిఫ్, షేక్ షహేన్ షా,దండాబత్తుల నాని, షేక్ నాగుల్, షేక్ నాగూర్ (బచ్చ భాయ్ ), సదాశివరావు తదితరులు ఉన్నారు.



చైతన్యరథం

# ముస్లిం మైనార్టీ అభివృద్ధి, సంక్షేమం టిడిపితోనే సాధ్యం

- జగన్ రెడ్డి ముస్లింలకు చేసిన మోసానికి గుణపాఠం చెప్పే సమయం ఆసన్నమైంది
- చంద్రబాబు నాయుడుని సీఎం చేసేందుకు ముస్లింలంతా కృషి చేయాలి



నాలుగేళ్ల వైసీపీ పాలనలో ముస్లింలకు జరిగిన అన్యాయాలు, అవమానాలు గత ఏ ప్రభుత్వంలో జరగలేదని, ముస్లిం మైనార్టీల అభివృద్ధి, సంక్షేమం టీడీపీ తోనే సాధ్యమని టీడీపీ ముస్లిం మైనార్టీ నేతలన్నారు. మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు జనాబ్ ముస్తాక్ అహ్మద్ అధ్యక్షత మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో టీడీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ కమిటీ సాధారణ సమావేశం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో ముస్లిం మైనార్టీలు తెలుగుదేశం పార్టీ మ్యానిఫెస్టోను తెలుగుదేశం పార్టీ వాగ్దాలను ముస్లిం సమాజంలోకి విస్తృ తంగా ప్రచారం చేయటమే లక్ష్యం గా ఈ సమావేశం నిర్వహిం చారు. ఈ సంధర్భంగా టీడీపీ నేతలు మాట్లాడుతూ టీడీపీ హయాంలో ముస్లింలకు జరిగిన లబ్ధి, వైసీపీ పాలనలో ముస్లింలకు జరిగిన అన్యాయాన్ని ప్రజలకు వివరించాలన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముస్లింలకు రావాల్సిన పథకాలను రద్దు చేసి ముస్లింలకు ద్రోహం చేశారని అన్నారు. రాజమండ్రి మహానాడులో నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మ్యానిఫెస్టో ముస్లిం సమాజానికి ఎంతో ఉపయోగంగా ఉందని. దాన్ని ప్రతి ఒక్క ముస్లిం కుటుంబానికివివరించాలన్నారు. టిడిపిని బలోపేతం చేసే ప్రక్రియలో గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు మైనార్టీ సెల్ ని పటిష్టం చేయాలని నిర్ణయించారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు ముస్లిం మైనార్టీ సెల్ ఒక ఛాలెంజ్‌గా పని చేయాలని అన్నారు. వైసీపీ ప్రభుత్వాన్ని ఓడించటం ద్వారానే ముస్లిం సమాజానికి ఉపయోగమని సమావేశం లో నేతలు అభిప్రాయపడ్డారు. 26 జిల్లాల్లో ముస్లిం సదస్సులు పెద్ద ఎత్తున నిర్వహించాలని తర్వాత ముస్లింలు అధికంగా ఉన్న శాసనసభ నియోజక వర్గాల్లో సదస్సులు నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు. అలాగే ముస్లింలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రధాన ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందు పర్చాలని నిర్ణయించారు. ఈ సమావేశానికి శాసన మండలి మాజీ చైర్మన్ అహ్మ ద్ షరీఫ్ ముఖ్య అతిథిగా హాజరై టీడీపీ అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకతను వివరించారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే అత్తర్ చాంద్ బాషా, టీడీపీ ప్రధాన కార్యదర్శి మహ్మద్ నసీర్, జాతీయ అధికార ప్రతినిధి నసీర్ అహ్మ ద్, రాష్ట్ర అధికార ప్రతినిధులు నాగూల్ మీరా, సయ్యద్, రఫీ, ఆర్గనై జింగ్ సెక్రటరీ, పర్విన్ తాజ్, రాష్ట్ర కార్యదర్శి షేక్ ఫిరోజ్, హజ్ కమిటీ మాజీ చైర్మన్ మోమిన్ అహ్మద్ హుస్సేన్, మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఫతావుల్లా, రాష్ట్ర జేసీ సాధికార కమిటీ కన్వీనర్ సుభాన్, టీడీపీ కార్యాలయ ఆహ్వాన కమిటీ సభ్యు లు షేక్ హాసన్ బాషా తదితర రాష్ట్ర నాయకులు పాల్గొని ప్రసంగించటం జరిగింది.

# పట్టేన్నపాలెం బ్రిడ్జి నిర్మించాలని టిడిపి నేతల జలదీక్ష



జంగారెడ్డిగూడెం మండలం పట్టేన్నపాలెం వద్ద ఉన్న జల్లేరు వాగుపై అసంపూర్తిగా నిర్మించిన బ్రిడ్జిని వెంటనే పూర్తిస్థాయిలో నిర్మించాలని టీడీపీ నేతలు బోరగం శ్రీనివాసులు, డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు లు టిడిపి నేతలతో కలిసి జల్లేరు వాగు వద్ద జలదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా పోలవరం నియోజకవర్గ ఇంచార్జ్ బోరగం శ్రీనివాస్ మాట్లాడుతూ ఏజెన్సీలో కొలువైఉన్న గుబ్బల మంగమ్మ తల్లి ఆలయానికి వెళ్లే దారిలో పాటు పోలవరం ముంపు ప్రాంతాలైన వేలేరుపాడు కుక్కునూరు మండలాల ప్రజలకు ఇది ప్రధాన రహదారు అని ఈ బ్రిడ్జిని వెంటనే నిర్మాణం చెయ్యాలని ఇది ఐటీడీఏ పరిధిలో నిధులు కూడా ఉన్నాయని అన్నారు. రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు మాట్లాడుతూ ఈ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ఇప్పటికి 3 సార్లు స్పందన, 3 సార్లు జగన్ననకు చెబుతాం 1902 కార్యక్రమానికి ఫిర్యాదు చేశామని ఎప్పుడూ చూసినా ఒకటే సమాధానం టెండర్ ఓపెన్లో ఉంది ఎవరైనా కాంట్రాక్టర్లు ముందుకు వస్తే పూర్తి చేస్తాం అని అంటున్నారు బ్రిడ్జి నిర్మాణం కోసం 4 కోట్లు, డైవర్షన్ రోడ్డు కోసం మరో 40 లక్షలు నిధులు ఉన్నాయని కావున గుత్తేదారులు రాకపోతే ప్రభుత్వమే సత్వర నిర్మాణ పనులు చేపట్టాలని రానున్నది వర్షాకాలం అని వెంటనే పనులు చేపట్టకపోతే ఈ ప్రాంత ప్రజలతో కలిసి పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీసెల్ రాష్ట్ర కార్యదర్శి చిట్టిబోయిన రామలింగేశ్వర రావు, జంగారెడ్డిగూడెం మండల ఎస్సిసెల్ అధ్యక్షుడు గొల్లమండల్ శ్రీనివాస్, అధికార ప్రతినిధి తాళ్లూరి వెంకటేశ్వరరావు, మర్రి రమేష్ పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ



సత్తెనపల్లి నియోజకవర్గం పాకాలపాడు తెలుగుయువత ఆధ్వర్యంలో జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కన్నా లక్ష్మీనారాయణ, సత్తెనపల్లి నియోజకవర్గ టిడిపి నాయకులు మన్నెం శివ నాగమల్లేశ్వరరావులు ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించి కాసేపు మ్యాచ్‌లను తిలకించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ యెల్లినేడి రామస్వామి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు కొనికినేని సత్యనారాయణ, మక్కపాటి రామచంద్రరావు, కొటారు శ్రీనివాసరావు, సత్తెనపల్లి టౌన్ పార్టీ అధ్యక్షుడు కటకం రామకృష్ణ, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి వక్కంటి అజయ్ కుమార్, సీనియర్ నాయకులుకోయ లక్ష్మయ్య, కట్ట రమేష్, కొటారు శివయ్య మాజీ ఎంపీటీసీ పచ్చ సుధీర్, చెరుకురి వెంకటరావు, కొటారువిష్ణువర్ధన్‌రావు, గుత్త నారాయణ, ముప్పాళ్ల సాంబశివరావు, కాళీ ప్రసాద్, గద్దె అప్పారావు, కొటారు సాంబశివరావు, రామకృష్ణ, కొటారు వేణు, జానయ్య, కొటారు నాగార్జున, మన్నవ శ్రీనివాసరావు, కోటారు వెంకట్రావు, కొటారు సాగర్, కోటారు సందీప్, గుత్త కోటేశ్వరరావు, షేక్ సన్నేసాహెబ్, నాగం కార్తీక్, పొట్ల వెంకటేష్ పాల్గొన్నారు.

# హనుమాయమ్మ హత్యపై నిష్పక్షపాతంగా దర్యాప్తు చేపట్టాలి

- ఇది ముమ్మాటి రాజకీయ హత్యే
- పోలీసుల తీరుపై మండిపడ్డ టీడీపీ ఎమ్మెల్యే డోలా బాల వీరాంజనేయస్వామీ



ప్రకాశం జిల్లా టంగుటూరులో ఘోరాతిఘోరంగా దళిత మహిళ హనుమాయమ్మ హత్య జరిగితే ఆమె మృతికి కుటుంబ కలహాలే కారణం అని స్థానిక పోలీసు అధికారులు చెప్పడం శోచనీ యం. వైసిపి నాయకులు సైతం కేసును పక్కదారి పట్టించేందుకు పోలీసుల స్టేట్‌మెంట్‌ను ప్రచారం చేయడం దుర్మార్గమని టీడీపీ ఎమ్మెల్యే డోలా బాల వీరాజంనేయస్వామీ ఆగ్రహం వ్యక్తం చేశారు. హనుమాయమ్మ హత్య రాజకీయాలకు సంబంధం లేదంటూ పోలీసులు పేర్కొనడం చాలా అమానుషమని. గత కొద్ది రోజుల క్రితం నిందితుడు నాకు పార్టీ అండగా ఉంది, నేను మీ అంతు తేలుస్తాను అంటూ బాధిత కుటుంబాన్ని బెదిరిచడం నిజం కాదా? అని ప్రశ్నించారు. పోలీసులు ఈ విషయాన్ని ఎందుకు పరిగణనలోకి తీసుకోవడంలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. అధికార పార్టీ ఒత్తిడికి తొలగ్గొలా పోలీసులు వ్యవహరించడం దారుణమన్నారు. ఈ కేసులో ముద్దాయిగా ఉన్న వ్యక్తి ఘటన జరిగిన 12 గంటల పాటు తప్పించుకు తిరిగాడని, మంగళవారం అర్ధరాత్రి అరెస్టు చేసిన వ్యక్తిచే తెల్లావారే సరికి అది కుటుంబ హత్యాగానే ఎలా నిర్ధారించారో చెప్పాలన్నారు. ఇది ముమ్మాటికి రాజకీయ హత్య నిష్పక్షపాతంగా విచారణ జరిపించాల్సిన బాధ్యత పోలీసులపై ఉంది. ఈ కేసులో సమగ్ర విచారణ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. నాయుడుపాలెం నుంచి ఇటు వచ్చానని చెబుతున్నాడు. ఇవన్నీ అబద్ధాలు. ఇక్కడ పోలీసులు దాసోహం అయ్యారని స్పష్టంగా తెలుస్తోంది.ఇంత హడావుడిగా నిందితుడిని కోర్టు ముందు పెట్టాల్సిన అవసరమే మొచ్చింది? మీ ఎంక్వైరీపై మాకు నమ్మకం లేదు. ముద్దాయిని పారిపోమని చెప్పడం మృతురాలి కుటుంబీకులను కొట్టడం అనుమానానికి తావిస్తోంది. వారు సంఘటన సమయంలో లేరు, వారిని కేసులో పెట్టడం ఎందుకు అని చెప్పడం భావ్యంకాదు. ఇదంతా ముందస్తు ప్రణాళికతో జరిగింది. ఇప్పటికైనా చంద్రబాబునాయుడు కోరినట్లుగా కేంద్ర దర్యాప్తు సంస్థలచే నిష్పచ్ఛపాతంగా దర్యాప్తు చేయాల్సిన అవసరముందని డోలా బాలవీరాంజనేయస్వామి తెలిపారు.

చైతన్యరథం

# పేదల ముఖచిత్రాన్ని మార్చబోనున్న టిడిపి పూర్ టూ రిచ్ పథకం

సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్ళుగా భావించిన అన్న నందమూరి తారక రామారావు నెలకొల్పిన తెలుగుదేశం ఎజెండాలో ప్రధాన ఆశయమే జన సంక్షేమం. ఈ కారణంగానే వృద్ధులకు పింఛన్, రెండు రూపాయలకు కిలో బియ్యం పథకాలను అమలు చేసి సంక్షేమానికి ఆద్యుడయ్యాడు. ఆ ఒరవడిని కొనసాగిస్తున్న తెలుగుదేశం ఇటీవలే రాజమహేంద్రవరం వేదికగా జరిగిన మహానాడులో పూర్ టు రిచ్‌లో భాగంగా ఆరు సంక్షేమ పథకాలు ప్రకటించింది. సంపద సృష్టించి సంక్షేమాన్ని పేదలకు పంచి, వారి భవిష్యత్‌కు భరోసా కల్పించాలన్నదే తెలుగుదేశం సంకల్పం. ఒక్కఛాన్స్‌కు మోసపోయిన ప్రజల ఆకాంక్షలు, అవసరాలను గుర్తించిన పీపుల్స్ మేనిఫెస్టో ఇది. స్వర్ణాంధ్ర నుంచి ఋణాంధ్రగా మారిన రాష్ట్రాన్ని పునర్ నిర్మించగలిగిన ధీశాలి చంద్రబాబే అన్నది ప్రతి ఒక్కరి విశ్వాసం. దోపిడీ, అవినీతిని అరికట్టి సంపద సృష్టించడం ద్వారా పథకాలు అమలు చేయాలన్నదే ఆయన ఆశయం నుంచి ఈ మేనిఫెస్టో పుట్టింది. పేదలకు మరింత భరోసా కల్పించడానికి ఈ నెల10వ తేదీ నుంచి భవిష్యత్‌కు గ్యారెంటీ పేరుతో ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని టీడీపీ అధినాయకత్వం నిర్ణయించారు. సంక్షేమానికి ఆద్యుడు ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా, మహానాడు వేదికగా చంద్రబాబు ప్రకటించిన వజ్రాల్లాంటి పథకాలు ప్రజల్లో ఉత్సాహాన్ని నింపుతున్నాయి. పూర్ టూ రిచ్ పథకం పేదల భవిష్యత్ ముఖచిత్రాన్ని మార్చబోతోంది. ఊహించని రీతిలో ప్రకటించిన ఆరు పథకాలు వజ్ర సమానంగా ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు, మేధావులు అభివర్ణిస్తున్నారు.

సమయం, సందర్భం చూసి చంద్రబాబు విసిరిన పథకాల దెబ్బకు అధికార పార్టీ నాయకులు గంగవెర్రులెత్తి తిట్ల పురాణం అందుకున్నారు. తమ అధికార పీఠానికి బీటలు వారుతున్నాయని జగన్‌రెడ్డి చిందులు తొక్కుతున్నారు. తమ పథకాలు కాపీ కొట్టిందని జగన్‌రెడ్డి, మంత్రులు వాపోతున్నారు. సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం పునాదులపై ఎన్టీఆర్ తెలుగుదేశంపార్టీని నిర్మించారు. జగన్‌రెడ్డి సంక్షేమం పేరిట అమలు చేస్తున్న నవరత్నాలన్నీ నవమోసాల వంచనాశిల్పం. ఆకలి, జనం అవసరాలు తీర్చే పథకాలు కావు. ఇక చంద్రబాబు ప్రకటించిన పథకాలు పేదల అవసరాలను తీర్చడంతోపాటు వారిని ఆర్థికంగా సుస్థిరం చేస్తాయనడంలో సందేహం లేదు. అభివృద్ధి.. సంక్షేమం అమలులో చంద్రబాబు సవ్యసాచి. విభజిత ఆంధ్రప్రదేశ్‌లో పట్టిసీమ, పోలవరం, అమరావతితో పాటు... రెండు వందల పింఛన్‌ను రెండు వేల రూపాయలకు పెంచి ఇచ్చిన సంక్షేమ ప్రదాత.. చంద్రబాబు. నవరత్నాల పేరుతో అమలు చేస్తున్న పథకాల్లో సగానికి పైగా లబ్ధిదారుల కోతలు పెడుతున్నారు. అరకొరగా అమలు చేస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఆంక్షలు, నిబంధనలు, కొర్రీలు లేకుండా సంక్షేమ పథకాలు చంద్రబాబు అందించనున్నారు.

మహాశక్తి పథకం కింద 18ఏళ్ల నుంచి 59 ఏళ్ల మధ్యనున్న మహిళలకు నెలకు రూ.1,500 బ్యాంకు ఖాతాలో వేయనున్నారు. అంటే ఏడాదికి రూ.18 వేలు లబ్ధి చేకూరనుంది. తల్లికి వందనం కింద ఇంట్లో ఎంతమంది చదువుకునే పిల్లలుంటే వారికి ఏడాదికి ఒక్కొక్కరికి రూ.15వేలు నేరుగా వారి ఖాతాల్లో జమ చేయనున్నారు. దీంతో మహిళల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ముగ్గురు పిల్లలుంటే ఏడాదికి రూ 45 వేలు లబ్ధి చేకూరనున్నది. ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్ల పథకంతో మహిళలకు స్వాంతన చేకూరనుంది. గతంలో దీపం పథకం కింద ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు అందించిన ఘనత చంద్రబాబుదేనని మహిళామతల్లులకు తెలుసు. మహిళలందరికీ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించనున్నారు. తొలినుంచి స్త్రీ జన సంక్షేమం పట్ల శ్రద్ధతో మహిళలకు ఆస్తిహక్కు కల్పించిన తెలుగుదేశం ప్రకటించిన ఈ పథకాలు మహిళలను మహాశక్తిగా తీర్చిదిద్దనున్నాయి.

అన్నదాత పథకం కింద రాష్ట్రంలోని ప్రతి రైతుకు ఏడాదికి రూ.20వేల చొప్పున ఆర్థిక సాయం అందించనున్నారు. పెట్టుబడికి సహకారం అందించడం ద్వారా రాబోయే రోజుల్లో వ్యవసాయ రంగం మరింతగా అభివృద్ధి చెందుతుంది, రైతులకు మేలు జరుగుతుంది. యువశక్తిని గుర్తించి నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాల కల్పనతో పాటు ప్రతి నిరుద్యోగికి యువగళం నిధి కింద నెలకు రూ.3వేల చొప్పున భృతి అందించనున్నారు. ఆర్థికంగా తమ కాళ్లపై తాము నిలబడేందుకు ఇవి దోహద పడతాయనే భరోసా యువతలో కనిపిస్తోంది. ఇంటింటికీ మంచినీటి పథకం కింద ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్ ఇవ్వనున్నారు. బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టాల కల్పనకు మ్యానిఫెస్టోలో నిర్ణయించడం తమకు కొండంత అండ లభించినట్లు అయిందని వారు భావిస్తున్నారు.

పూర్ టూ రిచ్ పథకం కింద ప్రతి పేదవారిని సంపన్నులను చేయడమే లక్ష్యంగా ఈ విజన్‌ను చంద్రబాబు రూపొందించడం జరిగింది. సంపద పెంచడం ఎలాగో తెలిసిన వారికే సంక్షేమం విలువ, అమలు తెలుస్తుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో.. విజన్ 2020..తో సంపద సృష్టికి బీజం వేశారు. అదే స్ఫూర్తితో నేడు విజన్ 2047 రూపొందించారు. 1995 నాటికి రూ.15 వేల కోట్లు ఉన్న ఉమ్మడి ఏపీ బడ్జెట్ ను 2004 నాటికి రు. లక్షా 25 వేల కోట్లకు చేర్చిన ఘనత ఆయనది. సైబరాబాద్‌ను నిర్మించి ఐటీ విప్లవం తీసుకురావడం ద్వారా వేల కోట్ల సంపద సృష్టించారు. ఆ ఫలాలను ఇప్పుడు తెలంగాణ రాష్ట్రం పొందుతోంది. అమరావతి కేవలం రాజధాని కాదు.. సంపద సృష్టించే నగరం. దానిని కాస్తా ఉద్దేశపూర్వకంగా నాశనం చేశారు. ఇప్పుడు మన రాష్ట్రంలో పూర్ టూ రిచ్ పథకం ద్వారా సంపదను సృష్టించి ఆ సంపదను పేదలకు పంపిణీ చేయాలనేదే చంద్రబాబు విజన్. సంక్షేమం-అభివృద్ధి సమపాళ్లలో అమలు చేసి పేదల్ని ధనికులుగా చేయగల సత్తా చంద్రబాబుకు మాత్రమే ఉందని ప్రజాభిప్రాయం. విభజిత రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు, ఆర్టీసీ బస్సు చార్జీలు ఏ మాత్రం పెంచకుండా సంక్షేమం అమలు చేసిన ఆయన ఆర్థిక దార్శనికత నిదర్శనం. ఆయన ప్రవేశపెట్టిన డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలు స్వయం సమృద్ధి సాధించి ప్రపంచ పటంలో నిలిచారు. ఇప్పటివరకు వైసీపీ నాయకులు చంద్రబాబు అధికారంలోకి వస్తే జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను రద్దు చేస్తారని ప్రచారం చేశారు. కానీ మహానాడులో ఎన్నికల మేనిపెస్టో మొదటి దశను విడుదల చేసి వారి విమర్శలకు అడ్డుకట్ట వేశారు. చంద్రబాబు ప్రకటించిన నూతన వజ్రాలు వెలిగిపోతుంటే జగన్ నవరత్నాలు వెలవెల బోతున్నాయి. వైసీపీ దుష్టపాలనను అంతమొందించేది కూడా ఈ పీపుల్స్ మేనిఫెస్టోనే.

జగన్‌రెడ్డి మాయా సంక్షేమంలో నవ మోసాలతో ప్రజలు వంచనపాలవుతున్నారు. అమ్మఒడికి రూ.13వేలు ఇచ్చి, నాన్నబుడ్డీలో రూ.70వేలు లాగుతున్నారు. డ్రైవర్‌కు రూ.10వేలు ఇచ్చి డీజిల్, పెట్రోల్, పోలీస్, ఆర్టీఓ జరిమానాలు పెంచారు. మద్యం రేట్లు, కరెంటు ఛార్జీలు పెంచి ఏడాదికి రూ.లక్ష గుంజుతున్నారు. అన్న క్యాంటీన్లు, పెళ్లి, పండుగ కానుకలు, నిరుద్యోగ భృతి, రైతు రుణమాఫీ, అన్నదాత సుఖీభవ లాంటి 118 సంక్షేమ పథకాలు రద్దు చేశారు. రూ.1.14 లక్షల కోట్ల బీసీ, ఎస్సీ ఎస్టీ, మైనార్టీల నిధులు దారి మళ్లించారు. నాలుగేళ్ల పాలనలో 8 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై రూ.57 వేల కోట్ల భారం మోపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా పన్నుల భారం మోపారు. పెట్రోలు, డీజిల్ ధరలను భారీగా పెంచారు. దీంతో నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటాయి. పొరుగు రాష్ట్రం కర్ణాటకతో పోలిస్తే లీటర్ డీజిల్ కు రూ.12 ఎక్కువగా గుంజుతున్నారు. చంద్రబాబు హయాంలో ఉచితంగా లభించిన ఇసుక నేడు బంగారమైంది. పెద్దఎత్తున అవినీతికి పాల్పడుతూ ప్రకృతి వనరులన్నింటిని దోచేశారు. సంపూర్ణ మద్యపాన నిషేధమని సొంత బ్రాండ్ల చీఫ్ లిక్కర్ ను అధిక ధరలకు విక్రయిస్తూ పేదల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. అన్నపూర్ణ లాంటి ఆంధ్రప్రదేశ్ ను అప్పులాంధ్రప్రదేశ్‌గా మార్చేశారు. అప్పును రూ.10 లక్షల కోట్లకు, పెండింగ్ బిల్లులను రూ.2 లక్షల కోట్లకు చేర్చారు.

వైసీపీ మేనిఫెస్టో భగవద్గీత, బైబిల్, ఖురాన్ అని ప్రజలను మోసం చేస్తున్నారు. చెప్పేదానికి, చేసేదానికి ఎక్కడా పొంతనలేదు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అరకొర అమలు చేసి 98 శాతం నెరవేర్చామని ప్రజల్ని మభ్యపెడుతున్నారు. నవరత్నాలపై జగన్‌రెడ్డి చెప్పిన గొప్పలన్నీ ఆచరణలో నీటి మూటలుగా మిగిలిపోయాయి. జాబ్ కేలండర్ అని చెప్పి సాక్షి కేలండర్ ఇచ్చారు. వారంలో సీపీఎస్ రద్దని జీపీఎస్ తీసుకువచ్చారు. చివరకి అదీ లేదు, జీతాలు, పెన్షన్ కూడా వచ్చే పరిస్థితి లేదు. ఒక్క ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి నిజస్వరూపం బట్టబయలైంది. ఇంకా ప్రజలు అమాయకులనే ధీమాతో తాను ఏం చెప్పినా నమ్ముతారనుకుంటున్నారు. అందులో భాగంగానే పేదలు-పెత్తందార్లంటూ ప్రజలను రెచ్చగొడుతున్నారు. భారతదేశంలో అత్యంత ధనిక ముఖ్యమంత్రిని తానేనన్న విషయం మర్చిపోయారు. ప్రతి బహిరంగ సభలో జంకు లేకుండా పచ్చి అబద్ధాలను వరదలా పారిస్తున్నారు. సాక్షి పేపర్, టీవీ తనదికాదని చెప్పడం అబద్ధాలకు పరాకాష్ట. ప్రతిపక్ష నాయకుడుగా ఉన్నప్పుడు చెప్పిన మాటలను ప్రజలు మర్చిపోయి ఉంటారని, మరోసారి ముఖ్యమంత్రిగా ప్రజలను దగా చేసే ప్రయత్నాలు మొదలెట్టారు. ఏది ఏమైనా పగపాలన , పగసాధనలతో రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసిన జగన్‌రెడ్డి పాలనకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైంది. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, సంక్షేమాల బాట పట్టాలంటే తెలుగుదేశం పార్టీ విజయం చారిత్రక అవసరమన్నది ప్రజలు గుర్తించారు.



**మన్నవ సుబ్బారావు,**
గుంటూరు మిర్చి యార్డ్ మాజీ చైర్మన్

చైతన్యరథం

https://www.telugudesam.org/

రాష్ట్ర ప్రజలంతా తెలుగుదేశం పార్టీ హయాంలో మాత్రమే ఆనందంగా ఉన్నారు. ఈ జగన్ చేసిన మోసాలుతో ప్రజల జీవితాలు దుర్భర స్థితికి చేరారు

– కోళ్ల లలిత కుమారి, మాజీ ఎమ్మెల్యే



# త్రాగునీరు సైతం అందించలేని దౌర్భాగ్య స్థితిలో ప్రభుత్వం: దేవినేని



వైసీపీ నాలుగేళ్ల పాలనలో గ్రామాల్లో సైతం త్రాగునీరు, పారిశుద్ధ్యం, కనీస మౌలిక వసతులు లేక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం పుల్లూరు గ్రామంలో పర్యటించిన ఆయన స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. గ్రామంలో త్రాగునీరు లేక ప్రజలు దౌర్భాగ్యమైన స్థితి అనుభవిస్తున్నారని అన్నారు. పారిశుద్ధ్యం పనులు పడకేయడంతో రోడ్లన్నీ అధ్వానంగా మారయన్నారు. మైలవరం పట్టణం, కొండపల్లి మున్సిపాలిటీ, తాగడానికి నీళ్లు లేక ప్రజల అవస్థలు పడుతున్నారని, ఇసుక, మట్టి, కొండలు గుట్టలు దోచుకోవడంలో చూపించే శ్రద్ధ పేదవాడికి మంచినీళ్లు ఇవ్వడంలో ఎందుకు చూపించడం లేదని ప్రశ్నించారు. తమ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనుల్ని చూపిస్తూ ప్రభుత్వానికి సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు.

# విజయవాడలో సభ్యులకు నియామక పత్రాలు అందజేసిన ఎంపీ కేశినేని నాని



ఎన్టీఆర్ జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సభ్యులకు నియామక పత్రాలను పార్లమెంట్ సభ్యుడు, ఎన్టీఆర్ జిల్లా దిశా కమిటీ చైర్‌పర్సన్ కేశినేని శ్రీనివాస్ అందజేశారు. ఎన్టీఆర్ జిల్లా స్థాయిలో అన్ని అభివృద్ధి కార్యకలాపాలపై త్రైమాసిక సమీక్షను సులభతరం చేయడం ప్రధాన లక్ష్యంగా దిశా కమిటీ ప్రత్యేక భూమిక పోషిస్తుంది. ఇందులో భాగంగా జిల్లా నుండి చైర్ పర్సన్ సిఫారసు మేరకు ఎన్నుకోబడిన, గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ద్వారా నామినేట్ చేయబడిన సభ్యులైన గోపరాజు రష్మి, (ఎన్జీవో వాసవి మహిళా మండలి విజయవాడ), దాసరి మల్లేశ్వరి (విజయవాడ తూర్పు నియోజకవర్గం), షేక్ హస్మతోన్(ముత్యాల, జగ్గయ్యపేట నియోజకవర్గం), కీసర వేణుగోపాల్‌రెడ్డి(లింగాల, తిరువూరు నియోజకవర్గం), గోలుసు వెంకటేశ్వరరావు (పాత నాగులూరు మైలవరం నియోజకవర్గం), ఎక్కిరాల హనుమంతరావు (చందాపురం, నందిగామ నియోజకవర్గం), మూడు రాంబాబు(వేదాద్రి, జగ్గయ్యపేట నియోజకవర్గం)లకు విజయవాడలోని కేశినేని భవన్‌లో నియామక పత్రాలను ఎంపీ కేశినేని నాని అందజేశారు.

# గుంటూరు నగరంలో దొంగ ఓట్లు కలకలం

**ఒకే డోర్ నెంబర్ తో 140పై ఓట్లు నమోదు... విస్మయం వ్యక్తం చేసిన టీడీపీ నేతలు - అధికారులకు ఫిర్యాదు చేసిన కోవెలమూడి రవీంద్ర**



తెలుగుదేశంపార్టీ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియలో భాగంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో చేపట్టిన ఓట్ల పరిశీలన కార్యక్రమంలో విస్తుపోయే నిజాలు బయటపడ్డాయి. స్థానిక 36వ డివిజన్ 38వ బూత్ శ్యామలా నగర్లో ఒకే డోర్ నెంబర్(2-14-121) పై 140 పైన ఓట్లు నమోదు అవ్వడాన్ని నేతలు గుర్తించారు. విషయాన్ని నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ కోవెలమూడి రవీంద్ర దృష్టికి తీసుకొచ్చారు. దీంతో ఆయనే స్వయంగా తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఆమా ఇళ్ల వద్దకు వెళ్లి పరిశీలించారు. ఓటర్ లిస్టులో పేర్కొన్న డోర్ నెంబర్‌లలో ఎవ్వరూ నివాసం లేకపోవడంతో ఆశ్చర్యపోయిన ఆమన... దొంగ ఓట్ల నమోదును మీడియాకు వివరించారు. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ... వైసిపి నేతలు దొంగ దారిలో ఓట్లు వేసుకునే ప్రయత్నం చేస్తున్నారని, గత కార్పోరేషన్ ఎన్నికలలో కూడా దొంగ ఓట్లు తోనే వైసిపి గెలిచిందన్నారు. వచ్చే ఎన్నికలలో దొంగ ఓట్లతో మరోసారి గెలవాలని వైసిపి కుట్ర పన్నిందని, వైసిపి దొంగ ఓట్లు కుట్రలను అడ్డుకుంటామన్నారు. తక్షణమే దొంగ ఓట్లు ను తొలగింటాలని లేదంటే గుంటూరు కార్పోరేషన్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కనపర్తి శ్రీనివాసరావు, ముత్తినేని రాజేష్, కసుకుర్తి హనుమంతరావు, మానం శ్రీను, పోపూరి నరేంద్ర, బండారు వెంకటేశ్వరావు, రావిపాటి సాయికృష్ణ, కన్నసాని బాజీ, కన్నెగంటి బాలు, ధర్మతేజ , ఆంజనేయులు తదితర నాయకులు పాల్గొన్నారు.

# నెల్లిమర్లలో టీడీపీ భవిష్యత్ గ్యారెంటీ పోస్టర్ ఆవిష్కరించిన టీడీపీ నేతలు



వైసీపీ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు విముక్తి కల్పించేందుకు టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు మహానాడు వేదికగా విడుదల చేసిన మినీ మేనిఫెస్టో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని జూన్ 10వ తేది నుంచి ఇంటింటికి తీసుకువెళ్లాల్సిన బాధ్యత ప్రతి నాయకుడు, కార్యకర్తపై ఉందని నెల్లిమర్ల టీడీపీ నేతలు స్పష్టం చేశారు. బుధవారం నిర్వహించిన సమావేశంలో 10వ తేదీ నుంచి జరగబోయే భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. పథకాలను ప్రజలకు అర్థమైలా వివరించి వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీడీపీ మినీ మ్యానిఫెస్టోను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి

**- భవిష్యత్తు గ్యారెంటీ సమీక్షా సమావేశంలో గన్ని వీరాంజనేయులు -**



ఈ నెల 10వ తేది నుంచి పార్టీ ఆదేశాల మేరకు నిర్వహించబోయే భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంపై ఉంగుటూరు నియోజకవర్గం భీమడోలు కాంపు కార్యాలయంలో ఏలురు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు అధ్యక్షతన నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం బుధవారం నిర్వహించారు. ఇటీవల ఒరిస్సాలో జరిగిన రైలు ప్రమాధంలో అసువులు బాసిన వారికి సంతాపం తెలుపుతూ రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళు లర్పించారు. అనంతరం గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ... భవిష్యత్తుకు భరోసా ఇస్తూ మహానాడులో చంద్రబాబునాయుడు ప్రకటించిన పథకాలను గ్రామస్థాయి వరకు తీసుకువెళ్లాలని, అందుకు ప్రత్యేకంగా రూపొందించే భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవాలని సూచించారు. ప్రతి పేద కుటుంబాన్ని ధనవంతులుగా చేయాలనే లక్ష్యంతో భవిష్యత్తుకు భరోసా ఇస్తూ టీడీపీ మొదటి విడత మ్యానిఫెస్టో ఉందన్నారు. మహాశక్తి, ధీపం పథకం, నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాలతో పాటుగా 3000 రూపాయాల నిరుద్యోగభృతి అందిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. అన్నదాత పథకం ద్వారా ప్రతి రైతుకు ఏడాదికి రూ.20 వేల ఆర్థిక సాయం, బీసీలకు రక్షణ కోసం ప్రత్యేక చట్టం, ప్రతి ఇంటికి మంచినీటి కుళాయి వంటి పథకాలు పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతగానో మేలు చేస్తాయన్నారు. శ్రేణులు ప్రణాళికా బద్ధంగా ఇంటింటికి వెళ్లి టీడీపీ మేనిఫెస్టో గురించి వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శిరిబత్తిన వీరవెంకట సత్యన్నారాయణ, ముత్యాల వెంకటేశ్వరరావు, ఇందుకూరి రామకృష్ణంరాజు, పట్నాల వెంకటేష్ బాబు, కరణం పెద్దిరాజు, దూసనపూడిపుల్లయ్య నాయుడు, ఇమ్మణి గంగధర్, కడియాల రవిశంకర్, పొత్తూరి నరసింహరాజు, షేక్ మీరా, అడ్డాడ రాయపరాజు, యాళ్ళ సుజీవరావు, అద్దేపల్లి శ్రీనివాసరాజు, సిరిబత్తుల కృష్ణ మోహన్, మరపట్లరామతులశమ్మ, పైడిమాల యుగంధర్, నేకూరి ఆశీర్వాదం, అడ్డగర్ల వెంకటరత్నం, కల్లి అప్పారావు, పేడ్ల సత్యన్నారాయణ, కమ్మ పద్మ, శనపతి అంబిక, గన్ని నాగగోపాలరావు, పొట్నురి సింహాచలం, నల్లా ఆనంద్, సత్తినిడి నాని, దిడ్ల శ్రీను, ఇంటి బాజి, గఫర్ ఖాన్, మారిశెట్టి ప్రసాద్, వంగపండు సత్యన్నారాయణ, ఆదిరెడ్డి చంద్రరావు, కొండరాజు, వివిధ హెూదాలలో గల తెలుగుదేశం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



వైసీపీ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు విముక్తి కల్పించేందుకు మహానాడు వేదికగా చంద్రబాబు మినీ మేనిఫెస్టో విడుదల చేశారు.

- భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, టీడీపీ ఎమ్మెల్సీ

# రాష్ట్రంలో పెచ్చురిల్లుతున్న రాజారెడ్డి రాజ్యాంగం



**హనుమాయమ్మ కుటుంబ సభ్యులకు టీడీపీ నేతల పరామర్శ**

**ఆందోళనలో పాల్గొన్న మాజీ మంత్రి నక్కా ఆనందబాబు, కొండేపి ఎమ్మెల్యే స్వామీ**

రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం బదులుగా రాజారెడ్డి రాజ్యాంగం అమలౌతుందని, దళితుల ప్రాణాలంటే జగన్‌రెడ్డి అండ్ కో చులకనగా మారిందని, వైసీపీ నేత కొండలరావు అధికార మదంతో అంగన్వాడీ కార్యకర్త హనుమాయమ్మను అత్యంత దారుణంగా ట్రాక్టర్‌తో తొక్కించి చంపడమే కాకుండా ప్రశ్నించిన వారిపై దాడులకు తెగబడం దుర్మార్గమని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఒంగోలు రిమ్స్ వద్ద హనుమాయమ్మ బంధులు చేపట్టిన ఆందోళనకు టీడీపీ నేతలు నక్కా ఆనందబాబు, ఎమ్మెల్యే బాల వీరాంజనేయ స్వామీల తమ సంఘీభావం తెలిపి మార్చురీ ఎదుట బైఠాయించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి నక్కా ఆనందబాబు మాట్లాడుతూ టంగుటూరు మండలం రావివారిపాలెంకు చెందిన టీడీపీ కార్యకర్త సుధాకర్ భార్య హనుమాయమ్మను ట్రాక్టర్‌తో తొక్కించి చంపేసిన వైసీపీ నాయకుడు కొండలరావును వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో దళిత మహిళలపై అఘాయిత్యాలకు అడ్డుఅదుపులేకుండా పోయిందని, రక్షణ కల్పించాల్సిన అధికార పార్టీ నేతలే దళిత స్త్రీలను హత్య చేయడం దుర్మార్గమని మండిపడ్డారు. వైసీపీ గూండాల సైకోయిజానికి ఈ ఘటనే నిదర్శనమని, ఇది ముమ్మాటికి ప్రభుత్వ హత్యేనని మండిపడ్డారు. వైసీపీ నాయకులకు దళిత మహిళలంటే ఎటువంటి భావన ఉందో ఈ సంఘటనతో బహిర్గతమైందన్నారు. నేరాలను అరికట్టాల్సిన పోలీసులే అధికార పార్టీ నేతలకు కొమ్ముకాస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని అన్నారు. పోలీసుల సహకారంతో జరుగుతున్న వైసీపీ దౌర్జన్యాల్లో మహిళలు, ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీల వర్గాల ప్రజలు బాధితులు అవుతున్నారని ఆనందబాబు ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ ఎమ్మెల్యే డోలా బాలవీరాంజనేయస్వామీ మాట్లాడుతూ టంగుటూరు మండలం రావివారిపాలెంలో అంగన్వాడీ కార్యకర్తగా పనిచేస్తున్న దళిత మహిళ సవలం హనుమాయమ్మ దారుణ హత్యకు గురివడం బాధాకరమన్నారు. దళిత మహిళ అని కూడా చూడకుండా ట్రాక్టర్‌తో తొక్కించి అత్యంత దారుణంగా హతమార్చిన వైసీపీ నేత కొండలరావుపై ఇప్పటికి చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. రెండు సార్లు ఆమెపై ట్రాక్టర్ నడిపించి మరీ కిరాతకంగా హనుమాయ్మను హత్య చేశాడు. ఈ సందర్భంగా అడ్డుకునే ప్రయత్నం చేసిన బాధితురాలి కుమార్తె మాధురిపైనా నిందితుడు దాడి చేశాడు. నిందితుడి సమాచారం స్థానికులు పోలీసులకు ఇచ్చినా అరెస్టు చేయకపోగా, అతను పారిపోయేందుకు సహకరించారని, పోలీసులు సైతం అధికార పార్టీకి ఊడిగం చేయడం అత్యంత బాధాకరమన్నారు. ప్రభుత్వ చర్యలను తప్పు పడుతూ తాను శాంతియుత నిరసనలకు దిగిన సందర్భంలో హనుమాయమ్మ భర్త సలవం సుధాకర్ కూడా పాల్గొన్న సమయంలోనే ఈ హత్య జరిగిందన్నారు. ఎమ్మెల్యే ప్రజాస్వామ్య పద్ధతిలో చేస్తున్న నిరసనలను అణిచివేసేందుకు దృష్టిపెట్టిన పోలీసులు, కిరాతక హత్యను మాత్రం పట్టించుకోలేదన్నారు. వైసీపీ గూండాలకు స్వేచ్ఛను ఇవ్వడం వల్లనే ఇలాంటి దారుణ హత్యలు జరుగుతున్నాయని, పట్టపగలు, అత్యంత దారుణంగా జరిగిన హనుమాయమ్మ హత్యలో పోలీసు అధికారుల పాత్రపై విచారణ జరపాలని వీరాంజనేయ స్వామీ డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను టార్గెట్ చేసి హత్యలు చేయడం రాజారెడ్డి రాజ్యాంగానికి నిదర్శనమని, హంతకుడైన కొండలరావుపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు బాధిత కుటుంబానికి కోటి రూపాయాల పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఉందా?

**జగన్‌రెడ్డి అధికార దాహానికి ఇంకా ఎంతమంది మహిళలు బలి కావాలి?**

**విజయవాడ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ లైంగిక దాడిని ఖండించిన**

**తెలుగు మహిళా అధికార ప్రతినిధి యార్లగడ్డ సుచిత్ర**



రోగులకు సేవ చేసే నర్సింగ్ విద్యార్థినులను కూడా రక్షణ కల్పించలేని జగన్‌రెడ్డి... మహిళల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని వైసీపీ నాయకులు చెప్పుకోవడం సిగ్గుచేటు అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తెలుగు మహిళా అధికార ప్రతినిధి యార్లగడ్డ సుచిత్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ విజయవాడ నర్సింగ్ కళాశాలలోని విద్యార్థినులపై ప్రిన్సిపల్ చేసిన లైంగిక దాడిని ఆమె తీవ్రంగా ఖండించారు. విద్యార్థినులపై ప్రిన్సిపల్ అసభ్యంగా ప్రవర్తిస్తూ, లైంగికంగా వేధింపులు పాల్పడుతున్నాడని, కీచక ప్రిన్సిపల్‌ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. గత నాలుగు సంవత్సరాలు నుండి రాష్ట్రంలో ఇటువంటి కీచకులు అచ్చోసిన ఆంబోతుల్లా ప్రవర్తిస్తున్నారని, జగన్ రెడ్డి ప్రభుత్వంలో శాంతి భద్రతలు కరువయ్యాయన్నారు. జగన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన నాటి నుండి మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ప్రకాశం జిల్లాలో వైసీపీ నాయకుడి దౌర్జన్యానికి ఒక దళిత మహిళ చనిపోయిందని, అంగన్వాడీ కార్యకర్తగా పనిచేస్తున్న దళిత మహిళను ట్రాక్టర్‌తో తొక్కించి, కాళ్లతో తన్ని మరీ చంపేశారని అయినా జగన్ రెడ్డికి చీమకుట్టినట్లుగా కూడా లేదన్నారు. రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ ప్రవర్తిస్తున్న తీరు విచారకరమన్నారు. రౌడీలు, గుండాలపై ఉక్కు పాదం మోపే పోలీసు వ్యవస్థ జగన్‌రెడ్డి ప్రభుత్వంలో నిర్వీర్యం అయిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. నిన్ను చంపేస్తాం అని బెదిరించి మరీ చంపుతుంటే రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఉందా అని ప్రశ్నించారు. జగన్ రెడ్డి రౌడీలకు, గూండాలకు కొమ్ము కాయడం వల్ల రాష్ట్రంలో ఇలాంటి దౌర్భాగ్య పరిస్థితి నెలకొందని, జగన్ రెడ్డి అధికార దాహానికి ఇంకా ఎంతమంది మహిళలు బలి కావాలో అర్థం కావట్లేదు అన్నారు. ప్రకాశం జిల్లాలో దళిత మహిళ హత్య ప్రభుత్వ హత్యగా భావించాలన్నారు. రాష్ట్ర హెూం మంత్రి మహిళ అయినందున, రాష్ట్రంలోని మహిళలు తలదించుకునే పరిస్థితి నెలకొందని, మహిళలపై ఇన్ని అరాచకాలు జరుగుతుంటే మహిళా హెూంమంత్రి స్పందించకపోవడం బాధ్యతరాహిత్యం అన్నారు. తక్షణమే హెూం మంత్రి పదవికి రాజీనామా చేయాలంటే డిమాండ్ చేశారు. మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ తెలుగుదేశం పార్టీని, చంద్రబాబుని విమర్శించడానికె ఆ పదవి పొందినట్లు ఉందని, రాష్ట్రంలోని మహిళలపై ఇన్ని అరాచకాలు, దౌర్జన్యాలు, హత్యలు జరుగుతుంటే ఎక్కడ దాక్కుందని ప్రశ్నించారు. వాసిరెడ్డి పద్మకు నీతి, నిజాయితీ ఉంటే వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వం అని, చంద్రబాబు ముఖ్యమంత్రి అవుతారని, ఇన్ని అరాచకాలు చేసిన వారిని ఎవరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. వైసీపీ గూండాలు, రౌడీలను చట్ట ప్రకారం శిక్షించడం ఖాయం అన్నారు. రాష్ట్రంలోని మహిళలందరూ ఆలోచించుకొని జగన్ అరాచక పాలనకు చమర గీతం పాడాలని కోరారు. ఈ సమావేశములో రాష్ట్ర తెలుగుమహిళ కార్యనిర్వాహక కార్యదర్శి మాదాల రాజ్యాలక్ష్మి(చిన్న తల్లి),రాష్ట్ర అంగన్వాడీ మీడియా కోఆర్డినేటర్ బొప్పన నీరజ, యద్లపల్లి నళిని తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం చేపట్టాలి

- మాజీ కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజు -



మహానాడు వేదికగా భవిష్యత్తుకు గ్యారంటీ అంటూ తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో చంద్రబాబునాయుడు విడుదల చేసిన మినీ మేనిఫెస్టోకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని, టీడీపీ ఇచ్చిన హామీలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడానికి, నాయకులకు కార్యకర్తలు కృషి చేయాలని టీడీపీ సీనియర్ నేత, మాజీ కేంద్రమంత్రి అశోక్ గజపతిరాజా శ్రేణులకు సూచించారు. ఈమేరకు బుధవారం నిర్వహించిన సమన్వయ సమావేశం విజయనగరంలోని ఆయన బంగ్లాలో జరిగింది. ఇంటింటికి వెళ్లి టీడీపీ మ్యానిఫెస్టోపై చర్చించాలని కోరారు. పార్టీ ఆధ్వర్యంలో రూపొందించిన మినీ మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల్ని ఏవిధంగా మోసం చేస్తుందో తెలియజేసే కార్యక్రమం ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



ఈ నాలుగు సంవత్సరాల కాలంలో బిసిలపై జరుగుతున్న దాడులు, కక్ష సాధింపులను దృష్టిలో పెట్టుకుని వెనుకబడిన కులాల రక్షణ కొరకు ప్రత్యేక చట్టాన్ని తీసుకువస్తాం

- సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, మాజీ మంత్రి

# 10 నుండి కర్నూలు జిల్లా వ్యాప్తంగా ప్రజల భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం: సోమిశెట్టి

- పూర్ టూ రిచ్ పథకం ద్వారా నిరుపేదలను ధనికుల్ని చేయడమే టీడీపీ లక్ష్యం -

రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నాలుగేళ్ల పాలనలో ప్రజలు అన్ని విధాలుగా నష్టపోయారని, ముఖ్యంగా అనునిత్యం పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు, విద్యుత్ చార్జీలు, ఆర్.టి.సి. చార్జీలు, పన్నుల భారం, దీనికితోడు చెత్తపన్ను ఇలా ఎన్నో రకాలుగా ధనిక- పేద అనే తేడా లేకుండా భారం మోపి ప్రజలను పీక్కుతింటున్నారని కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు విముక్తి కల్పించేందుకు టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు మహానాడు వేదికగా విడుదల చేసిన మినీ మేనిఫెస్టో భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని జూన్ 10వ తేది నుంచి కర్నూలు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ మేరకు కోడుమూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ ఆకెపోగు ప్రభాకర్, రాష్ట్ర కార్యదర్శి కె. నగేంద్రకుమార్, శివశంకర్ నాయుడు తదితరులతో కలిసి బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ప్రకటించిన వాటిలో మహిళల కోసం మహాశక్తి, దీపం పథకం, జిల్లా రూరల్ ప్రాంతాల్లో ఉచిత బస్సు ప్రయాణం, నిరుద్యోగుల కోసం 'యువగళం నిధితో పాటు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. బి.సి ల రక్షణ నిర్ణయం, అన్నదాత పథకం ద్వారా ప్రతి రైతుకు ఏడాదికి రూ. 20,000ల ఆర్థిక సాయం, కుళాయి కనెక్షన్ త్రాగు నీరందించేందుకు ఇంటింటికి మంచినీటి చట్టం ద్వారా అన్ని విధాలుగా వారికి అండగా నిలువడం, కొళాయి ఏర్పాటు చేయడం, పూర్ టూ రిచ్ పథకం కింద నిరుపేదలను దనికులుగా చేందుకు కృషిచేయడం, ఇలా ఎన్నో సంక్షేమ పథకాలను తమ పార్టీ అధికారంలోకి వస్తే ఖచ్చితంగా అమలు చేస్తామనీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం ద్వారా ప్రజలకు వివరించబోతున్నామని సోమిశెట్టి తెలిపారు. పార్టీ క్యాడర్ మొత్తం కూడా ఇందులో భాగస్వామ్యమై, ప్రతి ఇంటికి వెళ్లడం, ఓటర్‌ను కలువడం జరుగుతుందని, వారిని కలిసిన సందర్భంలో ప్రస్తుతం జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, ప్రజలలో చైతన్యం



తీసుకొని వస్తామనీ, ఖచ్చితంగా రానున్న 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించుకునేందుకు అన్ని విధాల ప్రయత్నాలు చేస్తామని తెలిపారు. ఇప్పటికే వైసీపీ పాలనతో ప్రజలు విసిగిపోయారని, చంద్రబాబునాయుడు చేపట్టిన బాదుడే బాదుడు కార్యక్రమానికి, లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు ప్రజల నుంచి పెద్దఎత్తున స్పందన లభిస్తోందన్నారు. ఖచ్చితంగా రానున్న 2024 ఎన్నికల్లో తిరిగి రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు కావడం తథ్యమన్నారు.

## లోకేష్ సహకారంతో టిడ్కో గృహాలకు 12 సిమెంట్ బల్లల అందజేత



మంగళగిరి పట్టణం టిడ్కో గృహ బ్లాక్‌లకు చెందిన బ్లాక్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, బ్లాక్ వాసులు నారా లోకేష్‌కి తమ బ్లాకుకు సిమెంట్ బల్లలు కావాలని పెట్టిన అభ్యర్థన మేరకు 12 సిమెంట్ బల్లలను పంపి ఆరు బ్లాక్‌ల కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సి1, బి5, బి18, బి22, బి23, ఏ10 బ్లాక్‌లకు చెందిన సముదాయ నివాసితులు దిల్లపల్లి ఈశ్వరరావు, బట్టు వెంకటేశ్వరరావు, తమ్మిశెట్టి శ్రీనివాసరావు, దామర్ల రాజశేఖర్, తురట సూర్యప్రకాశరావు, కొండా సాంబశివరావు, జంజనం సాంబశివరావు, చిట్యాల చంద్రశేఖర్, బట్టు పద్మ, అన్నం సూరిబాబు, బొడ్డు సామ్రాజ్యం, గంజి దుర్గావాణి, ఇసునూరి శైలజ, కుక్కల దుర్గాభవాని, చెన్నారెడ్డి శ్రీకాంత్ తదితరులు నారా లోకేష్‌కు ధన్యవాదములు తెలియజేశారు.

## టిడిపి అధినేతకు సమస్యలు పంచుకునేలా టీడీపీ సరికొత్త యాప్

- తెలుగయువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరాం చినబాబు -



పార్టీ కార్యకర్తలు, నాయకులు, దిగువ శ్రేణీ నాయకులు, పార్టీ అభిమానులు వారివారి సమస్యలను నేరుగా టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకొచ్చేలా తెలుగుదేశంపార్టీ సాంకేతిక విభాగం మరో సరికొత్త యాప్‌ను శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా మన టీడీపీ యాప్ పేరుతో రూపొందించిన ఈ యాప్ ప్రస్తుతం గూగుల్ ప్లేస్టోర్‌లో అందుబాటులో ఉంది. ఈ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకుని వారి సభ్యత్వ నమోదు కార్డుతో లాగిన్ అయ్యి వారి సమస్యలపై నేరుగా అధినేతకు విన్నవించుకునేలా ఈ యాప్ రూపొందించడం జరిగింది. ఇప్పటికే దాదాపు లక్షల మంది ఈ యాప్‌ను ఉపయోగిస్తున్నారని, పార్టీ అధినాయకత్వానికి తమ సమస్యలు నేరుగా చెప్పుకునేందుకు వెంటనే మన టీడీపీ యాప్ ను ఇన్ స్టాల్ చేసుకోవాలని తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరాం చినబాబు ఓ వీడియో సందేశం రూపంలో కోరారు. మన టీడీపీ యాప్ డౌన్‌లోడ్ చేసుకోదలిచిన వారు ఇక్కడ ఇచ్చిన https://play.google.com/store/apps/detailsid=com.manat-dp.itdp&pli=1 అనే యూఆర్ఎల్ లింక్‌తో పాటుగా, మరింత సమాచారం కోసం 8886629888 నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వాలని, మెరుగైన ఆంధ్రప్రదేశ్ కోసం ఇది మనందరి బాధ్యతగా తీసుకోవాలని శ్రీరామ్ తెలిపారు.

## గాలికి ఊగే విద్యుత్ స్తంభం మార్చలేని ఎమ్మెల్యే ప్రజలకు అవసరమా?

- పామర్రు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ వర్ల కుమార్ రాజా -



జగన్ రెడ్డి పాలనలో అబద్ధాలు అభూత కల్పనలు తప్ప అభివృద్ధి మచ్చుకైనా కనిపించదు. వందలాది ఇళ్లకు కీలకమైన విద్యుత్ స్తంభం కూలిపోయే దశలో ఉందని ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా, మరమ్మతు చేయమని మొరపెట్టుకున్నా పరిష్కారానికి నోచుకోకపోవడం స్థానిక ఎమ్మెల్యే కైలే అనిల్ దిక్కుమాలిన పనితీరుకు నిదర్శనం. పామర్రు నియోజకవర్గంలోని మొవ్వ మండలం, భట్లపెనుమర్రు గ్రామంలో యాదవ కాలనీ గంగానమ్మ గుడి వద్ద ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని నియోజకవర్గ ఇన్చార్జి వర్ల కుమార్ రాజా పరిశీలించారు. సంవత్సరం నుండి స్థానికలంతా ఫిర్యాదులు చేసినా, బ్రతిమిలాడినా అధికారులు కనీసం పట్టించుకోవడం లేదని స్థానికులు చెప్పగా స్తంభాన్ని పరిశీలించారు. నాడు నేడు అంటూ అభూత కల్పనలతో ప్రజల్ని మభ్యపెట్టే జగన్ రెడ్డీ, కాసుల కక్కుర్తిలో బతుకుతున్న ఎమ్మెల్యే కైలే అనిల్‌కి ప్రజల పడుతున్న సమస్యలు పట్టవా. సంతోషంగా గంగానమ్మ జాతర జరుపుకునేందుకు సిద్ధమవుతున్న ప్రాంతంలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభం గురించి ఫిర్యాదు చేసినా ఎమ్మెల్యే పట్టించుకోరా.? సంబరాలు చేసుకుంటున్న సమయంలో ఏదైనా జరగరానిది జరిగితే ఎవరు బాధ్యులు అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే కైలే అనిల్‌కి కాసులపై ఉన్న శ్రద్ధ ప్రజల సమస్యలు పరిష్కరించడంపై కనీసం కూడా లేకపోవడం బాధాకరం. అధికారులైనా తమ ఉద్యోగ ధర్మం మేరకు, కొత్త విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటుచేసి ప్రాణ నష్టం జరగకుండా కాపాడగలరు అని అధికారుల్ని విన్నవించారు.

## మిషన్ రాయలసీమ కార్యక్రమానికి భారీగా తరలిన కళ్యాణదుర్గం తెలుగు తమ్ముళ్లు..



నారా లోకేష్ చేపడుతున్న యువగళం పాదయాత్ర సందర్భంగా మిషన్ రాయలసీమ కార్యక్రమంలో పాల్గొనేందుకు అనంతపురంజిల్లా, కళ్యాణదుర్గం నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున తెలుగు తమ్ముళ్లు బయలుదేరి వెళ్లారు. తెలుగుదేశం పార్టీ కళ్యాణదుర్గం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు ఆధ్వర్యంలో 200 మందికి పైగా తెలుగు యువత కార్యకర్తలు కడప జిల్లాకు బయలుదేరి వెళ్లారు. ఇన్‌చార్జ్ ఉమామహేశ్వర నాయుడు జెండా ఊపి వాహన శ్రేణిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వర నాయుడు మాట్లాడుతూ యువగళం పాదయాత్ర రాయలసీమ జిల్లాలు దాటి వెళుతున్న సందర్భంగా రాయలసీమ జిల్లా వ్యాప్తంగా నారా లోకేష్ వివిధ వర్గాల ప్రజల ద్వారా తెలుసుకున్న సమస్యలపై మిషన్ రాయలసీమ పేరుతో పార్టీ శ్రేణులు తప్పించి భవిష్యత్ కార్యాచరణపై ఓ ప్రకటన చేస్తున్న నేపథ్యంలో తాము ఈ కార్యక్రమానికి వెళు తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం కాగలదని లోకేష్ వెంట యువత ఎంత ఉత్సాహంగా నడుస్తోందని తాము కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనడం తమ అదృష్టంగా భావించి పెద్ద ఎత్తున తరలి వెళ్తున్నట్లు ఉమామహేశ్వర నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



రాష్ట్రంలో గడిచిన నాలుగు సంవత్సరాలుగా రాక్షస పాలన కొనసాగుతుంది, ఈ దుర్మార్గపు సైకో పాలన నుంచి ప్రజల జీవితాలకు గ్యారెంటీ తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం

- గొల్లపల్లి సూర్యారావు, మాజీ మంత్రి

# రాష్ట్ర ప్రజల భవిష్యత్తు గ్యారంటీ టిడిపితోనే సాధ్యం: గొల్లపల్లి

రాష్ట్ర ప్రజల భవిష్యత్తు గ్యారంటీ తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. బుధవారం సఖినేటిపల్లి మండలం ఉయ్యురివారి మెరక గ్రామంలో గొల్లపల్లి ఆధ్వర్యంలో చేపట్టిన భవిష్యత్తు గ్యారంటీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో నియోజకవర్గ పరిశీలకులు చిటికెల రామ్మోహనరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు మాట్లాడుతూ రాష్ట్రంలో గడిచిన నాలుగు సంవత్సరాలుగా రాక్షస పాలన కొనసాగుతుందని, ప్రజలు అంతా ప్రాణాలు అర చేతిలో పెట్టుకుని జీవిస్తున్న పరిస్థితి రాష్ట్రంలో ఉందన్నారు. దళితులపై దాడులు, దౌర్జన్యాలు, శిరోముండనాలు,దళిత బిడ్డల ప్రాణాలు తీసి శవాల్ని డోర్ డెలివరీలు, బలహీన వర్గాల వారిపై కక్ష సాధింపు, మహిళలపై అఘాయిత్యాలు మితిమీరి పోయాయని మండిపడ్డారు. ఈ దుర్మార్గపు విధానాలు పోయి ప్రజలు ప్రశాంత జీవితాలు గడపాలంటే ప్రజల జీవితాలకు గ్యారెంటీ ఒక్క తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని సూర్యారావు అన్నారు. ఇటీవల మహానాడులో



చంద్రబాబు ప్రకటించిన మొదటి విడత మేనిఫెస్టో మహిళ, యువత, రైతులకు ఒక అద్భుతమైన ప్రజా రంజక మేనిఫెస్టోను విడుదల చేయటం జరిగిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమ్మకు వందనం పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది చదువుకుంటే అంతమంది పిల్లలకు సంవత్సరానికి పదిహేను వేల రూపాయల చొప్పున తల్లులు ఖాతాలో జమ చేస్తారని, 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వయస్సు వారికి ఇంట్లో ఎంత మంది ఉంటే అంత మందికి నెలకు పదిహేను వందల రూపాయల చొప్పున వారి ఖాతాల్లో వేస్తారని, ప్రస్తుత ప్రభుత్వంలో గ్యాస్ 1200 రూపాయలకు పెరిగిపోవడంతో చాలామంది మహిళలు ఆర్థిక భారంతో గ్యాస్ కొనుగోలు చేయలేక కట్టెల పొయ్యిలతో వంట చేసుకుంటున్నందున మహిళల కష్టాన్ని దృష్టిలో పెట్టుకుని సంవత్సరానికి మూడు సిలెండర్లు ఉచితంగా ఇస్తారని, ప్రతీ ఇంటికి మంచి నీటి కుళాయితోపాటు, రైతులకు సంవత్సరానికి అన్నదాత పథకం ద్వారా రూ.20 వేలు రైతుల ఖాతాల్లో వేస్తారని, నిరుద్యోగ యువతకు ఉద్యోగం వచ్చే వరకు నిరుద్యోగ భృతి ద్వారా నెలకు 3వేల రూపాయలు వారి ఖాతాల్లోకి వేయడం జరుగుతుందన్నారు. ఈ నాలుగు సంవత్సరాల కాలంలో బిసిల పై జరుగుతున్న దాడులు, కక్ష సాధింపులను దృష్టిలో పెట్టుకుని వెనుకబడిన కులాల రక్షణ కొరకు ప్రత్యేక చట్టాన్ని తీసుకువస్తామని సూర్యారావు పేర్కొన్నారు. పేదవాడిని ధనికుడిగా మార్చడమే చంద్రబాబు నాయుడు అంతిమ లక్ష్యమన్నారు. భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతీ ఇంటిని సందర్శించి మేనిఫెస్టోను అందరికి చేరే విధంగా చూడాలని శ్రేణులకు పిలుపునిచ్చారు.

## రాయలసీమ మిషన్ ప్లానింగ్ సమావేశానికి తరలివెళ్లిన మడకశిర నియోజకవర్గ తెలుగు తమ్ముళ్లు



కడపలో జరిగే రాయలసీమ డిక్లరేషన్‌పై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కీలక ప్రకటన చేయనున్న నేపథ్యంలో ఈ సమావేశానికి సత్యసాయిజిల్లా, మడకశిర నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి తదితర పార్టీ శ్రేణులు, నేతలు కడపకు తరలివెళ్లారు. లోకేష్‌తో జరిగే రాయలసీమ పార్టీ నేతల భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. 'మిషన్ రాయలసీమ, రాయలసీమ ప్రముఖులతో ముఖాముఖి కార్యక్రమం, సీమలో ముగియనున్న లోకేష్ యువగళం పాదయాత్రకు హాజరై తమ సంఘీభావం తెలపనున్నారు. ఈ కార్యక్రమంలో మడకశిర నియోజకవర్గ అన్ని మండలాల కన్వీనర్లు,ప్రధాన కార్యదర్శులు,క్లస్టర్ ఇంచార్జ్‌లు, జిల్లా అధ్యక్షులు, బూత్ ఇన్‌చార్జ్‌లు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉన్నారు.

## కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమైన ఇంటింటికి భవిష్యత్ కార్యక్రమం



మచిలీపట్నం నియోజకవర్గంలో మాజీ మంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో ఇంటింటికి భవిష్యత్ కార్యక్రమం బుధవారం స్థానిక సుల్తానగరంలో ఘనంగా ప్రారంభించారు. టీడీపీ అధికారంలోకి వస్తే చేపటనున్న పనులు, మేనిఫెస్టో అమలపై ప్రజలు వివరించారు. వైసీపీ హయాంలో తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్థానికులు కొల్లు రవీంద్ర దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వహాక కార్యదర్శి కొనకళ్ళ బుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## టిడిపితోనే రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ

- భవిష్యత్తుకు గ్యారెంటీ పోస్టర్లను విడుదుల చేసిన పీలా గోవింద సత్యనారాయణ -



టీడీపీతోనే రాష్ట్ర ప్రజల భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు కార్యకర్తలు ఇంటింటికి తీసుకెళ్లాలని మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ శ్రేణులకు సూచించారు. బుధవారం అనకాపల్లి నియోజకవర్గ టీడీపీ సమన్వయ కమిటీ సమావేశం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జ్ పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ త్వరలో చేపబట్టబోయే భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంపై సమన్వయ కమిటీ సమావేశంలో చర్చించారు. అనంతరం భవిష్యత్తుకు గ్యారెంటీ పోస్టర్లను విడుదుల చేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కందుల నారాయణరెడ్డిని పరామర్శించిన టిడిపి నేతలు జీ.వీ, నూకసాని



ఇటీవల హైదారబాద్ వెళ్తూ రోడ్డు ప్రమాధంలో గాయపడి చికిత్స తీసుకుంటున్న మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డిని హైదరాబాదులో ఆయన నివాసంలో పల్నాడు టీడీపీ అధ్యక్షులు జీ.వీ ఆంజనేయులు, ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ తదితరులు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు త్వరగా కొలుకొని ప్రజాక్షేత్రం లోకి రావాలని ఆకాంక్షించారు.

## రాబోయే ఎన్నికలకు కష్టపడి పని చెయ్యండి

- టిడిపి శ్రేణులకు నెల్లూరు సిటీ టిడిపి ఇన్‌ఛార్జ్ కోటంరెడ్డి సూచన -



రాబోయేది సార్వత్రిక ఎన్నికల సమయం అని ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేసి ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని శ్రేణులకు నెల్లూరు సిటీ టీడీపీ ఇన్‌ఛార్జ్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి సూచించారు. టీడీపీ మహానాడు వేదికగా అధినేత చంద్రబాబునాయుడు విడుదల చేసిన మినీ మేనిఫేస్టోలోని అంశాలను ప్రజల్లోకి బలంగా తీసుకుపోవాలని కోరారు. గడప గడపకు వెళ్లి ప్రజల మద్దతు కోరడంతో పాటు రాష్ట్రానికి తెలుగుదేశం పార్టీ ఆవశ్యకత గురించి గడపగడపు వెళ్లి వివరించాలన్నారు. ఈ మేరకు నగరంలోని 3,11 డివిజన్ నాయకులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. పార్టీ బలోపేతానికి పలు సూచనలు చేశారు. అందరూ కష్టపడి పనిచేసి పార్టీని అధికారంలోకి తీసుకురావాలని కోరారు.

## భవిష్యత్తుకు గ్యారెంటీ అవగాహనా సదస్సును జయప్రదం చేయండి

- గుడివాడలో నియోజకవర్గ ఇన్ ఛార్జ్ రావి వెంకటేశ్వరరావు -



భవిష్యత్తుకు గ్యారంటీ అంటూ తెలుగుదేశం పార్టీ విడుదల చేసిన మినీ మేనిఫెస్టోను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడానికి, నాయకులకు కార్యకర్తలకు అవగాహన కల్పించే కార్యక్రమం నేడు ఉదయం 10 గంటలకు గుడివాడలోని హొటల్ శోభన కాన్ఫరెన్స్ హాల్లో అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ రావి వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని, పార్టీ ఆధ్వర్యంలో రూపొందించిన మినీ మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని కోరారు.